



వేదాంగాలు

నిఘంటువు

ఆంధ్ర తమిళ కన్నడ త్రి భాషా నిఘంటువు








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 6020010028879


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

ఆంధ్ర తమిళ కన్నడ

త్రిభాషానిఘంటువు

సంపాదకులు

వేదము వేంకటరాయశాస్త్రి
డాక్టర్ సి. ఆర్. శర్మ
తిరుమల రామచంద్ర

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవనము, సైఫాబాద్, హైదరాబాద్ - 4

ఆంధ్ర తమిళ కన్నడ
త్రిభాషా నిఘంటువు

ఉపోద్ఘాతము

ఆంధ్ర తమిళ కన్నడ భాషలకొక సామాన్య పదకోశ ముండుట ఎంతయు అభిలషణీయమని మిత్రులు శ్రీ తిరుమల రామచంద్రగారు 1969వ సంవత్సరమున ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ పరిశోధన సంఘ సమావేశమున ఒక ప్రతిపాదనమును చేయగా, దానిని అకాడెమీ అధ్యక్షులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారును, కార్యదర్శులు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారును అంగీకరించి, నేనును, శ్రీ తిరుమల రామచంద్రగారును, కేంద్ర సాహిత్య అకాడెమీ దక్షిణ ప్రాంతీయ కార్యదర్శి డాక్టర్ చల్లా రాధాకృష్ణశర్మగారును సభ్యులుగా నొక సంపాదక వర్గమును, ఆ సంపాదక వర్గమునకు నన్ను సమావేశకర్తగను, నియమించిరి. ఇది పెద్దపని గాన మేము మువ్వురము మదరాసులోనే అప్పు డుండినందువలన అదిమొదలు పలుమార్లు కలసికొనుచు చర్చించి తుదకు ఒక ప్రణాళికను నిర్మించుకొంటిమి.

ఈ నిఘంటువు ప్రధానముగా తెలుగువారి కొఱకు ఉద్దేశింపబడినది. మనవారు తమిళ కన్నడ భాషలను క్రొత్తగా నేర్చుకొనగోరినను, ఆయా భాషలలో ఒకపాటి సాహితీ పరులకును రచయితలకును ఉపయోగపడునట్లును, అట్లే సామాన్య విద్యావంతులకు తగినట్లును - ఎక్కువ పాండిత్యాపేక్షకులకుగాక - దాదాపు 700 లేక 800 పుటలు, క్రౌను ప్రమాణములో, ముద్రణములో వచ్చునట్లు నిర్మింప దలంచితిమి. అదియే శ్రీ గోపాలరెడ్డి మహాశయుల యభిప్రాయమును శ్రీ అకాడమీ ఆశయమును. పరిశోధకజిజ్ఞాసు పండిత ప్రకాండులకు తగినట్లు నిర్మించుటకు ప్రయత్నించిన, అందులకు మేము మువ్వురము చాలముగదా శ్రీ సూర్యారాయమువలె అది కొన్ని సంపుటములు పెరిగి కొన్ని సంవత్సరములు పట్టుటయేగాక ప్రస్తుత పరిస్థితులలో అసాధ్యమును అగును.

కాబట్టి ఒకపాటి పరిమిత దృష్టితో, ఆచరణ యోగ్యముగా నిర్మింపదలచి, మేము అకాడమీవారి యాదేశానుసారము ప్రారంభింపగా ఇంతలో మాలో నొకరైన శ్రీ తిరుమల రామచంద్రగారు, ఆంధ్రపత్రిక సంపాదక వర్గమున నుండినవారు, విరామముపొంది,

హైదరాబాదులో కార్యాంతరాసక్తు లగుటవలన మాకు కలసి పనిచేయుటకు సాధ్యముగాక తపాలుమూలముగా రచనలను అభిప్రాయములను అందించుకొనవలసివచ్చుటచే చాల కాలయాపనమైనది. అంతట శీఘ్రకరణమునకు ప్రారంభించి నేను బెంగుళూరు మైసూరు ప్రాంతములకు పోయి, అచ్చటి పండితులను విద్యావంతులను కొందఱిని కలసికొని, కన్నడ భాషలో నేటివఱకు ప్రకటితములై సులభముగా దొరకుచున్న పెద్ద చిన్న నిఘంటువులను పెక్కింటిని, మదరాసులోనే దొరకునట్టి పెక్కు తమిళ నిఘంటువులను కొని మన తెలుగు నిఘంటువులనుచూచి, ఆవశ్యకాంధ్రశబ్దసేకరణమును, వానికి అర్థనిర్ణయమును చేసి, వానికి సరియైన ద్రావిడ కన్నడ పదములను అచ్చటచ్చట హెచ్చరించి, ఆంధ్ర కర్నాటక భాషలలో పండితులైన శ్రీ తిరుమల రామచంద్రగారు కన్నడ భాగమును, అట్లే ఆంధ్ర తమిళములలో పారంగతులైన డా. చల్లా శర్మగారు తమిళ భాగమును నిర్వహించునట్లును, నేను ఈ మూడు భాషలయందును ఒకపాటి ప్రవేశముగలవాడను గాన సకల శబ్దార్థ సమన్వయాదికమును చేయునట్లును నిర్ణయించుకొని ఒకవిధముగా కాలయాపనమైనను పూర్తిచేసితిమి. ఇది సమగ్రము కాకపోయినను చాలవఱకు ఉపయోగపడునని విశ్వసించుచున్నాము.

ఇది సమగ్రముకా దను సమర్పకము ఎందులకు చెప్పుకొనవలసియున్న దనగా - నేడు, భాషాప్రయుక్త రాష్ట్రములలో తమతమ ప్రాంతీయ భాషలకు రాజకీయ ప్రాముఖ్యమును సమకూర్చుటకొఱకు, అమితోత్సాహోద్రేకములతో జరుగు ప్రయత్నములలో ఆంగ్లభాషయందలి భౌతిక రసాయనికాది శాస్త్రీయ పదములకేగాక రాజకీయ పదములకును ఆర్థిక పదములకును, చిత్రవిచిత్రములైన, ఉచ్చారణాసాధ్య జిహ్వాబంధక శబ్దములును, దీర్ఘ సమాస భూయిష్ఠములునుగా కూడ వారువారు అనువదించి ప్రకటించిన నూతన కృతక పదజాలము హిమవత్పర్వతమంతయున్నది. దీని నంతయు గ్రహించినయెడల ఈ నిఘంటువు బృహత్సంహితయగును. అంత బృహత్తును భరించుట సాధ్యముకాదు గావునను, ఈ నూతన పదములను ఆచరణకు తెచ్చుటకు ఇప్పుడిప్పుడే ఆయా ప్రాంతీయులు ప్రయత్నించుచు పెక్కువిమర్శలకు లోనగుచుండుటచేతను, మా కార్యమును అట్టివానికి పర్యాప్తము కానీయక పరిమితముగా నిలుపుకొంటిమి. సంస్కృతభాషా సంపర్కము చేత కన్నడభాషలో ఒకవిధముగా కొంత సులువుగా మనకర్థమగు పదములు కుదిరినను తమిళములో క్రొత్తగా కల్పింపబడిన పదములు తమిళులకే చాలమందికి ఇంకను అభ్యస్తము కావలసియున్నది. కాబట్టి చాలవఱకు అత్యంతాధునిక పదజాలసమగ్రములై యున్న శబార్థచంద్రికాది నిఘంటువులను ప్రధానీకరించుకొని ఈమూడు భాషలలోను పాదుకొనిపోయిన సంస్కృతాంధ్ర ద్రవిడ కర్నాట శబ్దములను గ్రహించి ఆంధ్రులకు తెలుగు పదముల నుపయోగించునపుడు సరియైన తమిళ కన్నడ పదములను తటాలున నిస్సంశయముగా ప్రయోగించుట కనువైన యట్లు కూర్చితిమి.

అనాదిగా సంఘ వాఙ్మయకాలము నుండియు, తమిళములో సంస్కృతపదములు వందలకొలది కనబడుచున్నవి. ఇవి సంస్కృతమునుండి తమిళమున కెక్కక తమిళమునుండియే సంస్కృతములో ప్రవేశించినవని మన తమిళ సోదరులు ఇప్పుడు పరిశోధక గ్రంథములు వ్రాయుచున్నను, సిద్ధాంతము లెట్లున్నను, ఉభయసామాన్య పదజాలము సమృద్ధిగా నుండుటచేత, తత్సమ తద్భవ పదములకు ఆయాభాషలలోని తుల్యపదములనేయిచ్చి వానితోకూడ తమిళ కన్నడ దేశ్య పదముల నిచ్చితిమి. మఱియొక కారణము మన మామూలు దైనందిన సంభాషణలలో మనయన్ని భాషలలోను సంస్కృత పదములు చాలవఱకును కలసిపోయి సుబోధములుగా నుండుట నిర్వివాదము. ఇంకొక విషయము - చక్కగా పరిశీలించిన తెలుగువారికన్న తమిళులే ఎక్కువ సంస్కృత పదములను ప్రయోగించుచున్నట్లు తోచుచున్నది. (ఆంధ్రుడు 'అయ్యా బాగున్నారా'

యన్నచో తమిళుడు 'సౌఖ్యమా సార్' అనుట మనకు నిత్యానుభవము.) తటాలున సద్యఃస్ఫురణకు సంస్కృత పద ముపయోగపడుచుండగా భాషాజ్ఞానముకొఱకు తమిళ పదము పనికివచ్చుచున్నది. మఱియొక అనుకూల మేమనగా పెక్కు తమిళపదములు అచ్చ తెనుగుపదములుగా కనబడుచున్నవి. కొన్ని ద్రావిడ పదములు భిన్నార్థములలో కూడ ప్రయుక్తము లగుచు ద్రావిడభాషా సిద్ధాంత పరిశోధనకు స్ఫోరకముగా నున్నవి. ఇట్టివానినికూడ హెచ్చరించితిమి. ఇంతవఱకు శబ్దసేకరణను గూర్చి యైనది.

ఇక ఉచ్చారణ - ఆంధ్రులకు కన్నడములో ఉచ్చారణ ఎక్కువ కష్టముగాదు. శబ్దము చివర ప్రత్యయములు రాక బోడిగా నిలుచుట వారి భాషా స్వభావము. లిపి ఇంకను సులభము. ఇంచుమించు ఒకటే. తమిళములో రెండును కష్ట సాధ్యములు. ఉచ్చారణ యొక్క విచిత్ర వైఖరి. లిపి అంతకన్న విచిత్రము. పరుషాక్షరములు లేనందున క వర్గాదులలో క ఖ గ ఘ లకు బదులు కకారము మాత్రమే కలదు. ఇట్లే 'చ ట త ప'లే అన్ని మిగిలిన వర్గములకును. వీనిని సందర్భానుసారముగా నుచ్చరింపవలెను. అకం (அகம் = ఇల్లు) అని వ్రాసి అహం అని చదువుదురు, ద్విత్వము వచ్చినచోటులలో పక్కం (பக்கம்) = ప్రక్క, ను యథాలిఖితముగా నుచ్చరింతురు. పఙ్కు పంకు (பங்கு = భాగము)ను పంగు అని ఉచ్చరింతురు, ఇట్టి పదములను ఆంధ్రుల తమిళోచ్చారణ కనుకూలముగా ఉచ్చారణ ననుసరించియే వ్రాసితిమి, సంస్కృతమురాని తమిళులు, 'ప్రకారము' 'ఆరోగ్యము' వంటి పదములను తమ లిపులలో వ్రాసికొని 'ప్రహారం' 'అరక్కియం' అని యనుట క్రొత్తగాదు. ఆరోగ్యస్వాము లెందఱో 'అరక్కియసామి'లై యున్నారు, ప కారమును 'ప'గను 'బ'గను కూడ ఉచ్చరింతురు. పాంపు (பாம்பு) పాంబు (పాము) అగును. వండి ([illegible] బండి) వండిగాను, ఇటం (=చోటు) ఇడం గాను, కట్టి, కట్టిగాను, కడ్డిగాను, గట్టిగాను, గడ్డిగాను అగుటకు అవకాశములు గలవు. ఉప్పు మాత్రము ఉప్పే. కాని సమయానుసారము ఉబ్బు కావచ్చును. 'శ ష స'ల బాధ వర్ణనాతీతము. 'శంకర శశి శకల చూడ' యనుటకు 'సంకర ససి సకల సూడ' అనియో, 'జంగర జజి జగల జూడ' అనియో పలుకుట జగత్ప్రసిద్ధము. ఒక్క 'చ' కారమునే 'శ' 'జ' 'స'లుగా పలుకుటయు తెలిసినదే. 'పాచి - పాశి, కంజి - కంచి, కంచీవరం - కంజీవరం, చొల్లు, సొల్లు, శొల్లు.' ఇదంతయు నిట్లుండగా ఇది చాలదని అన్నిటిని మించి ழ అని యొక వింతయక్షరము తమిళములో కలదు. దాని స్థానమున నేటి కన్నడములోను తెలుగులోను ళకార డకారములు గలవు. అరటిపండుకు 'வாழைப்பழம்' తమిళులే చాలమంది నోరు తిరుగక 'వాళప్పళం' అనువారు గలరు. దీని యుచ్చారణ విని గ్రహింపవలసినదేగాని తెలుగులో వ్రాయుటకు తగిన యక్షరము లేదు. జ̆ కొంత సమీపమే గాని సరికాదు. వా̆జప్ప̆జం అస్స బాగుండదు. 'ద్రావిడ కజ̆గం' అని మనవారు పలికిన వికారముగా నున్నదిగదా. ఇంగ్లీషు Zh మరికొంత సమీపము, VAZAPPAZAM. కాని ఇదికూడ వికారమే. ழ అను నక్షరమే దానికిసరి. వైష్ణవ గ్రంథములలో నీ యక్షరము మనవారికి పరిచితమే (తిరువాయ్మొழி). అట్టి పదముల సందర్భోచితముగా ழ కు ళ ను వాడితిమి. 'అకారము' 'చకారము' అని యనవలసినచోట్ల వీరు 'అగరం, చగరం' అందురు. ఉదా: తిరుక్కురళు మొదటిపంక్తి 'అగరముదల ఎழுత్తెల్లాం' (అక్షరముల కన్నిటికిని అకారము మొదటిది). ఇవన్నియు నెమ్మదిగా గ్రహింపదగినవి. తమిళులకు ఒత్తులు లేవు సరిగదా ద్విత్వాక్షరములను, సంయుక్తాక్షరములను గాని వ్రాయవలసినయెడల అర్ధాక్షరములను ముందుగా వ్రాసి అట్లే పఠింతురు. అక్క (அக்கா) అణ్ణ (அண்ணா) ఇత్యాదులను అక్‌క, అణ్‌ణ అని వ్రాయుట వారి పద్ధతి. ఉచ్చారణయు వ్రాతయు ఒకవరుసలో నున్నవి. మనము 'అన్న' అని వ్రాసినప్పుడు తర్వాత వ్రాసిన ఒత్తును

ముందు పలుకుచున్నాము. అద్దమును అద్‌దము అనిగదా న్యాయముగా వ్రాయవలెను. అదద్‌ము అని, వ్రాసినట్లే ఉచ్చరించిన నెంత వికారము. తమిళులుకానివారందఱును ఇట్లే వ్రాయుటయు, తమిళులు వేఱుతీరున వ్రాయుటయు లిపిపరిణామములో పరిశోధనీయాంశములు.

తెలుగులో మొన్నమొన్నటివఱకు నుండిన వలపలి గిలక (ఌ) రేఫస్థానీయము, ఇతరు లింకను వాడుచుండి నను నేడు కనబడదు. ఉదా: దర్పమును దపఌము అని వ్రాయుచుండిరి. హిందీ కన్నడాది భాషలలో నున్నది. నేటి మన విద్యార్థులు దపన్‌ము అని చదివి అర్థముకాక ఆశ్చర్యపడుదురు. ఇది కన్నడము చదువగోరువారు గ్రహింపవలెను. కాని యీనిఘంటువున దానిని వాడలేదు.

ఈ నిఘంటువుయొక్క ప్రయోజనము

ప్రతి నిఘంటువును గుఱించియు ఇదియొకసమస్య. బొత్తిగా (తెనుగుగాక) ఇతరభాషలు రానివారికి ఇది కొంతవఱకు చిక్కే. తమిళమునందుగాని తెనుగునందు గాని ఒకపాటి ప్రవేశముగలవారు దీని ప్రయోజనమును గుర్తింపగలరు. అక్షరజ్ఞానము, ఆ యా భాషలస్వరూపము, ఉచ్చారణాదులు కొంత తెలిసియుండవలెను. చిన్నతరగతుల పాఠ్యగ్రంథాదులను చదివి కొంత వాక్యరచన అల వఱుచుకొనియుండిన మఱియు మంచిది. అట్టివారు తెలుగు కోణమునుండి చూచునప్పుడు ముందుగా మనసున తెనుగు శబ్దమే తోచునుగాన, దానికి కన్నడ తమిళశబ్దములను చూచుకొనుటకు ఇది అనుకూలము. పైగా ఒక్క తెనుగు పదమునకు లెక్కలేని అర్థములు తెలుగులోను ఇతర భాషలయందును కూడ నుండునప్పుడు వరుసప్రకారము తెలుగర్థములను తమిళ కన్నడ పదములను ఇచ్చితిమి. ఒకయర్థమందే పెక్కుపదము లుండినప్పుడు ప్రయోక్త తన భాషాజ్ఞానము ననుసరించి సమయోచితముగా ప్రవర్తించుట కనుకూలముగా పదములను అర్థములను ప్రదర్శించితిమి. కాని బొత్తిగా ఈ యితరభాషలు రానివారు కూడ వినోదముగా ఈ నిఘంటువును చదువుచు పోయిన యెడల కూడ కొంత భాషాజ్ఞానము కలుగకమానదు. ఇట్లు పదములను గ్రహించినవారు వాక్య వ్యాసరచనాభ్యాస గ్రంథములచేత భాషాజ్ఞానము సంపాదించుకొనుటకును ఇది అనుకూలమే. మఱియొక యనుకూల మేమనగా ఇవి మూడును ద్రావిడభాషలు గాన ద్రావిడపదజాలము బోధపడి మన తెలుగుపదములే ఇతర ద్రావిడులు ఎట్లు కొన్నిటిని సమానార్థకములుగాను కొన్నిటిని భిన్నార్థకములుగాను, భిన్నోచ్చారణతోను వాడుచున్నారో తెలియును. (ఉదా: చెవి, శెవి, కివి. ఎలుక, ఎలి, ఇలి; నెమిలి, నవిలు, మయిల్ - తోగై - ఇత్యాదులు) ఫైలాలజీ విద్యార్థులకిది చాల సహాయకారి. సంస్కృతపదములను గుర్తించు నపుడు మనమీద నెంత సంస్కృతప్రభావమున్నదో ఇత రులమీద నెంతయున్నదో, ఇప్పుడు ఇతరుల భాషావాదములు ఎంతవఱకు సమంజసములో సుబోధమగును. దేశమందు కోట్లకొలదిజనులు, తమకు తెలియకయే, అప్రయత్నముగా, పరంపరాగతములైన పదములనే వాడుచుందురు. అవి చాలవఱకు సంస్కృతములుగానే యుండును. తమిళమునుండి తొలగింపరాని సంస్కృత పదములను గుఱించి తమిళసోదరులు ఇప్పుడు నూతన సిద్ధాంతములను ప్రతిపాదించుచున్నారు — ఏమనగా, ఇవి తమిళపదములే సంస్కృతమున కెక్కినవి — సంస్కృతము, అనగా లౌకిక సంస్కృతభాష ఇతర భాషలనుండి చాలపదములను గ్రహించినది, ఈ తమిళ సంస్కృత సామాన్యపదములు అసలు తమిళపదములేగాన అవి తమకు గ్రాహ్యములేయని. మంచిదే, మనకు సంతోషమే. ఈ పదములను వీరు తొలగింపరని తెలియుచున్నది. సమాధానము ఏదైనను ఫలితార్థము ప్రధానము.

ద్రావిడభాషల స్వరూపము – చరిత్ర

తెలుగు తమిళ కన్నడ మలయాళములు ద్రావిడ భాషలు. వీనికి చక్కని వాఙ్మయములు కలవు. అట్లే వాఙ్మయముగాని లిపిగాని లేక సంభాషణరూపములోనే

మొన్నటివఱకునుండి ఇటీవల లిపినిగ్రహించి వాఙ్మయాభివృద్ధి గనుచున్న తులుభాషాదులును గలవు. వీనిని తొలుత గుర్తించి ద్రావిడభాషాసిద్ధాంతమును ప్రతిపాదించిన పండితుడు కాల్డ్వెల్ దొర. దానిని తర్వాత పెంపొందించి శబ్దతత్త్వగ్రంథములను ప్రకటించినవారు, మా మాతామహులు శ్రీ 'తాతవెళ్లి మిరాదార్' శేషగిరిశాస్త్రిగారు, ఇటీవల నెందఱోపెద్దలు కృషిచేసియున్నారు. ద్రావిడపదము లనబడువానిని కొందఱు ప్రాకృతపదములని ప్రతిపాదించినను, ఆ ప్రాకృతముకూడ ఆర్యభాషాసిద్ధాంతాదులచేత సంస్కృతవర్గమునకు అనేక కారణములచేత ఇముడనందున 'ఆర్యద్రావిడభాష' లనబడు రెండు పరస్పర సంబంధములేని వర్గములుండినట్లే గ్రహింపవలసియున్నది. తమిళభాషావాదులు నేడు చెప్పునట్టి సందేహగ్రస్తపదములను—సంస్కృతములా కావాయని వదలినను, సిద్ధాంతమునకు మాత్రము లోపములేదు.

రెవరెండ్ కాల్డ్వెల్ తన Dravidian Comparative Grammar లో ఇట్లు వ్రాసినాడు "The Tamil language is undoubtedly the oldest, richest and most highly organised of the Dravidian languages".

రెవరెండ్ డా. విన్‌స్లో అనునతడు ఇట్లు వ్రాసినాడు — "In the sixth or seventh century before Christ, at the head of a colony of holy ascetics, we find the celebrated Agastya called the Father of Tamil. He is said to have learned it from Skanda, the second son of Siva. We are not to suppose that he formed the Tamil alphabet. The words எழுத்து (ఎழுత్తు) and சுவடி (శువడి), book are original Tamil; and show that such existed before there were any innovations from Sanskrit, which Agastya himself commenced. He formed the first Tamil grammar. It contained 12,000 sutras. All is now lost except some fragments preserved by Tholkappiyan in a grammar which bears his own name. Agastya wrote voluminonsly both in Tamil and Sanskrit."

ఇతడే ఇంకను ఇట్లు వ్రాయుచున్నాడు.— "It is said that the language of the mountaineers of Raj Mahal abounds in terms identified with Tamil and Telugu. What is more singular, the names by which the ivory, apes, peacocks, conveyed by Solomon's ships of Tarshish were known, are the same with those still used in Tamil, seeming to imply that the traders visited Ceylon or India aud obtained with these novelties their Tamil names Danta, Kapi and Togai as found in the Hebrew Bible. (దంతము, కపి, తోగై = తోక గలది = పింఛము గలది = నెమలి)... The Tamil is not a vulgar dialect. Before the principal basis of the English had a written character it was a highly polished language. Its name signifies sweetness and it is not without its claim to euphonic charms and "linked sweetness". ... Unlike several of the vernaculars of India, it is not as some have supposed, a daughter of the Sanskrit. Its alphabet differs not only in character but in sound and is more limited. Its grammar, though conformed to the Sanskrit, as far as the genius of the language would allow is still very different. It has no article, no relative pronoun, no dual number, no operative mood. It differs in its numerals, in many nouns, verbs and adverbs and in technical terms in grammar. In the declension of its nouns, the conjugation of its verbs and the arrangement of its sentences, it more resembles the Latin."

అన్ని భారతీయ భాషలును సంస్కృతమునుండి గ్రహింపగా తమిళము గ్రహింపలేదుగదా, అందుండియే సంస్కృతమునకు 31 పదములు ఎక్కినవనియు, 21 పదములు ఈ రెండుభాషలును మఱి యెచ్చటినుండియో గ్రహించినవనియు, కాల్డ్వెల్లు వ్రాసినాడు. పైగా సంస్కృతమే తమిళమునకు అక్కరలేదట. "The Tamil, the

most cultivated *ab - intra* of all the Dravidians, can dispense with the Sanskrit altogather, if need be, and not only stand alone, but flourish without its aid." ఇందులకు కారణములను తమిళ భాషావాదులు భిన్నరీతుల ఊహించినారు.

సంస్కృతము బ్రాహ్మణులభాష, తమిళమును పెంపొందించినవారు బ్రాహ్మణేతరులును జైనులునునట. తిరుక్కురళ వ్రాసిన తిరువళ్లువరు పంచమవర్ణుల పురోహితుడుట. అవ్వైయ్యార్యరు ఆతని సహోదరియట. చింతామణి, నన్నూల్ ఇత్యాదుల రచయితలు జైనులు. పదునొకండవ శతాబ్దమున రామాయణమును వ్రాసిన కంబ మహాకవి బ్రాహ్మణేతరుడు. పెరియపురాణమను శైవ భక్తుల (63) చరిత్రలను వ్రాసిన శేక్కి ళా(ழா)రు వెళ్లాళకులమువాడు. ఇట్లే పలువురు. తమిళలిపియు ఇతర భారతీయ లిపులతో సంబంధపడినదికాదట. మొహెంజోదరోలో దొరకిన చిత్రలిపి ద్రావిడులదట. తమిళమున 'వట్టెళుత్తు' అనబడు గుండ్రనిలిపి బ్రాహ్మీలిపి జన్యము కాదట. ழ (ళ్), ఱ, (శకటరేఫము) ఇత్యాదులు సంస్కృతములో లేవు. ఇట్లు ఎన్నియో చూపుదురు.

కాని వీనికి ఆక్షేపములు లేకపోలేవు. తమిళము చాల ప్రాచీనమే యనుట బైబిలులోని యుదాహరణముల వలన నిస్సందేహమే కాని, పై విషయములు పూర్తి యథార్థములు కావు. సంస్కృతము బ్రాహ్మణుల భాష కాదనుట ముమ్ముందు వివరింపబడును. తమిళ రచయితలు బ్రాహ్మణకులమువారు కాకపోయినను బ్రాహ్మణ సంస్కృతికి, భారతీయ సామాన్య సంస్కృతికి, భిన్నులుకారు. తిరువళ్లువరు బ్రాహ్మణేతరుడు కావచ్చునుగాని పంచముడో లేక చాల అధమవర్ణుడో కాడని ఇటీవల పండితుల సిద్ధాంతము. ఆతని కురళనబడు నీతిశాస్త్రగ్రంథములో గృహనీతి, లోకనీతి, రాజనీతి, కామశాస్త్రము కాకపోయిన సాంసారికమార్గము అనబడునవి మూడు భాగములుగలవు. ఇవి భారత, ధర్మశాస్త్ర అర్థశాస్త్ర వాత్స్యాయనాద్యనేక శాస్త్రముల సారమేగాక, వీనిలో రాజ్యసప్తాంగసిద్ధాంతము చక్కగా ప్రతిపాదింపబడియున్నది; సంస్కృత భాషాపరిజ్ఞాన మపారముగా కనబడుచున్నది. ఈతని చిన్ని సూత్రప్రాయమైన గ్రంథమును గ్రహించి ఆ యా గ్రంథకారులు తమతమ గ్రంథములను పెంచి వ్రాసిరనుటకన్న ఆతడే సంస్కృత వాఙ్మయసార మనదగిన గ్రంథమును తమిళములో రచించెననుట యొప్పును. వళ్లువశబ్దము వల్లభశబ్దభవమనియు, ఇతడు రాజనియోగియో, సామంతప్రభువో, అమాత్యుడోయని మహాపండిత రాఘవయ్యంగా రనువారు వ్రాసినారు. అవ్వైయారు ఈతని సోదరికాదు, ఎవరో, అని తేలినది. జైనరచయితలు ఇతరత్ర ప్రాకృతము నభిమానించినవారు తమిళనాడులో తమిళమున వ్రాసినారు. వారి మతమును సంస్కారమును మగధదేశమందును పాటలీపుత్రమందును వర్ధిల్లి దక్షిణదేశమునకు వచ్చినట్టివే గాని ఇక్కడ పుట్టినట్టివికావు. మఱి, ఇతర రచయితల నాటికి సంస్కృతముయొక్కయు, సంస్కృత కావ్యముల యొక్కయు ప్రభావము దేశమందు చక్కగా వ్యాపించిన తర్వాతివిగాని ముందువిగావు. తమిళశైవసిద్ధాంతమందలి శాస్త్రీయపదజాలము సంస్కృతమయము. కాబట్టి వీరిని ప్రస్తావించుటవలన ప్రయోజనములేదు.

నేటి తమిళలిపి అశోకుని బ్రాహ్మీలిపినుండి క్రమపరిణామమందినదేగాని వేఱుగాదని ఇటీవలి సిద్ధాంతము. ழ ఱ లు భాషకు తగినట్లు మధ్యకాలమున నిర్మించుకొన్న నూతన చిహ్నములు. అట్లే ఎ ఏ ఐ ల, ఒ ఓ ఔ ల హ్రస్వరూపములును. మొహంజోదరో హరప్పల లిపి యొక్క అంతు తేలలేదుగదా. వీని వివరము ఈ యుపోద్ఘాతము చివర లిపి చరిత్రలో వివరింపబడియున్నది.

ఇట్లు చారిత్రకదృష్టితో చూచినయెడల తమిళమందు సంగంవాఙ్మయ మేర్పడునాటికే సంస్కృతపదజాలము కనబడుచున్నది. ఈ భాషాశాస్త్రసిద్ధాంతములు తరచి చూడను చూడను, గందరగోళముగానుండి తుదకు

ఘట్టకుటీప్రభాతన్యాయమున, విధిలేక, పాతసిద్ధాంతమునకే వచ్చుటయు జరుగుచున్నది. సంస్కృతము బ్రాహ్మణుల భాష, ద్రావిడము బ్రాహ్మణేతరులది అని యొకవైపు చెప్పు చునే, సంస్కృతములోనికి ద్రావిడపదములు పొచ్చినవని చెప్పుచు మరల ద్రావిడభాషయు వాఙ్మయమును సంస్కృతముచేత అభివృద్ధియైన వనుచున్నారు.

"The Tamil has cartainly been greatly enriched from the Sanskrit and has barrowed from it some letters, rather, however, as a convenience than necessity. There is no reason or rejecting this aid, within proper bounds. By it the language has become copious, as before. It was precise, philosophical and energe - tic ..." (Bhavanandam Pillai, Tamil Dictionary) Vocabulary అను శీర్షికక్రింద వీరే ఇట్లు వ్రాసినారు.

"We have to consider those phases of our language that call for speedy reform; and the first of these that demands our foremost atten - tion is the vocabulary of our language. Though it is now difficult to decide what the character of the vocabulary of primitive Tamil was in those prehistoric times when the light of Sans - krit civilisation had not reached it, we have reasons to think that it indicated a life which, though not highly civilised, was surely far from being savage. Later on when the whole of Southern India was swept over by a wave of Sanskritic civilisation, which had begun to enliven every nook and corner of the land, the Tamil language very wisely and discreetly bent its head to the overwhelming force of the new influence and allowed itself to be streng - thened and vivified and improved by it. But long after, when our country was invaded and occupied by tho Mussalmans from the North and the land was flooded by a flux of new words relating to the Judicical and revenue administration of the country which these con - querors had the privilege to overhaul and manage, we find that the portals of our literary language were firmly closed against these alien words and admittance was stoutly refused. The spoken language on the other hand ... began to admit them freely into its fold ... ... a difference which has today widened into a gulf of almost impassable breadth ... ... Again, when after many centuries ... we find the same state of affairs: the literary language is obstinately as ever refusing admission to foreign words and the spoken dialect is freely adapting itself to the new environment. The question now is: How are we to make up the differnce between the spoken and the written language? There are only two courses open; one is to make the language weave out of its own bowels new compounds that would convey the new ideas now claiming expression in our language and the other is to import unhesitatingly the ready - made words from other languages" అని వ్రాసి యీ విషయమును కూలంకషముగా చర్చించి తుదకు వ్యావహారికభాషా ప్రవాహములో తత్తద్భాషానుగుణ్యమైన ఉచ్చారణను పొంది (అనగా తత్సమమో తద్భవమో ఐ) మన భాషలలో కొంతకాలమునుండియు ఊతగొని నిలిచిపోయిన పదములను గ్రహింపవచ్చునని తేల్చినారు. ఎందులకనగా, నిత్యజీవితములో జనులు, కవులును పండితులును కారుగాన, క్రొత్త వస్తువులును వానితో క్రొత్త పదములును వచ్చినప్పుడు వానికి తమ భాషనుండి నూతన పదములను కల్పించుట ఎఱుగరు. అన్యదేశ్యములనే తమ కనుకూలముగా మార్చి గ్రహింతురు. శ్రీపిళ్లైగారు ఇంకను ఇట్లు వ్రాసినారు.

"Today about 200 Urdu words and half as many English words await admis - sion into the Tamil language. A carefull analysis of few of these given below will show clearly that all of them are highly indispensable to us, and it is not possible to carry on any decent conversation or transact any daily business without them. Of words relating (1) to Law,

we have:—*cutchery*, *vakil*, *jamin*, *asal* etc., from Urdu sources; and *judge*, *magistrate*, *appeal*, etc., from English: (2) relating to Revenue:— *tahsil*, *munsif*, *sircar* etc., from Urdu; and *collector*, *clerk*, etc., from English; (3) relating to Arts and civilizasion:— *rail*, *ticket*, *station*, *motor* etc., from English."

ఇట్లువ్రాసి తమిళలిపికి సంస్కరణావశ్యకతకలదా, f అను నక్షరము fiddle, funnel మున్నగువానిని ఉచ్చరించునప్పుడు చేర్చుకొనవలదా యనుటను చర్చించి, ఆంగ్లేయులు మన అరిసిని (తమిళములో బియ్యము) rice అనియు, తంజావూరును టాంజోర్ అనియు, చోళమండలమును Coromandal అనియు మార్చినట్లే 'phonological methods' ననుసరించి మార్చిన పరవాలే దన్నారు. సంస్కృతపదములను గురించి.... even these words have had to pass through the process of phonological changes, we should, therefore, take the loan words as we find them used by the people, as they are modified in the current of our language wherein their pricking points are worn off, their angularities removed and their surface is polished."

కాని చివర ఖ గ ఘ ఇత్యాది, తమిళమునలేని యక్షరములను తెచ్చుకొనుట మంచిదన్నారు. తమిళక (க) కారమునకు అడుగున చుక్కలనుపెట్టి க க. க.. ఖ గ ఘ లుగా ప్రతిపాదించినారు. ఇప్పుడు చాలమంది సంస్కృత శ్లోకములను ఇట్లే వ్రాయుచున్నారు. ఇంత కన్న గ్రంథాక్షరములనుండి గ్రహించుటయే మంచిదికాదా. (గ్రం. అక్షరములకు ఈ పీఠిక చివర చూడుడు) F, f కు ఇప్పుడు తమిళులు ∴ అను తమ (అక్ - అహ్) నే వాడుచున్నారు. క వర్గమువలెనే మిగిలిన వర్గములకును ఈ పద్ధతి అనుసరింపబడుచున్నది.

ఇదంతయుచూడగా సంస్కృతము, అదెట్టిదైనను, తప్పనిసరియని తేలుచున్నది. తమిళమునకే సంస్కృతము పనికివచ్చినప్పుడు ఇతరులమాట అదెంత. మదరాసు విశ్వవిద్యాలయమువారి Tamil Composition Committee Report 1925 లో నిట్లుకలదు..—"Resolved that the borrowing of foreign words be allowed in Tamil ..... Note - In this resolution borrowing from Sanskrit is not looked upon as borrowing from a foreign source." కాని ప్రస్తుతము భాషాప్రయుక్త రాష్ట్రములు వర్ధిల్లుట కారంభించి ప్రాంతీయాభిమానము చిత్రవిచిత్రగతులను ప్రదర్శించుచుండుటచేత ఆయాప్రాంతీయులకే అర్థముకాక, దిగ్భ్రమగొలుపు పదజాలము ఉత్పత్తియగుచున్నది. ఇందు రాజకీయముండుటచేత వానికి కొంత కాలము గడచినగాని నిఘంటువుల కెక్కు ప్రామాణికత రాదుగాన ఇట్టి పదములను ఇందు గ్రహింపలేదు.

ఇప్పుడు కొంత సంస్కృతాంధ్ర ద్రావిడ కర్ణాటక భాషలయు దేశములయు చరిత్రను దిక్ప్రదర్శనముగా చూచుట మంచిది. వాని పరస్పర సంబంధము తెలియును; శబ్దముల మూలరూపముల నన్వేషించువారికి పెద్దపెద్ద మూలాధార నిఘంటువులను చూడగోరువారికిని ఆసక్తిజనకముగా నుండును.

మన భాషలు

నేడు భారతదేశమందు ప్రధానభాషలుగా మన మనుకొను సంస్కృత ద్రావిడములలో ప్రాచీనతమము తమిళముగానే కనబడుచున్నది. ఇచ్చట సంస్కృతమనగా లౌకికసంస్కృతమునే గ్రహింపవలెను. మలయాళము మొన్నటివఱకును తమిళములో అంతర్భాగము. తమిళమునకు తర్వాత, దాదాపు క్రీ. శ. ఐదవ, లేక, ఆఱవ శతాబ్దమున కన్నడమును, ఏడవ శతాబ్దమునుండి తెలుగును కనబడుచున్నవి. వీనిలో ఎనిమిదవ శతాబ్దమునుండి కన్నడమందు వాఙ్మయమును, పదునొకండవ శతాబ్దము నుండి తెనుగునందు వాఙ్మయమును కనబడుచున్నవిగదా, ఇందులో తెలుగు ఆంధ్రమేయైయుండినయెడల శాతవాహనుల కాలమునుండియు దీనికి వాఙ్మయముండి యుండ

వలదా? కానరాదుగదా! మఱి, ఏయితరభాషకును కాన రాని - ఆంధ్రము తెలుగు అను - రెండు పేర్లు మనభాష కెందుల కేర్పడెనో. ఇది పరిశోధింపదగినదిగదా. ప్రాచీనాంధ్ర శాతవాహనులకు ప్రాచీన తమిళులు (సంఘం వాఙ్మయమునాటివారు) సమకాలికులు కాబట్టియు, నాటికి సంస్కృతము లౌకికవ్యవహారశాసనాదులభాషగా కనబడదు కాబట్టియు ఈ కాలమునుండియే ప్రారంభించుట మంచిది.

ప్రాచీనాంధ్ర శాతవాహనులు క్రీ. పూ. దాదాపు 240 నుండి, లేదా కొందఱి ననుసరించి 270 నుండి, దక్షిణా పథమును పరిపాలించినను వారు ప్రాకృతభాషనే ఆదరించిరి గాని సంస్కృతమును ఆదరింపలేదు. కథాసరిత్సాగరము లోని గుణాఢ్యుని కథను మాటవరుసకు నమ్మినను (నాకు నమ్మకము లేదు. చూ. నా వ్యాసము, 'కథాసరిత్సాగరము నకు మూలమేది? భారతి 1960 జూన్) గుణాఢ్య శర్వవర్మల ప్రతిజ్ఞలచేత సంస్కృతమందు పండితుడైన శాతవాహనమహీపతి బృహత్కథకు సంస్కృతాను వాదము వ్రాయింపక, లేదా, తానైనను వ్రాయక, ఆ పైశాచీ బృహత్కథనే, యథాతథముగా, పైశాచియందే లోక మందు ప్రచారము చేయించుట ఆశ్చర్యముగదా!

లౌకిక సంస్కృతవాఙ్మయ మెప్పుడు ప్రారంభ మాయెనో తెలియదు గాని, శాసనములలో మాత్రము సంస్కృతము క్రీ. శ. రెండవ శతాబ్దమునకు ముందుండిన నిదర్శనములు కానరావు. పాణినీయాది వ్యాకరణములును, కౌటిలీయార్థ శాస్త్రాదులును కొన్ని క్రీ. శ. మునకు ముందుండినవేమోగాని మిగిలిన వాఙ్మయమంతయు తర్వాతిదిగానే కనబడుచున్నది. మఱి లౌకికసంస్కృతము చాల ప్రాచీనమై యుండినయెడల అశోకుని కాలమునుండిగాని చంద్రగుప్తుని కాలమునుండిగాని ఎక్కడను మందుకొఱకైను రెండు పంక్తులు సంస్కృతము శాసనములలో కనబడదా!

సంస్కృతభాషయొక్క ప్రారంభకాలము

వైదిక వాఙ్మయమునకును లౌకిక సంస్కృతవాఙ్మయమునకును నడుమ కొన్నివందల సంవత్సరములు, బౌద్ధ జైనమత ప్రచారములచేత ప్రాకృతభాషలు వర్ధిల్లినవి. సంస్కృతభాష యొకటియుండి దానిని మాని ప్రాంతీయ భాషలలో బౌద్ధులును జైనులును ప్రచారమొనర్చిన ట్లొక దురభిప్రాయము లోకములో ఏర్పడియున్నది. ప్రాకృతాదుల సంస్కరణమే సంస్కృతభాషకు పునాది. ప్రాకృతమే మార్పుచెంది సంస్కృతమైనదని మన యాలంకారికులు చెప్పుచున్నారు.

"సకల జగజ్జన్తూనాం వ్యాకరణాదిభి రనాహిత సంస్కారః సహజ వచనవ్యాపారః ప్రకృతిః; తత్ర భవం, సైవవా ప్రాకృతమ్. 'అరిసవ అణేసిద్ధం దేవాణమ్ అద్ధమాగహా వాణీ' ఇత్యాది వచనాత్ ప్రాక్ పూర్వంకృతం ప్రాకృతం, బాలమహిళాది సుబోధం సకల భాషానిబన్ధనభూతం వచనముచ్యతే. మేఘనిర్ముక్తజలమివ ఏకస్వరూపమ్. తదేవచ దేశవిశేషాత్ సంస్కార కరణాచ్చ సమాసాదిత విశేషం సత్ సంస్కృతా ద్యుత్తర విభేదా నాప్నోతి. పాణిన్యాది వ్యాకరణోదిత శబ్దలక్షణేన సంస్కరణాత్ సంస్కృతముచ్యతే. తథాచ ప్రాకృతమేవ కిఞ్చి ద్విశేషలక్షణా న్మాగధికా భణ్యతే .... ప్రాకృతమేవ కిఞ్చిద్విశేషాత్ పైశాచికమ్ ... ... శూరసేన్యపి ప్రాకృతభాషైవ.... ....తథాహి ప్రాకృతమే వాపభ్రంశః స ఏవాన్యై రుపనాగ రాభీర గ్రామ్యత్వభేదేన త్రిధోక్తః. తన్నిరాసార్థ ముక్త భూరిభేద ఇతి. కుతః? దేశవిశేషాత్ కారణాత్. తస్య లక్షణం లోకాదేవ సమ్య గవసేయం." "ఇట్లు ప్రాకృతమే మార్పుచెంది సంస్కృతమాయెనని పెద్దలు చెప్పియున్నారు." అని మా తాతగారు శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారు తాము వ్రాసిన 'ఆంధ్ర వ్యాకరణ సర్వస్వ తత్త్వము'లో పుట 20 లో వ్రాసి యున్నారు.

సంస్కృతమును ఏకొద్దిమంది పాణిన్యాదిపండితులో వాడుకొనుచుండి, వారికడనుండి అది ఆసేతుహిమాచలము దేశవ్యాప్తముగా ఆదరింపబడుటకు కొన్నిశతాబ్దములు పట్టియుండవలెను. మనపురాణములలోని విషయములు చాల పురాతనములేయైనను అవి లౌకికసంస్కృతభాషలో క్రీ.శ. మూడవశతాబ్ది ప్రారంభముననో కొంత తర్వాతనో వ్రాయబడియుండవలెనని చరిత్రకారమతము.

మఱియొకరహస్యము బయలుపడుచున్నది. దేశమందు పాకృతాదులు సర్వవ్యాప్తములుగా నుండిన కాలముననేగదా తమిళముకూడ వర్ధిల్లినది. తమిళమును ప్రాకృతాదులలో వ్యాకర్తలుగాని ఆలంకారికులుగాని చెప్పలేదు. భరతనాట్య శాస్త్రిమందలి భాషానిబంధనములో పాత్రలకు ప్రాకృతాది పాత్రోచిత ప్రాంతీయభాషాప్రయోగాది సందర్భములలో ద్రావిడభాషను చెప్పియున్నాడు. తమిళములో కూడ ప్రాకృతాదులవలె ద్వివచనములేదు. ద్రావిడభాషలలోను లేదు, 'తెలుగుంబ్రాకృతభంగిన బలియుటచే నేకవచన బహువచనంబులగాని ద్వివచనంబులు లే'వని విన్నకోటపెద్దనాద్యాలంకారికులు చెప్పియేయున్నారు. తమిళమునుండి సంస్కృతమునకు పదములు ఎక్కియుండునని ద్రావిడభాషా పరిశోధకులు చెప్పుచున్నారు. మఱియన్ని ప్రాంతీయభాషలనుండియు గ్రహింపబడి సంస్కరింపబడియుండినది వాస్తవమైనయెడల ఇందాశ్చర్యమేమి? తమిళప్రాకృత సంబంధములు పరిశోధనార్హములు.

ఆంధ్రశాతవాహనులకు సమకాలముదిగా కనబడు సంఘం వాఙ్మయములో శాలివాహన సప్తశతిలోని భావములు చాల కనబడుచున్నవి — అహనానూరు పురనానూరు ఇత్యాదులవలె నిదియు సంకలన గ్రంథముగదా. మామూలనారను సంఘకవి శాతకర్ణులను (నూట్రువర్ కన్నర్) పేర్కొనుచున్నాడు, మౌర్యులు దుష్టులన్నాడు (వంబమోరియర్). ఇదికూడ పరిశోధింపదగినది.

భారతదేశమందు ఆసేతుహిమాచల పర్యాప్తముగా రాకపోకలు, రాజకీయాదులు, వాణిజ్యవ్యాపారములు జరుగుచుండినందున పదజాలము వ్యాపించియుండువనుటలో సందేహముండనక్కరలేదు. క్రీ. పూ. 300 ప్రాంతముననే చంద్రగుప్తమౌర్యుని యాస్థానమునకువచ్చిన గ్రీకు రాయబారి మెగాస్తనీసు, పాండ్యులను, పాండ్యకవాటమును పేర్కొన్నాడు. ఈ కవాటము పాండ్యుల రాజధాని. తమిళములో దీనిపేరు కపాడపురం. మూడుసంఘములలో రెండవసంఘము వెలసినచోటు, అశోకుడు తన శాసనములలో దక్షిణప్రాంతీయులనుగా పాండ్య చోళ కేరళపుత్ర సత్యపుత్రు లనువారిని పేర్కొనెను. క్రీ. పూ. 165 లో కళింగఖారవేలుడు తనకు పశ్చిమముననుండిన శాతవాహనులను జయించుటయేగాక, తన కాలమునకు దాదాపు వంద సంవత్సరముల నుండియు సంయుక్తరాజ్యములుగా కలసియుండి మహాసముద్రములమీద నౌకావ్యాపారము చేయుచుండిన చేరచోళపాండ్యప్రభువుల సముద్రాధిపత్యమును తన నౌకాబలముచేత ధ్వంసమొనర్చెనని శాసనము ప్రతిష్ఠించియున్నాడు. ఇదంతయు ప్రాకృత వాఙ్మయకాలము.

శాతవాహనుల పతనానంతరము క్రీ. శ. మూడవ శతాబ్దమున పల్లవులు తలయెత్తి సంస్కృతము క్రమముగా దేశవ్యాప్తమైనది. సంఘం వాఙ్మయమున పల్లవుల ప్రస్తావన బొత్తిగా లేదనియు అందుచేత వారు తలయెత్తుటకు ముందే సంఘం వాఙ్మయము పూర్తియైనదనియు తమిళ పండితుల యభిప్రాయము. అదిమొదలు దేశపర్యాప్తముగా సంస్కృతము అభివృద్ధికాగా తమిళముయొక్క పురోగమనము కొంత మందగతి చెందినది. పల్లవ మహేంద్రవర్మవఱకును జైనులు తమిళదేశమున రాజాదరము నందియుండిరి. అటుతర్వాత శైవులు రాజులను తమ మతమునకుత్రిప్పి క్రమముగా దేశమందు జైనమతమునకు పలుకుబడిలేకుండ జేసిరి. పల్లవుల రాజధాని కాంచీనగరము. వీరు తమిళమును ఆదరింపలేదుగదా, మఱి ఆంధ్రదేశమునుండి

తమిళదేశమునకు వ్యాపించినవారు వీరు. బలవంతులై చేరచోళ పాండ్యులను జయించి సింహళపర్యన్త వ్యాప్త సామ్రాజ్యమును జయించుటయేగాక ఉత్తరమున కర్ణాటకులైన చాళుక్యులతోను తూర్పున వేంగిచాళుక్యులతోను యుద్ధములు చేయుచుండిరి. వీరు తమిళులు కారనియు చేరచోళ పాండ్యులే తమిళులనియు తమిళపండితుల యభిప్రాయము. ఇట్లుండగా ఆశ్చర్యకరముగా, ద్రావిడశబ్దము ఇతరుల కెవరికిని అన్వయింపక ఒక్క పల్లవులకుమాత్రమే అన్వయించుచున్నదని కీ. శే. శ్రీ ముట్లూరి వెంకటామయ్యగారు (నామిత్రులు) చిరకాలముక్రిందనే ప్రకటించిరి. Journal of Oriental Research ఈ విషయమునే ఇటీవల శ్రీ డా. రమేశనగారు బలపఱచిరి. (చూ. హైద్రా. శాసన.) ఇది వాస్తవమైనయెడల తమిళ ద్రవిడశబ్దములు భిన్నార్థకములాయను పెద్ద సందేహము కలుగునుగదా! మనకిచట ప్రధానము పల్లవులకాలమున దేశమందు సంస్కృతము వ్యాపించి లెక్కలేని సంస్కృతపదములు తమిళములో ప్రవేశించిన విషయము.

లౌకిక సంస్కృతవ్యాప్తిని గుఱించి ఇప్పుడు వివరింపవలయును. తమిళములో ప్రవేశించిన సంస్కృతపదముల చరిత్ర పరిశోధింపదగినదే గాని సంస్కృతము మాత్రము బొత్తిగా కల్తీలేనిభాషయని జెప్పజాలము. కాళిదాసునాటికే అన్యదేశ్యములు ప్రవేశించినట్లు తెలియుచున్నది. యవనులును హూణులును కాళిదాసునకు చాలముందే మన దేశమందు ప్రవేశించిరిగదా. 'కేంద్రము', 'జామిత్రము' ఇత్యాదులు గ్రీకుపదములే. ఆంగ్లమున సింహమునకు Lion అను పదమునకు సరియైన 'లేయ' అను పదము మన జాతకగ్రంథములలో ప్రవేశించియున్నదిగదా. సింహరాశిని 'లేయ' అన్నారు. "క్రియ, తాబురు, జితుమ, కుళీర, లేయ, పథోన, జూక, కౌర్పాఖ్యాః తౌక్షిక ఆకోకేరో హృద్రోగశ్చాన్త్యభంచేత్థమ్" (వరాహమిహిరుడు.) తర్వాతకూడ మహమ్మదీయులకాలమున 'సుల్తాను' అనునది 'సురత్రాణ' శబ్దముగా మాఱివచ్చినది. శ్రీకృష్ణదేవరాయలు 'హిందు సురత్రాణో దుష్టశార్దూల మర్దనః' అనబడినాడు. హిందూశబ్దముకూడ మనదికాదు. ఈ విషయమును కిట్టెల్ పండితుడు తన Kannada - English నిఘంటువులో నిట్లు వ్రాసియున్నాడు (Preface to the First Edition p. 28)

"Kumarila Bhaṭṭa who lived about 800 A. D., says in his Tantravarttika (see Dr. A. C. Burnell in the Bombay Indian Antiquary, No. for October, 1872) 'It is now considered (as regards) words which are not known to the inhabitants of Āryāvarta, if they have a meaning known to the Mlecha, is that to be accepted or not?' He suggests (but only to reject the notion) that by application of affixes etc, it may be passible to convert them into Samskrita words, and gives the following examples; *cor*, boiled rice (i. e. T *coru*) *nader*., way (i. e. K. M. *nade*, T. *nadai*) *pāmp*, snake (T. *pāmbu*, K pāvu, etc.) *āl* a person (D. *āl*) she (Te.) and *vir*, belly (T. vayiru, K. *basiru*, etc.) ఇచ్చట కిట్టెల్‌గారి అధోజ్ఞాపిక - 'Of these five Dravida terms vair is probably *vera*, the body, of Samskrita Dictionnaries'). What Kumarila suggested had been done somehow before and was done so alter-wards; on the other hand there are twentyone words, the so-called Tatsamas, which, as it seems, are acknowledged by Pandits to have been introduced into Samskrita from Dravida without undergoing any alteration (పుట 29 కిట్టెల్‌గారి రెండవ యధోజ్ఞాపిక - They are the following: anka, angana, atta, kankana, kote, ganda, galla, gāla, goni, tala, torana, patta, bandi, bala, bila, manca, mani, malla, male, lata, sabala. They are different from the so-called Samskrita words) As a rule, however, the Aryas in adopting a Dravidian word changed it considerably in order to suit it to their tongue and whenever such a word was imperfectly understood or negligently reproduced, the change naturally became still greater. It is more than probable that Samskrita

borrowed a number of words also from Dravida tribes the dialects of which are unknown to us, so that in such a case it becomes very difficult and even impossible to trace their origin." (ఇచ్చట సగముపుట నిండుగ ఒక యధోజ్ఞాపికలో చాల పదముల నిచ్చినారు.)

మరల దేశచరిత్రను చూతము. పల్లవులు తొమ్మిదవశతాబ్ద ప్రారంభకాలముననో పదవశతాబ్ద కాలముననో బలహీనులై పతనమందగా చోళరాజులు తలయెత్తిరి. వీరికాలమున శైవమతము వైభవముతో వెలయుచుండగా వైష్ణవమతము తలయెత్తి మరల తమిళభాషకు ప్రాధాన్యమీయసాగినది. చోళులు క్రీ. శ. 950 ప్రాంతమునుండి 1250 వఱకు పాలించి, ఆర్యావర్తముదాక దండయాత్రలు చేసి లయమొందిరి. వీరి క్షీణకాలమున పాండ్యులు తలయెత్తిరిగాని ఇంతలో మహమ్మదీయ దండయాత్రలు దేశమును కళవళపెట్టి, గొప్పగొప్ప రాజ్యములను కూల్చి, మధురలో ఒక మహమ్మదీయ సుల్తాన్ రాజ్యస్థాపనకు దారితీసినవి. ఇంతవఱకు ఎందఱో రాజపుత్రులు, వారి యాశ్రితులైన బ్రాహ్మణ బ్రాహ్మణేతర కుటుంబములు దక్షిణదేశమునకువచ్చి స్థిరనివాసము లేర్పఱచుకొని తమ సంస్కృతిని, నూతన పదజాలమును అన్ని భాషావర్గముల వారికిని ఇచ్చినవి.

ఈ కాలమునకు సరిగా దక్షిణాపథ చరిత్రను సంగ్రహముగా చూచుట మంచిది. ఆంధ్రులును కర్ణాటకులును ఆదిలో భిన్నులుగారు. ఆంధ్ర శాతవాహనులవలన ఆంధ్రత్వము వచ్చినట్లే వారి శాతకర్ణి శబ్దమునుండి 'కర్ణినాడు' కర్నాడు, కన్నాడు, కర్ణాటక శబ్దములు వచ్చియుండవలెనని కొందఱు ఆంధ్రులైన పెద్దల యభిప్రాయము. ఆకర్నినాడు ఆంధ్రదేశమందలి కర్నూలు మండలాంతర్గతమని కూడ తెలుపుచున్నారు. ఇందులకు అనుగుణముగా తెనుగు తెలుగుపదములు జాతిపరముగాగాని దేశపరముగాగాని ఎచ్చటను ఈ ప్రాచీనకాలమున కానరావు. దాదాపు క్రీ. శ. పదవ శతాబ్దమువఱకు తెలుగన్నమాట వినబడదు. శాతవాహనులనుండి ఇంతవఱకు ఇన్నిశతాబ్దములకాలము ఆంధ్రభాషకును వాఙ్మయమునకును ఒక పరిణామకాలము. సాతవాహనులనాడు కన్నడమను పేరుగాని తెలుగను పేరుగాని రెండును లేవు. వారితర్వాత దక్షిణాపథమునందు తూర్పుభాగమును సాలంకాయన విష్ణుకుండిన ఇక్ష్వాకు పల్లవ ప్రభృతులు పాలించిరి. పల్లవులు కాంచీనగరమున చేరి తర్వాత గొప్పవారైనవిషయము ముందే గ్రహింపబడినదిగదా. ఇట్లే సమకాలికముగా పశ్చిమభాగమునవెలసిన రాజ్యములు నల మౌర్య కదంబ గాంగ చాళుక్య రాష్ట్రకూటాది రాజకుటుంబములవి. వీరిలో బాదామిరాజధానిగా చాళుక్యులు విజృంభించి తూర్పున కళింగమువఱకు నుండిన ఆంధ్రదేశమును జయించి, వేంగియందొక చాళుక్యరాజవంశశాఖను స్థాపించిరి. ఇది క్రీ. శ. ఏడవశతాబ్ద ప్రారంభకాలమున జరిగినది.

ఇంతవఱకును ఎక్కడను కన్నడమను పదముగాని తెలుగను పదముగాని కానరాదు. ఇది చాల విచిత్రము. కాని ఈ రెండింటిలో కర్ణాటమను పదము కొంత ముందుగా కనబడుచున్నది. అతిప్రాచీన ప్రయోగము శిలప్పదిగారములో కలదు. కాని అందలి కథనుబట్టి ఆ పదము వాస్తవముగా మూలకవి ప్రయుక్తమా లేక ప్రక్షిప్తమాయని సందేహము కలుగుచున్నది. కథలోను కొంత విచిత్రము కలదు. శేరన్ (చేర - కేరళ - దేశపురాజు) కన్నగికి శిలాప్రతిష్ఠ చేయుటకు హిమవత్పర్వతమునుండి చక్కని శిలను తెప్పించుటకు ఆర్యావర్తముమీదికి దండెత్తగా, ఆతని సైన్యములు పశ్చిమసముద్రతీరముననుండిన కరూరునుండి నీలగిరికివచ్చి అచటినుండి మహావిజయమునకు బయలుదేఱినవట. వీరికి కర్ణాటకులు, ఓవియరు(?)కుడగరు(?) సహాయపడిరట. ఆంధ్రులు దారియిచ్చిరట, మాళవపాలకులైన 'నూట్రువర్ కణ్ణర్'లు (నూటివారు కణ్ణరులు = శాతకర్ణులు) సహాయపడగా, తమిళసైన్యములు గంగను దాటి (ఎచ్చటనో ?) 'కనకన్' 'విజయన్' అను ఆర్య

రాజులను 'కుయిలాలువం' (?) అనుచోట జయించి, వారి తలలమీద కన్నగికొఱకై గ్రహించిన శిలను మోయించుచు తమిళనాడుకు తెచ్చినాడట, ఆ రాజు శేరన్ శెంగుట్టువన్ అనునతడు. ఆయూరేగింపు చోళపాండ్య రాజ్యములగుండ పోయినదట. పిదప ఆరాతిలో కన్నగిప్రతిమను చెక్కించి కరూరులో గుడికట్టించి అందులో ఆరాజు దానిని ప్రతిష్ఠించి నాడట. ఆ యుచత్సవమునకు సింహళపురాజు గజబాహువు (క్రీ. శ. 177-199) వచ్చియుండినాడనుటవల్ల దీని కాల మును క్రీ. శ. రెండవ శతాబ్దముగా నిర్ణయించినారు చరిత్ర కారులు. ఇదంతయు శిలప్పదిగారపు పాటగాని (కట్టుకథ గాని) చరిత్రకాదని కొందఱి యభిప్రాయమని శ్రీ డా టి. పి. మీనాక్షిసుందరంగారు వ్రాసియున్నారు. ఇందలి కరు నాడగర్ ఎవరో? రెండవ మూడవ శతాబ్దములనడుమ దక్షిణాపథమందు శాతవాహనులుతప్ప ఇతరులు లేరుగదా. శాతవాహనుల సమకాలిక గ్రంథమైనచో చారిత్రక వివర ములు చక్కగా నుండవలదా. గజబాహువు పేర్కొన్న వాడు శాతకర్ణి ఎవడో చక్కగా తెలుపవలదా? ఈ సాక్ష్యము అనుమానాస్పదము.

చాళుక్యులు పాలించినదేశము కర్ణాటకమని కన్నడ పండితుల యభిప్రాయము. కాని వారి శాసనములలో ఈ పదము లేదు. మహాభారతమునందును పురాణములలోను కలదుగాని ప్రక్షిప్తముగా నుండును. ఆరవ శతాబ్దమున వరాహమిహిరుని బృహత్సంహితలో కలదు. దానికి సమ కాలికమైన కదంబ ప్రథమ విష్ణువర్మ శాసనమందు 'వైజయస్త్రీ తిలక సమగ్ర కర్ణాట భూవర్గ' అని కలదు. సంస్కృతనాటకములలో, పెక్కుగుణములలో విచిత్ర మైన, మృచ్ఛకటియందు కర్ణాటకకలహ మను పదము కలదు. తర్వాత నృపతుంగబిరుదాంచితుడైన ప్రథమా మోఘవర్షుని (క్రీ. శ. 814-877) కవిరాజమార్గములో స్పష్టముగా కావేరినుండి గోదావరి వఱకు గల దేశమందు మధురమైన కన్నడభాష కలదని చెప్పబడియున్నది. చూడగా బాదామిచాళుక్యులు పాలించిన దేశమునకు కర్ణాటక దేశమని పేరుండినట్లు తెలియుచున్నదని శ్రీ H. C. రాయ చౌదరిగారు వ్రాయుచున్నారు. (Geography of the Deccan - Early Histry of the Deccan Vol I p. 40) కాని వీరే ఇంకను చర్చించి, పైని పేర్కొన్న 'సమగ్ర కర్ణాట భూవర్గ' మేనో స్పష్టముగా చెప్పుటకు సాధ్యము కాదనియు, కొందఱు శ్రీశైలప్రాంతీయ కణ్ణవిషయమే ప్రాచీన కర్ణాటకమని వ్రాయుచున్నా రనియు (శాతకర్ణ+ నాడు, కర్నాడు, కన్నాడు) కాని అది కుదురదనియు, కరినాడు అనగా 'నల్లమట్టినేల' యనియు, కొందఱు కన్నడాభిమానులవలెనే పై గ్రంథమందు వ్రాసియున్నారు.

ఈ కన్నడ విషయమును మొదట ప్రతిపాదించినవా రెవరోగాదు, మనవారే శ్రీ డా. నేలటూరు వెంకటరమ ణయ్యగారు. JOURNAL OF ANDHRA HISTORICAL RESEARCH SOCIETY Vol XI P. 89-99 లలో వీరు విపులముగా చర్చించి ఇట్లు నిర్ణయించినారు.—

The United Andhra kingdom must have acquired the name of Karnata (Kannadu) from the original home of the Satakarnis at the foot of the Srisaila mountain. It must have been in this manner that the Telugu and Kannada countries came to obtain the common name of Karnata. There is nothing improbable in this. Instances of large areas obtaining their names from small districts and ruling families are not unknown...... Karnata, which generally denoted the Canarese country in the 14 th cen., became the designation of the whole of South India upto Rameswaram with the expansion of Vijayanagara."

కరినాడను నది నల్లమట్టినేల యనుటకు ఎక్కడను ప్రమాణము లేదు. పై రాయచౌదరిగారే ఈ క్రింది శ్లోక మును (కన్నడవాదులవలెనే) ఉదాహరించి అందలి 'కృష్ణ వర్ణము' నల్లభూమికి సంబంధపడిన దన్నారు.—

"విఖ్యాతకృష్ణ వెణ్ణా తైలస్నేహోపలబ్ధ సరలత్వే
కుంతలవిషయే నితరాం విరాజతే మల్లికామోదః"

ఇందు శ్లేషకలదు. 'మ ల్లి కా మో ద' యనునది చాళుక్య చక్రవర్తి రెండవ జగదేకమల్ల జయసింహుని బిరుదు. ఇతనికాలము 1015 - 1042, ఇతని తాత త్రైలప చక్రవర్తి. కృష్ణవేణీ, కృష్ణవెర్ణ, కృష్ణవెణ్ణ, కృష్ణపెన్న ఇత్యాదులు మన కృష్ణానదికి శాసనములలో కనబడు పేళ్లు, కుంతలమనునది ప్రాచీన కర్ణాటకకుంతలము. ఒక శాత కర్ణికి 'కుంతలశాతకర్ణి' యని వాత్స్యాయన కామసూత్ర మందున్నది. ఇప్పుడు శ్లోకార్థమును చూతము - మల్లికా మోదము = మల్లికామోద బిరుదాంచితుడు, మల్లికాపుష్ప ముల పరిమళము, త్రైలము పూయుటచేనైన నూనెవలని సారళ్యముచేత, త్రైలచక్రవర్తియొక్క స్నేహసంబంధము వలని అనుకూల్యముచేత (స్నేహమనగా నూనెకూడ) తలవెండ్రుకలకు నూనెపూయుదురుగదా, కుంతలవిషయ మందు - తలవెండ్రుకల కొప్పులో, కుంతలమను పేరుగల దేశమందు, ప్రఖ్యాతివహించిన కృష్ణవేణీ నదియొక్క, విఖ్యాతినందిన నల్లనిజడలో, ఎల్లప్పుడును ప్రకాశించు చున్నది. — ఇచ్చట భూమి విషయము కుంతలము. కృష్ణవర్ణముకాదు అది కృష్ణవేణి. కృష్ణపాలు దేశమంతయు పూర్తిగా నల్లమట్టిదేశమా ? ఈ పండ్రెండవ శతాబ్దపు శ్లోకమునుచూచి శ్రీ రాయచౌదరిగారు ఇంకను అపభ్రంశ ముగా ఇదియే తెలవాహానదియనియు వ్రాసినారు. "...the name Televaha 'oil carrier' may actually refer to the Krishnavena or the Krishna as hinted in the passage' (Early His. of the Dec p. 28)వీరినిపలు వురు అనుసరించినారు. దేనికిదేనికి సంబంధమో ! కర్నాట కమున ఒక్క నల్లమన్నేగాక ఎఱ్ఱమన్నుకూడ నున్నది.

శాతకర్ణులు పోయిన తర్వాత అంతటి మహా సామ్రాజ్యము కాకపోయినను దానికి ఇంచుమించు సరి పోవు సామ్రాజ్యమును సాధించిన చాళుక్యులవలన దీని కీపేరువచ్చినది కుదురుననైన, దానికి అనుగుణముగా చాళ క్యులును ఆంధ్రులేయనియు, మొదట వీరుండినదికూడ శ్రీశైలప్రాంతమే యనియు తెలియగలదు. చాళుక్యుల ప్రాచీనతమ శాసనమున, ఇక్ష్వాకు విరపురుషదత్తుని మహాసేనాధిపతి, మహాతలవరుడు, వాసిష్ఠీపుత్రఖండచలికి రెమ్మణకుడనువాడు - అచట పాలించుచుండెనని నాగార్జున కొండశాసనములచేత బయలుపడినది. ఈ చాళుక్యులు శాత వాహనుల సామంతులుగా నుండిరనుట చరిత్రకారుల యభి ప్రాయము. వీరుండినది చాళుక్యభూమియని, నేటి రాయల సీమలోని కర్నూలుప్రాంతమని ఇటీవల చాల విశదముగా తేలినది. (చూ. శ్రీ. డా. రామేశంగారి Copper Plate Ins. of Hyderabad Museum p. 2. and 42-43; The Tummeyanuru grant of Pulakesin II.) 'It is very clear that the *Chalukya Vishaya* should have formed part of the Rayalasima districts, inclusive of Kurnool and perhaps part of the Mahaboob - nagar dt., also. The *Chalikis* or *Chalukyas* must hame been originally the inhabitants of the *Rayalasima* districts and probably were living in the neighbourhood of Srisaila and their homeland must have come to be called as Chalukya Vishaya after them." (p. 43)

ప్రాచీనాంధ్రసామ్రాజ్యము క్రమముగా ఆంధ్ర కర్ణాటకములుగా విభక్తమైనదనియు, ఒక్క సంస్కృతికి చెందిన జనులే విభక్తులైరనియు మొన్నమొన్నటివఱకు కూడ వీరికి అభేదప్రతిపత్తి యుండెడిదనియు చరిత్ర చెప్పుచున్నది. భాషాభివృద్ధినిబట్టి చూచినను ఈకాలముననే, చాళుక్యుల యభివృద్ధితో, దేశము క్రమముగా సంస్కృత మును వదలి ప్రాంతీయభాష నాదరింపసాగినది. ద్రావిడ భాషలలో రెండవదిగా కన్నడము రూపుదాల్ప నారం భించినది. కవిరాజమార్గకాలమైన రాష్ట్రకూటయుగమున మహోన్నతినంది పొన్న పంప మహాకవులకు ఆశ్రయ మిచ్చినది. ఇచ్చట మఱియొక యంశమును చక్కగా గ్రహింపవలెను. ఇందువలన ఆంధ్ర కర్ణాటకుల విభేద చరిత్రయొక్క పరిణామము తెలియును. వేంగినుండి మహాకవుల కుటుంబములు కన్నడ రాజాస్థానములకుపోయి రాజాశ్రయమునంది కవిత్వము చెప్పినవే. పొన్నపంప

కవులు నన్నయభట్టునకు సరిగా ఒక శతాబ్దము ముందుండినవారు. వీరిది వేంగీదేశమందలి (గుంటూరుజిల్లాలోని) వంగిపఱ్ఱు. ఇదియే తర్వాతి వంగీపురము, పెక్కురు వైష్ణవుల స్వగ్రామము, ఇంటిపేరు. (చూ. డా. నేలటూరి వెంకటరమణయ్యగారి వేంగీ చాళుక్యులు - పల్లవులు చాళుక్యులు.) అది ఆంధ్ర (తెలుగు) కవితకు పరిణామ కాలము. పద్యరచన యుండినను కావ్యములేదు. ఏదైననేమని తెలుగువారు రెండుభాషలును తమవేగావునను, లిపి యొకటే యైనందునను కన్నడమందు కావ్యములు రచించిరి.

ఇంతవఱకును తమిళ కన్నడముల ప్రారంభచరిత్ర యైనది. ద్రావిడభాషలను మాటలాడుచుండినవారెవరోగాని భాషాసాదృశ్యము కనబడుచుండుటచేతను, వాఙ్మయసాదృశ్యము కానరానందునను కన్నడిగులును తెలుగువారును సంఘం వాఙ్మయమునకుముందే విడిపోయి యుండవలెను, మఱియొకవిషయము ఆంధ్రభాషయు తెలుగుభాషయు, ఆంధ్రులును తెలుగువారును, ఒక్కటియు ఒక్కరునుగా నుండినయెడల రెండు పేర్లేల వచ్చినవి? మన భారతదేశమందలి మఱే యేభాషకుగాని జనులకుగాని వ్యవహారమున రెండుపేర్లు లేవుగదా. తమిళమును ఆంధ్రులు అఱవమనుచున్నారు, వారిని అఱవవారనుచున్నారు ఇతరులనుటలేదు. అట్లే తమిళులనుకన్నడమువారు 'తిగుళరు' అనుచున్నారు. కన్నడ కర్నాటకములుగాని మరాఠీ మహారాష్ట్రములుగాని వంగ బంగాళములుగాని గూర్జర గుజరాతములుగాని వేఱు వేఱు పదములుగాక ఒక్కపదమునకే మార్పులు, ద్రావిడ సంస్కృతరూపములు, మఱి తెలుగు ఆంధ్రములు బొత్తిగా సంబంధము లేనివిగదా. ఇది పరిశోధింపదగినది. అఱవ తిగుళ శబ్దముల యర్థమును గ్రహించి తెలుగునకు వచ్చుట మంచిది.

అఱవాళర్ అను జాతి జనులు కాంచీనగరమునకు చుట్టుపట్లనుండిన రాజ్యభాగమున కాంచిమండలమున,అనగా నేటి తొండైమండల మనబడు దేశమున - కడలూరునుండి చెంగల్పట్టుజిల్లాతోచేరి నాయుడుపేట కాళహస్తి తిరుపతుల వఱకు నుండిన దేశమున - అతి ప్రాచీనకాలపు సంఘం వాఙ్మయముకాలమున నుండినట్లు తెలియుచున్నది. వీరే టాలెమీ చెప్పిన అర్బినాయ్ అనువారు. అఱవమనగా పామని యర్థము, నాగులు. ఈ నాగులు పల్లవులకు బంధువులై తర్వాత కాంచీరాజ్యమును గ్రహించినట్లు కథలు గలవు. కంచికి అఱువావడతలై, అనగా అఱువ నాటియొక్క ఉత్తరపుభాగమునకుతల యని యర్థము - అను పేరుండెను. ఆంధ్రులో తెలుగువారో వీరితో మొదటమొదట సంపర్కముగలిగి క్రమముగా దక్షిణ దేశము నంతటిని అఱవదేశమనుట ఏర్పడినది. సంఘం గ్రంథములలో ఈ ప్రదేశమును 'కొడుంతమిళ్' (అపరిష్కృత తమిళము) మాటలాడు దేశముగా పేర్కొన్నారు. తమిళులే ఆంధ్రులను 'వడుగర్' అన్నారు, అనగా ఉత్తరపువారు. ఆంధ్రాపథమును 'వడుగవళి' = ఉత్తరపు మార్గము అన్నారు.

తిగుళదేశము, 'తిగుళభూములు' కన్నడదేశమునకు తమిళదేశమునకు నడుమ కొంతదేశము. కావేరీనదికి ఉత్తరమునుండి కన్నడభూమియైనదానికి దక్షిణమున కొంత. ఇచ్చట నేటికిని తిగుళజాతులవా రున్నారట. తమిళము మాటలాడెడివారుగాన తమిళుల నందఱిని కర్నాటకులు 'తిగుళ' వారనిరి. ఇది పరిశోధనీయాంశము. మఱి తెలుగు ఆంధ్రముల సంగతి చూతము.

ఆంధ్రులు ఐతరేయోపనిషత్తుల కాలమునుండియు కనబడి క్రీ. శ. దాదాపు 250 వఱకు పాలించి అస్తంగతులైన శాతవాహనులనుట తెలిసినదే. అందులోను ఆంధ్రులు లేక అంధ్రులు వేఱనియు, వారు పోయినతర్వాత వారి భృత్యులు ఆంధ్రులు (ఆంధ్రభృత్యులు లేక ఆంధ్ర భృత్యులు) పాలించిరనియు, ఈ యాంధ్రభృత్యులే శాతవాహనులనియు అభిప్రాయభేదములుకలవు. సరి, పోనిండు.

పదియవ శతాబ్దము వచ్చువఱకు తెనుగు తెలుగుపదములు కనబడవుగదా. ఇందులకు కారణము లనేకములు. ప్రాచీనాంధ్రులు తెలుగువారుకారు. వీరు మఱియొక జాతివారు; దక్షిణదేశమునుండి బయలుదేఱి క్రమముగా ఉత్తరమునకు ఎగబ్రాకి పదునొకండవ శతాబ్దమునాటికి ఆంధ్రదేశమును ప్రవేశించి ఆంధ్రులలో కలసిపోయి నన్నయనాటికి 'ఆంధ్రులే తెలుగువారు, తెలుగువారే ఆంధ్రులు' అను నంతటి ఐక్యమును సంపాదించిరి. ('తెలుగువారెవరు' అని 1969 - 70 సౌమ్య, ఆంధ్రపత్రిక ఉగాది సంచికలోని నా వ్యాసమును చూడుడు)

నేటితెనుగులో కనబడు సంస్కృతేతరపదములు, కాదా సంస్కృతప్రాకృతేతరపదములు పెక్కులు శాతవాహనులకాలమునుండియు కనబడుచునేయున్నవి. ఇవి ద్రావిడపదములా కావా తెలియదు. ప్రాకృతభాషయొక్క స్వరూప మింకను పరిశోధించి తేల్పబడలేదు. కాబట్టి, చారిత్రక సిద్ధాంతము కుదురదు. ద్రావిడపదములు బెలూచిస్థానమందలి బ్రాహూయిభాషదగ్గఱినుండి, రాజమహాలు ప్రాంతీయభాషలలోను, నడుమనడుమ దేశమందు కొన్ని పదములు, అక్కడ ఒకగుర్తు ఇక్కడ ఒకగుర్తుగాను, తెలుగుభాషాపదములవలెను, తెలుగుమర్యాదలతోనుండుట చేతను, తెనుగును ద్రావిడభాషలతో వర్గీకరించినందు వలనను, ఒక కట్టడముమీద మఱియొక కట్టడముగా కట్టి, ద్రావిడులు ఆసేతు హిమాచలమందేగాక, ఇంకను దాటి ఉండిరనియు, ఆర్యులనబడువారివలన క్రమముగా దక్షిణమునకు నెట్టబడిరనియు సిద్ధాంతము లేర్పడినవి.

ఇట్లు, ఒక్కొక్కమెట్టు ఒక సిద్ధాంతముగా, సిద్ధాంతముమీద సిద్ధాంతమును నిర్మించుకొనుచు పోవుటలో ఏ చిన్నసిద్ధాంతము కదలిపోయినను మరల కట్టడమంతటిని, భూకంపముచేత పడిపోయిన ఇంటివలెనో ఊరివలెనో పూర్తిగా పునాదితో మరల నిర్మించుకొనవలసినదే. తెలుగెంతవఱకు ద్రావిడభాష, ప్రాకృత ద్రావిడముల సంబంధమెట్టిది, అసలు ద్రావిడభాషల స్వరూపమేమి, సంస్కృతము పూర్తిగా వీనికి భిన్నమా లేక కలగాపులగమా, వైదికసంస్కృతమునకును ప్రాకృతములకునుగల సంబంధమేమి-ఇవన్నియు చరిత్ర తెలియక, పదజాల వ్యాకరణాంశములమీద మాత్రమే ఆధారపడినయెడల తెలియుట కష్టము. ఆర్యులనబడువారు ఇక్కడివారే, ఎక్కడినుండియో రాలేదను పరిశోధకులును కలరు. ద్రావిడులెవరు, ఏది ద్రవిడదేశము, ద్రవిడులే తమిళులగుదురా, పల్లవులుమాత్రమే ద్రవిడులైన, చోళచేరపాండ్యు లెవరగుదురు, మఱి వీరికి నౌకాయానాది కౌశలమున్నదే, హిమాలయాది పర్వతదేశ ప్రాంతములనుండి ఎప్పుడు క్రిందికిదిగి, ఎప్పుడు నౌకాయానశక్తిని సంపాదించి రాజ్యములు నిర్మించుకొనిరి? లేక ఎచ్చటినుండియైన వచ్చిరా? ద్రావిడులు మధ్యధరాసముద్ర ప్రాంతమునుండి సముద్రయానమున మనదేశమునకు వచ్చినట్లును సిద్ధాంతములు కలవే? శాతవాహన కళింగులును నౌకాప్రయోగ కుశలులే. మఱి వారి ఆదినివాసము లెక్కడివి? - ఇట్టి సందేహపరంపరలో జాగ్రత్తగా పరిశోధింపవలసియున్నది.

మనకిప్పుడు తెలుగు ముఖ్యము. రేనాటిలో తెలుగు చోళులు తలయెత్తినది మొదలు తెలుగు తెంపులేక తిన్నగా కనబడుచున్నది. ఏడవ శతాబ్దమునుండి వర్ధిల్లి ఎనిమిది తొమ్మిది శతాబ్దములనాటికి చక్కని పరిణామము నందినది. తొమ్మిదవ శతాబ్దమునాటికే పద్యములు కనబడుచున్నవి. పూర్వము ప్రాకృత సంస్కృతశాసనము లుండినచోట తెలుగు ఎక్కువ కాసాగినది ఈ భాషావ్యాప్తికిని తెలుగు చోళరాజ కుటుంబములవ్యాప్తికిని సంబంధము కనబడుచున్నది. పదునొకండవ శతాబ్దమునాటికి తెలుగు చోళులనే ప్రత్యేకముగా తెలుగువారని చెప్పుటయు, ఇతరుల నాంధ్రులనుటయు, రాయలసీమ తెలంగాణ ప్రాంతములో కన్నడ శాసనము లుండినచోటులలో తెలుగు ప్రాధాన్యము వహించుటయు, కృష్ణానదికి దక్షిణమందుండినవారినే తెలుగువారనుటయు వేంగీ తెలంగాణములవారినే ఆంధ్రులనుటయు

వింతగానున్నది. ఈ చోళులు తాము కరికాలచోళుని వంశ స్థులమని చెప్పుకొనుటయు, కావేరిని, దానిదరియందలి ఒరయూరిని ప్రశంసించుటయు, అక్కడి కథలను ఇక్కడి ప్రదేశములకు సమన్వయించుటయు, ప్రాచీన తమిళదేశ మందలి పల్లవశాసనములలో తెలుగు బిరుదులును, తెలుగు కవిత్వములో తమిళములోవలె యతిప్రాసలు రెండును ఉండుటయు, కన్నడములో ప్రాసమాత్రముండుటయు, సంస్కృతమందు ఈ రెండును లేకపోవుటయు చూడగా తమిళదేశమునుండివచ్చిన చోళులును వారితోచేరినవారియొక్క యాశ్రితులును తెలుగువారనియు వారి భాషాప్రభావమే మన మీద నెక్కువయనియు తెలియుచున్నది. కాని తమిళదేశ ములో వీరికి తెలుగువారని పేరులేదు. ఆ పేరు రేనాటి లోను కనబడినదికాదు. తులుదేశమునుండి ఎందరో పల్ల వులకాలమున ఈ ప్రాంతములకు వచ్చి ఈ రాజుల నాశ్ర యించి ఇక్కడివారైపోయిరి. ఒకశాసనములో తెలుగునకు 'తిలు' అని ప్రయోగము కలదు. తెనుగుకన్నను ప్రాచీన రూపము తెలుగే, లకారమే ముఖ్యము. తిలు పదమే తెలు పదమైయుండునని తోచుచున్నది. గకారము తర్వాత చేరినది. ప్రాచీన మహారాష్ట్రి యాదవులు, కాకతీయ రుద్ర దేవుని 'తిల్లింగాధిపతి' యన్నారు. తిలింగ్, తిలంగ్ రూపములే ప్రాతవి. కాకతీయులు మొదట కన్నడము నాదరించి, తర్వాత రుద్రదేవునినాటికి తెనుగు నాదరింప సాగిరి. శాసనములలో మార్పు కనబడుచున్నది.

కాకతీయులు కూడ ఎక్కడివారో తెలియదు గాని 'కాకంది' వారి మూలస్థానమైనయెడల, కావేరీతీరమందలి ఒరయూరు ప్రాంతమునకే ప్రాచీన తమిళవాఙ్మయమందు 'కాకంది' యను పేరు కనబడుచున్నది. అది సముద్ర ములో మునిగిపోయినదట. (కడల్కొండ కాకంది) తర్వాత, నెల్లూరుజిల్లా, గూడూరుతాలూకాలోని సముద్ర తీరప్రాంతపు రాజుపాళెమునకును పూర్వ శాసనములలో 'కాకన్ది' యని కలదు. ఇట్లీ కాకందియొక్క వ్యాప్తిని చూడగా, దానికి వాస్తవముగా సంబంధపడినవారైనచో, కాకతీయులును కావేరీతీరవాసులై యుండి క్రమముగా ఆంధ్ర దేశమును ప్రవేశించియుండవలెనని తోచుచున్నది. కాని ప్రాచీనాంధ్రులు పాలించిన రాజ్యభాగమున మొదట ప్రభు త్వము స్థాపించుటచే వీరిని తొలుత ఆంధ్రులనిరి. తర్వాత తెలుగువారు తెలంగాణమంతయు వ్యాపించి తెలుగు కాక తీయుల శాసనభాషగా మారినవెనుక వీరికిని తెలుగువారని పేరువచ్చి 'తిల్లింగాధిపతు' లైరి.

ఈ సందర్భమున శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ గారిని స్మరింపవలెను. తెనుగు విజ్ఞానసర్వస్వము సంపు. 3, పు. 2 లో ఇట్లు వ్రాసిరి.— "క్రీ. శ. పదునాలుగవ శతాబ్దము మొదటిపాదములో ఓరుగంటి ప్రతాపరుద్రుని ఆస్థానముననుండిన విద్యానాథకవి తన ప్రతాపరుద్రీయములో ఈ దేశమును తిలింగ, తెలుంగ, తెలింగ అనికాక త్రిలింగ మని వ్యవహరించి శ్రీశైల కాళేశ్వర, దాక్షారామములలోని మూడు శివలింగములవలన ఈ దేశమునకు ఈ పేరు కలిగినట్లు

> "యైర్దేశః త్రిభిరేవయాతి మహతీం ఖ్యాతిం
> త్రిలింగాఖ్యయా
> యేషాంకాకతిరాజకీర్తి విభవైః కైలాసశైలః కృతః
> తేదేవాః ప్రసరత్ప్రసాదమధురాః శ్రీశైలకాళేశ్వర
> ద్రాక్షారామ నివాసినః ప్రతిదినం త్వచ్ఛ్రేయసే
> జాగ్రతు."

అని శ్లోకములో సూచించియున్నాడు. ఈ శ్లోకము శైవ మతావలంబకుడైన ప్రతాపరుద్ర చక్రవర్తిని గుఱించి చెప్పి నది. కళింగము మినహాగా ఇప్పటి యాంధ్రదేశమున కంతకును కాకతి ప్రతాపరుద్ర చక్రవర్తి ప్రభువగుటచేత శివక్షేత్రములైన శ్రీశైల కాళేశ్వర దాక్షారామములను ఉజ్జా యింపుగా ఎల్లలుగా చెప్పి, ఆ క్షేత్రములలోని శివలింగ ముల వలననే ఈ దేశమునకు త్రిలింగమను పేరు కలిగి నట్లు కవి చమత్కరించినాడు. అంతియేకాని అంతకు పూర్వ మీ దేశమునకు త్రిలింగమను పేరు ఉంటినట్లు

వాఙ్మయములోకాని శాసనములలోకాని ఎందును కానరాదు....కొందఱనుకొనునట్లు త్రిలింగపదము ప్రాచీనమునుకాదు, తెలుగు - త్రిలింగ త్రికళింగ పదములనుండి గాని, తెనుగు త్రినగములనుండిగాని రానులేదు. .... విద్యానాథుడు చెప్పిన విషయమునే అతనికి తరువాతికాలపు తెలుగు లక్షణవేత్తలు ఉటంకించినారు."

"తెలుగు అన్నమాట నిపుడు ఆంధ్రమునకు పర్యాయపదముగా వాడుచున్నాము. ఆంధ్రపదముతో ఏమాత్రము సాజాత్యములేని 'తెలుగు' దానికి ఎట్లు, ఎప్పటినుండి పర్యాయపదమయ్యెనో తెలియదు. క్రీ. శ. పదివందలకు పూర్వపు శాసనములలోకాని వాఙ్మయములోకాని తెలుగు అను పదమే కానరాదు. తమిళ కన్నడ శాసనములలోను, ఆంధ్ర కర్నాట వాఙ్మయములలోను తెలుగుపదము పదునొకండవ శతాబ్దము ఆరంభమునుండియే కనబడును. .... తెలుంగు తెలింగపదములు జనవాచకము లేదా జాతి వాచకముగనే కనబడును. ఒక్క శాసనములోమాత్రము 'తెలుంగనా దొళగణ మాధవియకెఱె' అను గ్రామము (ఇది మన గురుజాల, గురిగింజకు సంస్కృతము మాధవి. నరసారావుపేట తాలూకా, గుంటూరుజిల్లా - వే. వేం.) పేర్కొనబడినది. ఇందు తెలుగునాడు అని తెలుగుదేశముదాహృతమైనది. ఆనాటికే ఆంధ్ర, త్రిలింగ లేక తెలింగ పదములు ఒకటేజాతిని దేశమును తెలుపుటకు అభేదముగా వాడబడినవి. తెలుగును దేశపరముగాను, జాతిపరముగాను వాడిన శాసనము లింకను ఉండవచ్చును. కాని అవి యన్నియు క్రీ. శ. పదవ శతాబ్దమునకు తరువాతివేగాని అంతకు పూర్వపువికావు. పూర్వోక్తోదాహరణముల ననుసరించి చూడగా తెలుగు రూపమే - అది తెలుంగుకానీ, తెలింగకానీ - మొదటిది. పదునొకండవ శతాబ్ది మధ్యకాలమున పూర్వ చాళుక్య రాజరాజనరేంద్రుని ఆస్థానమున నుండిన నన్నయ భట్టారకుని నాటికి తెలుగు రూపాంతరముగా తెనుగు వచ్చినది. పదునాలుగవ శతాబ్దమునకు పూర్వమందుండి నన్నయ నన్నెచోడులు తెనుగును భాషాపరముగా వాడియున్నారు. పదమూడవ శతాబ్దములోని మహమ్మదీయ చరిత్రకారులు ఈదేశమును తిల్లింగ్ (తిలింగ) అని వ్యవహరించిరి. ఈవిధమున తిలింగ, తెలుంగు, తెలింగ పదములు దేశమును, భాషను, జాతిని సూచించు ఆంధ్రమునకు పర్యాయ పదములైనవి."

తెలుగు చాల ప్రాచీనమనుట కుదురదుగదా. టాలెమీ చెప్పిన 'త్రిలింగా' అనునది త్రిలింగమని చాలనుండి తలంచిరి. అది 'త్రిలింగా' కాదు 'ట్రిగ్లిప్టా' అనునది. ఆతని గందరగోళ భౌగోళిక రచనలో అది గంగకు తర్వాతిదిగా వర్ణింపబడి యున్నది. గంగను గౌతమగంగగా - గోదావరిగా - గ్రహించినయెడల తర్వాతిది త్రికళింగమే. మఱికొందఱు 'తెలవాహా' నదిగలదనియు 'తెలాతట విషయము' తెలుగు దేశమనియు తలంచిరి. (సెరివాణిజ జాతకము. History of Orissa R. D. Banerji i, 216) కాని ఈనది ఆంధ్రదేశమందు గాక కోసలదేశమందు కలదని రాయచౌదరిగారి యభిప్రాయము. వారే తెలవాహానదిని కృష్ణానదికి ముడిపెట్ట ప్రయత్నించి నది ముందే చూచి విమర్శించితిమిగదా. శ్రీ చౌదరిగారును మఱికొందఱును శక్తిసంగమతంత్రమును ఉదాహరించి దీని ప్రాచీనతను సాధింప జూచిరిగాని ఆతంత్ర గ్రంథము అర్వాచీనముగా తోచుచున్నది. ప్రామాణికముగాదు. త్రికళింగము త్రిలింగము కాలేదని స్పష్టము. చౌదరిగారును ఒప్పుకొనియున్నారు. త్రిలింగ మను రేఫయుక్త రూపము విద్యానాథుని ముందు కానరాదుగదా.

మఱియొక ప్రయోగము అడ్డు వచ్చునది కలదు. అది రాజశేఖరుని విద్ధసాలభంజికలో కలదు. "త్రిలింగాధిపతి" యని నాటక నాయకుని రెండుచోటులలో పేర్కొని యున్నాడు కవి. ఇది త్రికళింగాధిపతి యనుదానికి పొరపాటని నేను నా కేయూరబాహుచరిత్ర ముద్రణోపోద్ఘాతమున వివరించి యున్నాను. ఇట్లు చూడగా, తెలుగు జాతుల వారు, వారెవరోగాని, ఆంధ్రదేశము మీదికి కడప, నెల్లూరు, కర్నూలు, గుంటూరు మండలముల మీదుగా ఓరుగల్లు

వఱకు వ్యాపించినట్లు తెలియుచున్నది. శక్తిసంగమ తంత్రము ఎప్పటి రచనయోగాని దానిని శ్రీ రాయచౌదరిగా రుదాహరించుటలో ఒక రహస్యము వెలువడుచున్నవి. "The Saktisangama Tantra (a medieval work) applies the name Andhradesa to the country which stretches from Jagannath (Puri) to the shrine of Bhramarambika" అని ఉదాహరించినారు గాని దీనిమీద వ్యాఖ్య వ్రాయుటలో పొరపాటు చేసినారు. "The last mentined spot reminds one of the 'Po-lo-mo-lo-ki-li' (Bhramaragiri) of the Chinese pilgrim and the Bhramarakotya mandala in the Bastar state." ఆంధ్రదేశము పురీ జగన్నాధము నుండి బస్తరుతో ఆగిపోయిన ఇక మిగిలిన దేశము గతియేమి? తప్పు. శ్రీశైలభ్రమరాంభయని ఏ తెలుగువానికైనను వెంటనే తోచును. దీనికి తగినట్లు వీరే తైలింగదేశపు టెల్లలను చెప్పునపుడు వ్రాసినది చక్కగా గ్రహించి యుండినయెడల ఈ పొరపాటు చేసియుండరు. "The Saktisangama Tantra draws a distintion between the Andhra Country and another land which it calls Tailanga desa. The last mentioned territory is placed between Srisailam and the Chola country. But the distinction is not always maintained." ఇందువలన స్పష్టపడునది ఇది - శ్రీశైలభ్రమరాంబ దేవాలయమువఱకు ఆంధ్రదేశము, అక్కడినుండి తమిళనాడువఱకు తెలుగు దేశము. అనగా కృష్ణకు దక్షిణమంతయు. మఱి యిది, దీని ప్రకారము, తెలుగు దేశముగాని త్రిలింగదేశముకాదు. ఇందు మూడు లింగములలో నొకటైన దాక్షారామము చేరదు. ఇది నా సిద్ధాంతమునకు చాల అనుకూలము. కృష్ణకు దక్షిణమున మూడు లింగములతో సంబంధము లేని దేశము తెలుగు దేశము. మూడు కొండలును (త్రినగములు - తెనుగు) లేవు. వేంగి చేరలేదేమో. వేంగి చేరియుండిన దాక్షారామము చేరియుండదా. మూడు కొండలనుటకు మహేంద్రపర్వతము చాల దూరమందున్నది. శ్రీశైల కాళహస్తులు మాత్రమే కలవు. శక్తి సంగమ రచననాటికి చోళరాజు లున్నట్లే. మఱి కాకతీయులింకను వేంగ్యాదులను జయించినట్లుగాని స్వాతంత్ర్యము వహించినట్లుగాని కానరాదు. నన్నయనాటికి (క్రీ. శ. 1051 - 61) వారింకను అనుమకొండను సంపాదించి నట్లే లేదు. అది 1068 నాటికి.

మఱియొక విషయము - శాసనములలో తెలుగని యుండగా తెలుగుకవులు తెనుగని వాడుటకును ఏదోకారణ ముండియుండవలెను. వెలనాటి దుర్జయులు తమ 12 వ శతాబ్ది శాసనములలో (1100 - 1200) నిట్లు వ్రాసికొని యున్నారు.

'పూర్వాంభోనిధి కాళహస్తి శిఖర శ్రీమన్మహేంద్రాచల
శ్రీశైలైర్వలయీకృతాంధ్ర విషయం'

ఇది చూడగా నాటికి ఆంధ్ర తెలుంగు లొకటైనట్లున్నారు గాని తెలంగాణమును కలుపుకొన్నట్లు కానరాదు. మంతెన కాళేశ్వర మిందు చేరలేదు. దాక్షారామమున కొండలేదు, మహేంద్రమున లింగము లేదు. నన్నయకు ముందే వేంగీ చాళుక్యులు కళింగము వఱకును జయించి పాలించుచుండి నందువలన వేంగీ చాళుక్యుల ఎల్లలుగా నివి నాటికి కుదిరి నట్లున్నవి. తెలుగునకు తెనుగు వ్యవహారమున వచ్చి, తర్వాత త్రినగముల భావము ఏర్పడినది. ఆవెనుకనే త్రిలింగముల భావము వచ్చినట్లున్నది. పాల్కురికి సోమనాథుడు ప్రతాపరుద్రుని కాలమున బసవపురాణమును వ్రాసినవాడు తెలుగు బొమ్మయ్య కథను వ్రాసియున్నాడు. ఫలితార్థము తెలుగు చోళులు, వెలనాటి దుర్జయులు, తెలుగువారు. వారు పాలించిన దేశమే మొదట తెలుగుదేశము.

ఇది తెలుగువారి స్వవిషయగాన ఇంత వివరముగా వ్రాయవలెనని తోచినది. ఇంత చారిత్రావలోకనము వలన స్పష్టపడు విషయ మేమనగా, మన పదజాలముల చరిత్ర చాలపెద్దది, జాగ్రత్తగా పరిశీలింపవలసినది అని. భారతదేశమందు వైదిక వాఙ్మయ యుగము తర్వాత సంస్కృత యుగమునకు నడుమ ప్రాకృత వాఙ్మయ ద్రావిడ వాఙ్మయ

యుగములు ఇంచుమించు సమకాలికములుగానో, కొంత ముందు వెనుకలుగానో, ఉండి ఆసేతు హిమాచలము జనులు తమతమ ప్రాంతీయములను మాటలాడుచుండి, వీని యన్నింటి నుండియు సంస్కృత మను - చక్కగా సంస్కరింపబడిన - క్రొత్తభాష పుట్టి పాణిన్యాదులచేత ఆదరింపబడి దేశమందు వ్యవహార భాషగా నేర్పడినట్లు తెలియుచున్నది. కాబట్టియే ప్రాకృత తమిళ వాఙ్మయములకు తర్వాతనే సంస్కృత వాఙ్మయము కనబడుచున్నది. సంస్కృతమునకు ఈ పేరును పాణిని వాడలేదు. ఆతని వ్యాకరణమునకు భాషా వ్యాకరణము లేక అష్టాధ్యాయి యనియే పేరుగాని సంస్కృత భాషా వ్యాకరణమని లేదు. సంస్కృత మను పేరు ఆయన కాలమున లేదేమో! పైగా నీతడు సంస్కృత వ్యాకరణ కర్తలలో మొదటి వాడు కాదు, ఆఱవవాడు :—

"ఇంద్రశ్చంద్రః కాశకృత్స్నా
ఆపిశలీశాకటాయనః
పాణి న్యమర జైనేంద్రాః
జయన్తి అష్టాది శాబ్దికాః".

తొలిమారు సంస్కృత శబ్దము వాల్మీకి రామాయణమున కలదు. తమిళ తొల్కాప్పియము, ఐంద్ర వ్యాకరణము ననుసరించినదని చెప్పుదురు. ఈ యైంద్ర వ్యాకరణము పోయినది. తమిళ వ్యాకరణమున దాని రూప మూహించు కొనవలసినదే. తొలి తొలి సంస్కృత వ్యాకర్తలు జైనులు. పాణిని బ్రాహ్మణుడును శైవుడును. ఒక్క బ్రాహ్మణులే గాక జైనాద్యన్యమతాలవారు కూడ సంస్కృతము నాదరించి రచనలు చేయుటచేత భారతదేశమందు ఎల్లవారును, తమిళులతో సహా, ఉమ్మడి భాషగా దీనిని ఆసేతు హిమాచలము పెంపొందించిరనియు, ఇది బ్రాహ్మణుల కాణాచి కాదనియు తెలియుచున్నది. మత విషయములను కావ్యములను మాత్రమేగాక సకల శాస్త్రములును, సకల లౌకిక విషయములును సంస్కృతమందే వ్రాయబడినవి. వైద్యము, గణితము, జ్యౌతిషము, కామశాస్త్రము, వాస్తుశాస్త్రము, ఇట్లు పండితులకును పామరులకును పనికివచ్చు సకల విషయములును సంస్కృతమందే వ్రాయబడినది చూడగా నిది ఎంత సార్వజనీనతనందినదో విశదమగును. అందుచేతనే ఈ భాషకు మొదట ఒకపేరు లేదు. ఇది ఒక జనులది కాదు, ఒకదేశమది కాదు. మఱియొక రహస్యము దీనికి సొంత లిపికూడ లేదు. ఎవరెవరిలిపిలో వారు వారు వ్రాసికొను చుండిరి. (చూ. ఇందే చివర లిపిని గుఱించి).

మన భారతీయ లిపులు

మన భారతీయ లిపులను గుఱించి రెండుమాటలు చెప్పుట అప్రసక్తముగాదు. వీనిని భిన్న లిపు లనుటకన్న ఇవి ఒక్కలిపికే వ్రాతభేదము లనుట మంచిది. ప్రస్తుతము మన లిపులన్నిటికిని మూలము అశోకుని శాసనలిపి. తెలుగు లిపికికూడ. మొహెంజోదారో - హరప్పాల సింధు లిపి ఇంతవఱకు అర్థముకాలేదు. దానిని వదలినయెడల బ్రాహ్మీ ఖరోష్ఠీ లిపులే అత్యంత ప్రాచీన లిపులు, ఖరోష్ఠి పశ్చిమ హిందూదేశమున మాత్రమే యుండినది, కుడి నుండి ఎడమకు వ్రాయబడెడిది. బ్రాహ్మి ఎడమవైపునుండి కుడికి. క్రమముగా ఖరోష్ఠి అంతరించి బ్రాహ్మి దేశమందంతయు వ్యాపించి బహువిధ పరిణామములను పొందసాగినది. నేటి భారతీయ లిపులన్నియు దేవనాగరముతో కూడ మౌర్యులనాటి బ్రాహ్మీలిపినుండి పుట్టినవే. ఇవియే గాక మనచుట్టు నుండు టిబెత్తు, బర్మా, సింహళము, జావా, సుమత్రా మొదలైన దేశాల లిపులుకూడ దీనినుండి పుట్టినవే.

అశోక లిపినుండి ఉత్తరదేశమున మొదటి పరిణామము గుహ లిపి. క్రీ. శ. నాలుగవ శతాబ్దము నుండి మార్పు. ఇది ఉత్తరమున నాగరి లిపికిని. దక్షిణమున దాక్షిణాత్య లిపులకును ప్రారంభకాలము. దక్షిణాపథమందలి తెలుగు కన్నడ లిపులయొక్క ఆర్షస్వరూపము, కొద్దిపాటి ప్రాంతీయ భేదములతో నేర్పడి ప్రాచీన పల్లవ,

వేంగీ చాళుక్య, పశ్చిమగాంగ, కదంబ, బాదామి చాళుక్య శాసనములలో కనబడుచున్నది. దీనికే ఆంగ్లేయ పండితులు వేంగీ లిపియని పేరుపెట్టిరి. ఈకాలపు లిపియే ఇండో చీనా మలేషియాలకు పోయినది. కళింగమునందు మొదట ఈలిపియే యుండినదిగాని క్రమముగా అదిపోయి అచ్చట నాగరిలిపి ప్రవేశించినది.

క్రీ. శ. 600 నాటికి పల్లవుల కాలమున తమిళనాడులో నుండినది ఈ వేంగీ లిపియే. ఇదియే తెలుగు కన్నడముల ప్రాచీన లిపి. క్రీ. పూ. తమిళనాడులో నుండినది భట్టిప్రోలు లిపిని పోలిన బ్రాహ్మీలిపి. ఇది మధుర, రామనాధపురం, తిరునెల్వేలి, తిరుచినాపల్లి మున్నగు ప్రదేశములలో దొరకినది. తరువాత కొంత కాలమువఱకు కూడ తమిళములో శాసనములు లేకుండి (దొరకలేదు) పల్లవుల కాలము నుండియు కనబడసాగినవి. ఈ పల్లవుల కాలముననే పల్లవగ్రంథ మనబడు గ్రంథలిపి ఏర్పడినది. సంస్కృతమును వ్రాయుటకు తమిళదేశమున దీనిని వాడుదురు. తెలుగులోవలె ఇందు గుణింతము, ఒత్తులు, అనుస్వారము కలవు. కొన్ని అక్షరములు తమిళముకన్న భిన్నములు. ఇప్పటికిని మన సంస్కృత పండితులకు తెలుగులిపి తప్ప సంస్కృత నాగరి లిపి రానట్లే, తమిళదేశమందలి పురోహితులకును సంస్కృత పండితులకు గ్రంథలిపియేగాని నాగరిలిపి రాదు. ఇందువలన ప్రాచీన తమిళలిపియు, వేంగి లిపియు ఒక్క పరిణామమునకు చెందినవని తెలియుచున్నది.

తెలుగు కన్నడ లిపులు పదవ శతాబ్దము నాటికి కొద్దిగా మార్పును పొందసాగినవి. పదునాల్గవ శతాబ్దము నాటికి చాల మార్పు వచ్చినది. తలకట్టులు చాల మారినవి. పదునైదు పదునాఱు శతాబ్దములకు ఎక్కువ ప్రత్యేకత సిద్ధించినది. కాని ముద్రణము వచ్చినది మొదలు పూర్తి ప్రత్యేకత వచ్చినది. ఐనను ఇంకను చాల పోలికలు నిలిచియున్నవి.

తమిళ గ్రంథలిపినుండు మళయాళ లిపి పరిణామమందినది. వారికి సంస్కృత మెక్కువ, అందువలన ఒత్తులు పోలేదు. ఇందులో తలకట్టులు అక్షరములతో కలసిపోయి, అవి చదరముగా కుదిరినవి. తమిళులు ఒత్తులను వ్రాయక అర్ధాక్షరములను ముందుగా ప్రక్కన వ్రాయుటయు, పెక్కు సంస్కృతాక్షరములను అక్కఱలేదని వదలి ழ వంటివానిని కల్పించుకొనుటయు జరిగినది. ఈ పరిణామములను అర్థము చేసికొన్నయెడల మనకందఱకును ఏకైక లిపిని నిర్మించుకొనుట కష్టముకాదు.

అక్షరములు

సంస్కృతమునకు వర్ణములు ఏబది (50)

అచ్చులు — 14. అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ.

హల్లులు — 34. క ఖ గ ఘ ఙ, చ ఛ జ ఝ ఞ, ట ఠ డ ఢ ణ, త థ ద ధ న, ప ఫ బ భ మ, య ర ల వ శ ష స హ ళ.

ఉభయాక్షరములు — 2. ం, ః.

కొందఱు "ౡ, ళ"లను వదలి 48 అక్షరము లందురు.

ప్రాకృతభాషకు వర్ణములు 40

అచ్చులు — 10. అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఐ ఓ ఔ.

హల్లులు — 30. క ఖ గ ఘ, చ ఛ జ ఝ, ట ఠ డ ఢ ణ, త థ ద ధ న, ప ఫ బ భ మ, య ర ల వ స హ ళ.

కొందఱు హ్రస్వ "ఎ ఒ"లు కలవందురు. కొందఱు హ్రస్వ "ఎ ఒ"లును "ఐ ఔ"లును లేవందురు.

ఇందు లేనివి — ఋ ౠ, ఌ ౡ, ఙ, ఞ, శ, ష.

ప్రాకృతభాషలు— మహారాష్ట్రి, ప్రాకృతము, శౌరసేని, మాగధి, పైశాచి, చూళిక. అపభ్రంశములు.

ఆంధ్రభాషకు వర్ణములు 56

అచ్చులు — 16. అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ.

హల్లులు — 37. క ఖ గ ఘ ఙ, చ ౘ ఛ జ ౙ ఝ ఞ, ట ఠ డ ఢ ణ, త థ ద ధ న, ప ఫ బ భ మ, య ర ల వ శ ష స హ ళ ఱ.

ఉభయాక్షరములు — 3. ం, ఁ, ః.

కొందఱు "ౡ, ళ"లను వదలి 54 అక్షరములందురు.

కన్నడభాషకు వర్ణములు 54

అచ్చులు — 16. తెలుగువలెనే.

హల్లులు — 37. 'ౘ ౙ'లు లేవు. 'ఱ' తమిళ 'ழ' వంటిదియు, రెండువిధములైన 'ళ'కారములును గలవు.

ఉభయాక్షరములు — 2. ం, ః.

అచ్చతెనుగునకు వర్ణములు 37

అనగా సంస్కృతమందలి ఋ ౠ ఌ ౡ, ః ఖ ఛ ఠ థ ఫ, ఘ ఝ ఢ ధ భ, ఙ ఞ శ ష సలు లేవు.

ఇట్లే అచ్చగన్నడమునను.

తమిళమునకు వర్ణములు 31

అచ్చులు — 12. అ ఆ ఇ ఈ ఉ ఊ; ఎ ఏ ఐ, ఒ ఓ ఔ.

హల్లులు — 18. క ఙ, చ ఞ, డ (ట) ణ, త న, ప మ, య ర ల వ ழ న (ఞ) ళ.

ఉభయాక్షరములకు బదులు — .·. అను గుర్తు అహ్, అక్ అను ధ్వనిగలది కలదు. నేడు దీనిని F స్థానమున వాడుచున్నారు.

తమిళ పదోచ్చారణ

(Dr. Ilakkuvanar అనువారి తొల్కాప్పియం ఆంగ్లానువాదము నుండి)

క	க	*h*	హవలె అహం - అకం అనరాదు.
		k	కవలె పక్కం - పగ్గం ,,
		g	అనునాసికము ముందు గవలె పఙ్గు - పంగు, పంకుకాదు.
ఙ	ங	*ṅ*	'లాంగ్' Longలోవలె, రంగ, తంగ
చ	ச	*s*	కశివు, పాశి (పాచి)
		c	చోరు (శోఱు = అన్నము) అచ్చం
		j	గంజి, కంజి (కంజీవరము - కంచీవరము అనరు)
ఞ	ஞ	*ñ*	'స్పాంజ్'వలె, రంజన - రఞ్జన
డ(ట)	ட	*ṭ*	కట్టి, కట్టు
		ḍ	వండి = బండి, వంటి అనరాదు. ఇడం = చోటు. ఇటం అనరాదు.
ణ	ண	*ṇ*	కరుణ
న		*ṉ*	దంత్యనకారము
ప	ப	*p*	పాట్టు = పాట. ఉప్పు.
		b	వంబు - వంపు అనరాదు.

మ య ర ల వ లు వ్రాసినట్లే యుచ్చరింపదగును.

ఱ	ற	ఇదే ద్విత్వమైన ట్ర గా నుచ్చరింపవలెను. కుఱ్ఱం - కుట్రం
	ழ	దీని యుచ్చారణవిని గ్రహింపవలసినదే. వాழைప్పழం = అరటిపండు. వాళప్పళం అని సామాన్యముగా అందురుగాని సరికాదు.

ఫ్రెంచి భాషలోవలె తమిళములో ఉచ్చారణ విచిత్రముగా నుండును. అది విని గ్రహింపవలసినదే.

ఇది పరిమిత త్రైభాషిక నిఘంటువే యైనను, ఇంత దీర్ఘమైన పీఠిక అక్కరలేకపోయినను, భాషా చారిత్రక జిజ్ఞాసువులకొఱకు వ్రాసితిని. ఈ కాలమున భాషా ప్రయుక్త రాష్ట్రములవలన ప్రాంతీయాభిమానములు బలపడినవి గాని దురభిమాన రూపముల తాల్చుచుండుటచేత చారిత్రక జ్ఞాన మావశ్యకమగు చున్నది. ఈ దేశవిభాగములు పరిపాలన సౌకర్యార్థము చేయబడినవి. వాస్తవముగా మన మందఱము భారతీయులమే. ఇందులకే లిపి చరిత్రతోకూడ మన భాషల పుట్టు పూర్వోత్తరములను వివరముగా తెలిపితిని. ఇంకను ఎక్కువగా తెలిసికొనగోరువారు ఆయా గ్రంథములను చూతురుగాక. మనమందఱి యాశయమును

'ఉదారచరితానాంతు వసుధైవ కుటుంబకమ్'

అనుటయేగదా. మన ప్రాచీన శాబ్దికులు 'ఏకః శబ్దః సుప్రయుక్తః సమ్యగ్జ్ఞాతః స్వర్గేలోకే కామధుగ్భవతి' అన్నారు. ఒక్క శబ్దమే చక్కగా గ్రహింపబడిన కామధేనువవలె అగునేని శబ్దజాలమంతయు చక్కగా గ్రహించిన చెప్పవలయునా! ఈ విషయమున English Tamil Etymological Dictionary లో సుప్రసిద్ధ నిఘంటు రచయితలు శ్రీ శంకరనారాయణగారు 1911లో ఉపోద్ఘాతమున వ్రాసినది స్మరింపదగినది. —

"The student will best enquire and dive into the derivation of a word only after acquainting himself with and mastering tolerably well, its current living forces. The origin of a word and the development or progress of its sense or signification must in all cases be of great historical value. A knowledge of them, further, must assist the memory and improve, strengthen and render precise the grasp of its present force. It decidedly widens the student's understanding and beautifully enlarges his outlook on the language. A knowledge of the origin and composition of words often enables one to understand even a new word through his previous acquaintance in the case of other words, with the elements of which it is composed. It further serves a still higher purpose, I conceive, in keeping a language itself in its right orthodox lines, by preventing writers and speakers, young or old from moving off their road and rails in the employment and usage of their vocables."

"The branch of comparative philology relating to the derivation of etymology of words is said to be not yet in a satisfactory state of advancement and it is perhaps feared that it can never be completely so. So much of it at present is of an unknown, doubtful and conjectural nature. Again all that is given as roots does not exactly imply anything like the fact that one language is come from another or that it is chronologically later or junior. Such we believe, connot be the influence, but all that can be thought is only that they are cognate and may have some common origin or source."

ఈవిధముగా శబ్ద సామ్య భాషా సామ్యాదులచేత ఐకమత్యము కలుగుట ఎంతయు వాంఛనీయము.

ఈ నిఘంటు నిర్మాణమందు మేము మాకు సాధ్యమైనంత కృషి సల్పినాము. ఇది ఒకరిచేత సాధ్యమగునది కాదనుట విశదమే. ఎందఱో పండితులు కలసి చేయవలసినట్టి కార్యమును మేము మువ్వురము మాత్రమే చేయుటవలన లోపము లుండవచ్చును. అది సహజము. సహృదయుల సలహాల ననుసరించి మున్ముందు ముద్రణములలో అకాడమీ వారి యనుగ్రహమున దీనిని ఇంకను సహాయకారిగా పెంపొందింపగలమని విశ్వసించుచున్నాము.

ఈ మహత్కార్యమును చేయించిన సాహిత్య బంధువులు, అకాడమీ అధ్యక్షులు డా. బెజవాడ గోపాల రెడ్డిగారికిని, అకాడమీవారికిని, మాతో పదేపదే సంప్రదించుచు ఈ కార్యనిర్వహణ కాలమందు మాకు ప్రోత్సాహమిచ్చి పలువిధముల తోడ్పడిన అకాడమీ కార్యదర్శులు, కార్యదక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు గారికిని మా నిండు కృతజ్ఞలు.

10-1-1978 } వేదము వేంకటరాయశాస్త్రి
మదరాసు } (సంపాదకవర్గ సమావేశకర్త)

శ్రీ

ఆంధ్ర తమిళ కన్నడ నిఘంటువు

తెలుగు	తమిళము	కన్నడము
అ. మొదటి అక్షరము. (దే.) అవధారణమును తెలుపును, (సం.) అభావ నిషేధములను తెలుపును.	ముదల్ ఎళుత్తు. అవ్విడం, అజ్ఞానం, (బహువచన ప్రత్యయము), వందనె (వచ్చినవి, వచ్చినారు.) ఎనిమిది యను అంకె.	మొదలనెయ అక్షర, ఆదరణార్థక. నిషేధ స్వరూపవన్ను, అథవా అభావవన్ను సూచిసువదు.
అంక (దే.) పార్శ్వము, ప్రక్క.	అక్కం పక్కమ్.	పక్క, కడె, తొడె.
అంకణము. నలుచదరపు చోటు, కక్ష్య, ఒకపాటి ఇంటి యడుగుల కొలత, లోగిలి.	ముట్రం, మనైగళై అళక్కుం అళవు, కొట్టడి, జలదారై.	మనెగళమధ్యదల్లిరువస్థళ అంగళ, చచ్చౌకస్థల, ప్రామాణిక, కంబగళ మధ్యదసందు, కొట్టడిగళల్లిరువ స్థళదలెక్క.
అంకగణితము. మధ్యము-శ్రేణి.	కణక్కు, ఎణ్ కణక్కు.	అంకగణిత లెక్క, సంఖ్యా విద్య, అంకెగళ నడువె, అంకెగళ పంక్తి బెలెకట్టు, లెక్కహాకు.
అంకపాళి. అంకపాళిక, ఆలింగనము. (కౌగిలి.)	తిణ్ణై, (తిన్నె) తళువల్, దాది.	ఆలింగన, తబ్బికొళ్ళువదు, అప్పుగె. అంకపాళి.
అంకపొంకములు.	కోవం, పగైమై.	భీషణ, ఘోర, వగ.
అంకము, ఆక్షేపము, తగవు, గుర్తు.	ఆక్షేబం, శండై, అడైయాళం.	అడ్డి, ఆక్షేపణె, జగడ, చిహ్న.
అంకె, లెక్క, గురుతు, చోటు, సంఖ్య, తప్పు, నాటకవిభాగము, భూషణము, యుద్ధము, సమీపము, ఒడి, తొడ.	అడయాళం, కణక్కు, ఘటి, ఇడం, నాటకత్తిన్ ఒరుపిరివు, అణి, పోర్, అరుగామై, మడి.	లెక్క, గుర్తు, స్థళ, జాగ, తప్పు, నాటకద విభాగ, ఒడవె, కాళగ, సమీప, తొడె, మడిలు, ఉడి.
అంకమ్మ. ఒక గ్రామదేవత.	అంగాళమ్మ, కాళి, నాట్టిన్ పురం కాక్కుం దేవదై, అంగాళి.	అంకాళమ్మ గ్రామదేవత.
అంకవన్నె. మేలిరంగు, గుజ్జమురికాబు.	ఎడుత్తుకాట్టుం చాయల్.	ఎత్తికొడువబణ్ణ.

తెలుఁగు	తమిళము	కన్నడము
అంకవిద్య. చూ. (అంక గణిత శాస్త్రము).	ఎణ్ కణక్కు శాస్త్తిరం, ఎణ్ కణక్కియల్.	సాధారణవాద లెక్క, గణిత, లెక్క తనిఖీమాడు, విమర్శె.
అంకాపొంకములు. కోపము, విరోధము, ఉగ్రము.	కోపం, సినం, పగైమై.	భీషణ, విరోధ, కతు,
అంకించు, లంకించు, స్తుతించు, సంతోషించు, పైకెత్తు, ఆడించు, జళిపించు, పట్టుకొను.	పుగళుదల్, తుదిత్తల్, బయమురుత్తుదల్, పిడిత్తుక్కొళ్.	హొగళ్లు, ప్రశంసిసు, మేలక్కె ఎత్తు, హిడిదుకొళ్లు, ఆడిసు ఝళిపిసు.
అంకిణి. గుఱ్ఱపు జీనునకు అలంకారము.	కుదిరైయిన్ జీనుక్కు శెయ్యుం అలంగారమ్.	జీనిన అలంగార, తడియబడవె.
అంకితము. గుఱుతు వేయబడినది, ఎంచబడినది, కృతి సమర్పణము.	ఉడమైయాక్కుదల్. పాట్టు ఉడయవన్. (ఒరు శెయ్యుళ్ తొగుప్పిన్ ఉరిమైయాళన్, సమర్పణం).	అంకిత, చిహ్నె, ఎణికె, కృతిసమర్పణె.
అంకియ. చూ. అంకె. సంఖ్య.	ఎణ్.	సంఖ్యె, లెక్క.
అంకియము. ఎద్దుమీది ఒకవైపు గోనె (అంకెము).	ఎరుదుమాట్టిన్ ఒరుపురమ్ వైత్తకోణి.	ఎత్తినమేలే హాకిదగోణీ, చీలహొత్తిగె.
అంకిలి. అడ్డము, ఆపద, క్షోభము, కలప, అంకిలిపెట్టు, అడ్డగించు.	తుయరమ్. తడుత్తుదల్.	అడ్డి, కష్ట, అడ్డిమాడు, అడ్డిగట్టు.
అంకిలిపడు, అడ్డుపడు.	తడుప్పదు.	అడ్డిగట్టు.
అంకిళ్లు. దవుడక్రిందనుండు కీళ్లు.	తాడయిన్ కీళేయిరుక్కుమ్ కీల్గళ్.	దవడె కెళగె ఇరువ కీలుగళు.
అంకుటము. కుంచ, కోల.	పిడి.	కుంబిగెయ హిడికె, కావు.
అంకుఁడు. కీర్తిపొందినవాఁడు.	పుగళ్ పెట్రవన్.	కీర్తిపడెదవను, ముఖండ.
అంకురనిరోధము. బీజమును చంపుట.	ముళైయై వెట్టుదల్.	వంశబెళెయదమాఁడు.
అంకురము. అంకూరము, మొలక, చిగురు, బీజము, నీళ్లు, నెత్తురు, వెంద్రుక, పిండము, భ్రూణము, (Embryo).	అంగురం, ముళై, కప్పెపేని, అంకూరమ్, తళిర్, పిండం, గర్బకరువి.	మొళకె, చిరుగు బీజ, నీరు, రక్త, కూదలు, భ్రూణ, గర్భపిండ.
అంకురించు. మొలకెత్తు, చిగుర్చు.	అంకురిత్తల్, ముళైత్తల్.	చిగురిసు, మొళకెయాగు.
అంకురోత్పత్తి. బీజోత్పత్తి, బీజము మొలకెత్తుట.	ముళైత్తల్. ముళై ఎడుత్తల్.	బీజదింద, మొళకెబరువుదు.
అంకుశము. ఏనుఁగును నడుపుటకు పొడుచు ఆయుధము.	అంకుశమ్. యానైప్పాగన్ యానైయై ఓట్టుం కూలంపోన్ర ఆయుదం.	అంకుశ. ఆనెగెచుచ్చుగోలు,
అంకుశన్యాయ. పెద్దయేనుగు చిన్నయంకుశమునకు వశమగునట్లు.	మిగప్పెరియయానై శిరియకూలత్తిరుక్కు కట్టుప్పట్టిరుప్పదు.	అంకుశన్యాయ ఆనెయాదరూ అంకుశక్కె హెదురువుదు.

తెలుఁగు	తమిళము	కన్నడము
అంకె. ప్రసిద్ధి, సంఖ్య.	పిరబలమ్. పుగళ్, ఎణ్.	కీర్తి, సంఖ్యె, ఎణ్ణికె.
అంకోలము. ఊడుగుచెట్టు, రూ. అంకోటము, అంకోరము.	ఒరువిదమానమరం, అంగోలమరం.	ఒందు వృక్షవిశేష.
అంకోలబీజన్యాయము. అంకోల బీజమును దాని తైలమందు నానినపిదప నాటిన తత్క్షణమే మొలచునట్లు, శీఘ్రవృద్ధి.	అంకోలమరత్తిన్ విదైయై అదిన్ ఎణ్ణెయిల్ ఊరినపిన్బు నట్టాల్ ఉడనే ముళైక్కుం మాదిరి; శీక్కిరం వళరువదు.	అంకోలన్యాయ, అంకోలబీజవన్ను అదర తైలదల్లి నెనదిట్టు భూమియొళగె ఇట్టిద తక్షణవె మొళకె బరువుదు, శీఘ్రవృద్ధి.
అంగ. కాలుచాచిన అడుగు.	నీణ్డ అడి.	చాచిద, నీటిదకాలు, హెజ్జె.
అంగడి. దుకాణము.	అంగాడి, కడై.	అంగడి, సభె, కట్టె.
అంగడివీధి. బజారు, రచ్చ, సభ.	కడైతెరువు.	బజారు.
అంగణము. ప్రాంగణము, ముంగిలి.	ముట్రమ్, వెణ్గారం.	అంగళ, అంగణ.
అంగద. ఆకలి, ఆపద.	పసి, ఆపత్తు, తున్బం.	హసివు, కష్ట.
అంగదము, బాహుపురి,	తోళ్ అణి.	తోళిగె ఆభరణ.
అంగదట్టము. పావడ	పావాడై.	పావడె, లంగ.
అంగన. స్త్రీ, ఆడుదిగ్గజము.	పెణ్, మంగై, ఒరుదిక్కైయిన్ పెణ్యానై.	హెణ్ణు, స్త్రీ, దిగ్గజ.
అంగన్యాసము. హృదయమందలి భాగములను మంత్ర పూర్వకముగా తాకుట.	అంగనియాసమ్, ఇరుదయం ముదలియ ఉరుప్పుగళై మందిరత్తోడు కైయాల్ తొడుదల్.	అంగన్యాస, (మంత్రశాస్త్రద మాతు).
అంగప్రదక్షిణము. గుడిలోపెట్టు ప్రదక్షిణపు పొర్లు దండము.	అంగప్పిరదక్షిణమ్. దేహత్తాల్ పురండు వలమాగ వరువదు.	ప్రదక్షిణమాడు. (తన్న సుత్తుతానే) గుడినెలద మేలె హొరళాడు.
అంగబిల్ల.	అరశయిలై బిల్లై.	మానదబిల్లె.
అంగమచ్చము. గుఱుతు, జాడ.	కుఱి, ఉడలిల్ మచ్చం.	గురుతు, హాది, పత్తె.
అంగమర్దుడు. కాళ్లు చేతులు పిసుకువాఁడు.	కాల్కైగళై పిడిప్పోన్.	కైకాలిన మాలిశ్ గార, ఒత్తడ హాకువను.
అంగము. అందము, విధము, అవయవము. దేహము, ఒకదేశము, భాగము.	అంగం, అవయవమ్, ఉడల్ అడైయాళమ్, ఒరునాడు, పిరివు, కట్టిల్.	శింగార, చెలువె, అంగరాజ్య, విభాగ శరీర, కైకాలు.
అంగమొల. దిసమొల, గుడ్డలేని దశ.	అమణం, అమ్మణం.	నగ్న, బత్తలు, దిగంబర.
అంగమొలవేల్పు. శివుడు దిగంబరుడు, బుద్ధుడు.	అంగణన్, పరమశివన్, బుద్ధన్.	శివను, (ఈశ్వర) బుద్ధ (విష్ణువు.)
అంగరంగవైభవములు. అభ్యంతర, బాహ్య (సమస్త) వైభవములు.	అంగరంగవైబవమ్, ఎల్లా వైబవమ్గళుం.	సకలవిధవాదవైభవ, అంగరంగవైభవ.

తెలుఁగు	తమిళము	కన్నడము
అంగరక్ష. దేహరక్షణ, కవచము.	ఉడల్ పాదుకాప్పు, కవచం మెయ్ కాప్పు.	అంగరక్షె, కవచ, జగర, జోడు.
అంగరక్షకులు. శరీరరక్షకులు.	మెయికాప్పాళర్ గళ్.	అంగరక్షకరు.
అంగరాగము. శరీరమునకు గంధాదుల పూత, విలేపనము.	ఉడంబిర్కు తడవుమ్ చందనం ముదలియవైగళిన్ పూచ్చు.	అంగరాగన విలేపన, ఉద్వర్త, తీవి పూసువదు; విలేపన.
అంగరుహము. వెండ్రుక.	మయిర్.	రోమ.
అంగవస్త్రము. పైపంచె, ఉత్తరీయము.	అంగవస్తిరం, మేల్ వేష్టి, తుండు.	అంగవస్త్ర, అంగోస్త్ర, ఉత్తరీయ.
అంగలార్పు. దుఃఖము, గట్టిగా ఏడ్చుట.	వరుత్తం, శోకత్తినాల్ శత్తంపోట్టు అళువదు.	అంగలాచిను, అంగలాపు.
అంగలించు. ఉత్సహించు, అతిక్రమించు.	ఊక్కువిత్తల్.	అతిక్రమిసు, సేరు.
అంగహారము. నాట్యమందు అవయవముల కదలిక.	నాట్టియత్తిల్ అవయవంగళిన్ అశైవు.	నాట్యదల్లి, ఒందుతరద కోణత.
అంగహీనుఁడు,కుంటి,గ్రుడ్డి, కాలుచేయి లేనివాడు.	అంగమిల్లాదాన్, నొండి, కురుడన్, ముడవన్.	అంగవిల్లదవ, కురుడు, కుంటి.
అంగారకము. అంగారము, నిప్పు, బొగ్గు.	అంగారగన్, నెరుప్పు, కరి.	బెంకి, అంగార, ఇద్దలు, ఇంగళ.
అంగారకవారము. మంగళవారము.	సెవ్వాయ్ కిళమై.	మంగళవార.
అంగారకుఁడు. ఒక గ్రహము, కుజుడు.	శెవ్వాయ్ గిరగమ్, కుజన్.	ఒందు గ్రహ, కుజగ్రహ.
అంగారము. నిప్పు, బొగ్గు.	నెరుప్పు, కరి.	బెంకి, ఇద్దలు, ఇంగళ.
అంగి. చొక్కాయ, అంగములుకలది, ముఖ్యమైనది, ప్రధానము.	అంగి, శట్టై, అగ్గిని, నెరుప్పు, తీ.	అంగి, అంగవుళ్ళదు, ముఖ్యవాదదు.
అంగిక. చిన్న చొక్కాయ, రవిక.	రవిక్కై, చిఱుచొక్కాయి.	చిక్క అంగి, జాకెట్టు.
అంగిలి. లోపలికుత్తుక, కొండనాలుక పైభాగము, చిరునాలుక.	ఉళ్ తొండై, ఉళ్ నాక్కు.	కంఠదొళగె ఇరువ నాలగె.
అంగీ. పొడుగుచొక్కాయ.	కై నీండచొక్కాయి.	ఉద్దవాద అంగి, నిగళవాదకవచ.
అంగీకారము. సమ్మతము, ఒప్పుదల.	అంగీకరిత్తల్, ఏట్రుక్కొళ్ళుదల్, సమ్మదం.	ఒప్పిగె, సమ్మతి, అంగీకార.
అంగీకార్యము. ఒప్పుకొనదగినది.	ఏట్రుక్కొళ్ళత్తక్కదు.	అంగీకరణ యోగ్య.
అంగీకృతము. సమ్మతింపఁబడినది.	అంగీకరిక్కప్పట్టదు, ఒత్తుకొళ్ళప్పట్టదు.	ఒప్పిద మాతు.
అంగుటము. బొటనవ్రేలు, అంగుష్ఠము.	కట్టైవిరల్.	హెబెట్టు హెబ్బెరళు, అంగుష్ఠ.
అంగుళము. అంగుళి వ్రేలు బొటనవ్రేలు.	అంగులము, మోదిరమ్, ఒరుఅళవు, ఓర్	బెరళు, బెరళిన అగల దష్టు అళతె.

తెలుంగు	తమిళము	కన్నడము
కొలత, ఒక అడుగులో పండ్రెండవ భాగము.	అడియిల్ పన్నిరండాం పగుది.	అంగుల ఒందుపాదదల్లి హన్నెరడ నెయభాగ.
అంగుళిత్రము. కత్రపు వాని వేలి తొడుగు.	అంగుష్టాన్, తైయల్ కారన్ విరలిల్ అణియుమ్ కూడు.	బెరళను కాయువ లోహద – అథవా చర్మదమరె.
అంగుళిముద్ర. ముద్దుటుంగరము.	మోదిరముద్దిరై,	అంగుళి ముద్రె, ముద్రాంగులీయక,
అంగుళీయకము. ఉంగరము.	మోదిరం.	అంగులీయక, ఉంగుర, ఉంగర, ఉంగ్ర.
అంగుష్ఠము. బొటనవేలు, ఉంగుటము.	అంగుట్టం, పెరువిరల్.	అంగుట, ఉంగుట, హెబ్బెరళు.
అంగూరు. ఒకరకపు ద్రాక్ష.	ఒరువగై దిరాక్షైపళం.	ద్రాక్షె, అంగూరు.
అంఘ్రి. పాదము.	అడి, కాల్, పాదం.	అడి, కాలు, పాద.
అంచన. కొలత వేయుట.	అళవుపోడుదల్, ఎడైపోడుదల్.	అళతె, అందాజు.
అంచ(చె). అంచియ ప్రయాణములో నిలుచుచోటు,దూరమునకు అందించుటకు కరుగుతీయుట, ఒకరికొకరు అందించుటపా.	పిరయాణత్తిల్ తంగుదల్, తపాల్ బట్టువాడా శెయ్యవేండి ఓడుం తబాల్ కారర్ గళ్, ఒరువరుక్కొరువర్ మాత్తిక్కొళ్ళువదు, అంజల్.	ముక్కామ మజలు, మజలిపటప్పె.
అంచె, హంస. (అంచయాన, హంసవలె నడచు స్త్రీ).	అన్నం,(అన్నంపోల్ నడక్కుం పెణ్). (అన్ననడై).	అంచె, హంసె (హంసయానె,)
అంచలము. కొంగు.	ముందాణి.	సెఱగు.
అంచితము. తగినది, పూజింపఁబడినది.	తగున్దదు, యోగ్యమానదు పూజైక్కు తియమలర్.	పూజిసల్పట్ట, స్పష్ట, విశద.
అంచు. (అనుచు), చెప్పుచు, పంపుచు, పంపించు, తుద, బండికంటియాకు చివరిభాగము.	ఎన్రు,చొల్లిక్కొండు, అనుప్పిక్కొండు, అనుప్పు, కడైశి,-	పేళుత్త, కళుహిస్సు, కడ, అంచు, చక్రదకీలినకడె. హంచు.
అంజ. అడుగు.	అడి.	హెజ్జె.
అంజ. భయము.	అచ్చం.	భయ.
అంజక. భయపడక.	అంజేల్, బయమ్ ఇల్లాద.	భయవిల్లద.
అంజకాడు. అంజనము వేయు మాంత్రికుడు.	అంజనంపోడుం మాంద్రికన్.	అంజనహాకువ మాంత్రిక.
అంజనము. కాటుక, ఒక దిగ్గజము.	(కణ్ణిన్)మై, ఒరుదిశైయిన్ యానై.	అంజన, కాడిగె, ఒందుదిగ్గజ.
అంజనము వేయుట. వ్రేలిగోరుకు కాటుక పూసి దొంగతనము తెలిసికొనుట.	అంజనం పోడుదల్, నగత్తిరుక్కు మైపూసి తిరుడు కండుపిడిత్తల్.	నిధి కళ్ళ తనగళ తత్తెమాడువుదక్కె ఉగిరిగె కప్పు ఇట్టు నోడువిక్రియె.
అంజలి. చేమోడ్పు, దోసిలి (గీతాంజలి. పుష్పాంజలి ఇత్యాది), నమస్కారము.	అంజలి, వణక్కం, కైకూప్పుదల్.	అంజలి, కైముగియువుదు, నమస్కార.

తెలుగు	తమిళము	కన్నడము
అంజిక. భయము, చూ. అఁజు.	అంజు, బయప్పడుదల్.	అంజికె, భయ, అంజి.
అంట. అనుట, అంటుట, కట్టుడు అక.	ఎన్ను, తోడుదల్, తైయల్ ఇలై.	అన్నువుదు, హచ్చు, ఊటదఎలె, ప్రతాళి.
అంటగట్టు. చేర్చికట్టు, బిగించు, ఆపాదించు.	ఇరుక్కిక్కట్టు ఇళుత్తుక్కట్టు.	జోడిసికట్టు బిగిసు, నిందెహాకు.
అంటబట్టు. గట్టిగా చేర్చిపట్టు, వదలకచేయు.	విడాముయర్చియుడన్ శెయ్వదు.	బిగియాగి కట్టు.
అంటలు గట్టి. గుంపులు గూడి.	గుంబల్ గూడి.	గుంపుగూడి.
అంటసిల్లు. దగ్గరచేరు,	శేరు, ఒన్రుగూడు.	సేరు.
అంటి. అరటి, అనటి, అంటిచెట్టు అంటాకు.	వాళై. వాళైమరం, వాళైయిలై.	బాళెవగిడ, బాళెఎలె.
అంటించు. అతికించు, చేర్చు. (తేలు కుట్టుట)	ఒట్టు, ఒన్రుశేరు, (శేర్కై) జోడనై శెయి, (తేళ్ కగైరా) కుట్టు, కడి.	సేరిసు, జోడిసు, అంటుహాకు, కడి, చుచ్చు, తేళుకడియు.
అంటు. చెట్లను అంటు త్రొక్కుట, తాకు, చేర్చు, స్నేహము, బంధుత్వము ముట్టు, తాకు, మైల, ఆశౌచము, (అంటరానితనము.)	ఒట్టుదల్, తొడు, నట్టు, తీట్టు, తీండామై.	ముట్టు (బహిష్టు), కసికట్టువుదు, సేరిసు, గెళెతన, మైలిగె, ఆశౌచ, అంటిక్కు, అస్పృశ్యతె.
అంటుకత్తె. ఉంపుడు గత్తె, ప్రియురాలు.	కాదలి, విలైమాదు, వేశియై.	ఒడతి, కాంతె, (వారకాంతె.)
అంటుకాడు. భర్తకాని ప్రియుఁడు.	ఆశై నాయగన్.	మిండ, జారపతి.
అంటుకొను. నిప్పురగులు కొను, పట్టుకొను,	నెరుప్పు పట్రిక్కొళ్ళుదల్, పిడిత్తుక్కొళ్.	సీయు, కెండ, ఆగువుదు.
అంటుగట్టుట. చెట్లను అంటుత్రొక్కించుట.	చెడిగళై పదివువైక్కుదల్, పదివు.	కలమ మాడువ, రెంబె, అంటు, హూతు సస్య వృద్ధిమాడు, అంటిక్కు.
అంటుజోడు. చెవిపోగులు, కర్ణాభరణము.	కాదణి.	మురువు, కర్ణకుండల.
అంటుతాయి. సూదంటుతాయి, అయస్కాంతము.	కాంతం, అయస్కాందమ్.	అయస్కాంత, సూజిగల్లు.
అంటువ్యాధి.	తొట్రునోయ్.	అంటురోగ.
అంటుసొంటు. అపవిత్రమగు.	తూయ్మై అట్ర.	సోంకిన, అపవిత్రవాదదు.
అంట్రింత. వస్త్రమువలె తగులగానే పట్టుకొను గడ్డి, అంటి యుండుట, తగులాటము (అంటిస్స.)	తుణియై పిడిత్తుక్కొళ్ళు శిరు పిల్ కదిర్, విడాపిడిత్తల్; శెంగై.	బట్టెగళన్ను గట్టియాగి హిడిదుకొళ్ళువ హుల్లు, జగళ.

అంట్లమైనము.	ఒట్టుమైనం, పిషిణ్.	బంకె, అంటు.
అంట్లు. భోజన పదార్థములు వండిన పాత్రలు	పత్తు, శమయల్ శెయిద పాత్తిరంగళ్.	ముసురు.
అండ. సమీపము, దగ్గఱ, ఆశ్రయము.	అండై, కిట్ట, అరుగామై, శమీపం.	హత్తిర, ఆశ్రయ.
అండకోశము. వృషణము, ముష్కము, పుష్పములోని స్త్రీలింగ భాగము.	విదై, ముట్టైవడివమాన అండం.	బీజకోశ, తరడుబీజ.
అండగొట్టు. ఆలస్యముచేయు.	తామదంసెయ్.	విళంబమాడు, కాలహరణమాడు.
అండగొను. ఆశ్రయించు, ఆలస్యముచేయి.	ఆశరయిప్పదు, తామదంశెయ్, ఆదరవై అడయుదల్.	ఆశ్రయిను అడచణెమాడు.
అండగోడ. అడ్డుగోడ, గోడకు బలముగా కట్టినగోడ.	ఒట్టుచ్చువర్.	పోటిగోడ, అండెగోడ.
అండగోళము. అండకణము.	ఉలగం, బీజం.	బీజకణ.
అండజము. కస్తూరి, చేప, పాము మొ. (గ్రుడ్డునుండి పుట్టినది.)	కస్తూరి, మీన్, పాంబుముదలియవై, ముట్టయిలిరుందు వెళివందనవై.	అండజ, మీను, కస్తూరి, హావు.
అండము. గ్రుడ్డు, వృషణము, ప్రపంచము.	ముట్టై, బీజం, ఆగాయం ఉలగం.	తత్తి, వృషణ ప్రపంచ.
అండర్ గ్రాడ్యుయేటు. (బి. ఏ. పట్టభద్రుడు కాబోవువాడు.	పట్టంవాంగువదర్కుమున్ మాణవన్.	పట్టభద్ర నాగువవను.
అండర్ సెక్రటరీ. ఉపకార్యదర్శి.	ఉదవి సెయలాళర్.	ఉపకార్యదర్శి.
అండా. రూ. అండి, అండీ, హాండి, నీళ్లు కాచుపెద్ద పాత్ర, వెడల్పునోరు గల పెద్దపాత్ర.	అణ్డా, పెరియపాత్తిరం, కడాయి, వాయి అగండ పెరియపాత్తిరం.	అండె, హండె, కడాయ.
అండాశయము. స్త్రీబీజ కోశము.	ముట్టెయిల్ జ(శ)నిక్కుం ఉయిర్గళ్, యోని.	హెణ్ణిన బీజకోశ.
అండియ. చిమ్మనగ్రోవి, అండె.	తణ్ణీర్ తెళిక్కుం సిండకుళా.	కొళలు.
అండియము. రూ. అండె. అండెము. ఎద్దు లోనగునవి మోయు భారములో నొకభాగము.	సుమై, ఎరుదు మాడుగళ్ శుమక్కుం పండంగళిల్ ఒరు పగుది.	ఎత్తు, కదురె, కత్తె మొంతాద జంతుగళ మేలేరుహోరిద భారద విభాగ, అండిగె.
అండోత్పత్తి.	అండత్తిన్ పిరప్పు.	అండోత్పత్తి.
అంద్రు. అందురు, చెప్పుదురు.	ఎన్బార్, కూఱువర్.	హేళువరు, అన్నువరు.
అండౌఘము. అండ (గ్రుడ్ల) సముదాయము.	ముట్టైగళిన్ సేగరిప్పు.	మొట్టెగళగుంపు, తత్తిగళగుంపు.

తెలుఁగు	తమిళము	కన్నడము
అంతర్ధ, అంతర్ధి, మఱుగు.	మఱైదల్, మఱై వాగువదు.	గుట్టు, మఱెయాగు,
అంతర్ధానము. కనబడక పోవుట, మఱుగు అగుట.	మఱైందుపోదల్.	అదృశ్యవాగువుదు.
అంతస్సన్నిధి. మనస్సులో భగవంతుఁడున్నట్లు భావించుట.	మనదిల్ కళవుల్ ఇరుప్పదు పోల్ బావనై శెయిదల్.	అంతఃసాక్షాత్కార వాగువుదు.
అంతర్భూతము. లోపల నడగినది.	ఉళ్ళేయే అడంగి ఇరుప్పదు.	ఒళగినదు, అంతర్భూత.
అంతర్యాగము. మానసపూజ.	ఆన్మికపూజై.	మానసపూజె.
అంతర్యామి. లోపలనుండునట్టిది, పరమాత్మ, జీవాత్మ.	ఉళ్ళిరుక్కుమ్ జీవాత్మై, ఎంగుంఉళ్ళవర్.	అంతర్యామి, జీవన, ఒళగిన [illegible]
అంతర్యుద్ధము. అంతః కలహము. ఒక దేశస్థులు పరస్పరము పోరాడుట.	ఉళ్నాట్టుప్పోర్, కలగం.	తమ్మొళగిన యుద్ధ.
అంతర్వత్ని. గర్భవతి.	కరువుట్రవళ్, గరుప్పవతి.	బసురళ్ళవళు, గర్భిణి.
అంతర్వాణి. శాస్త్రముల నెఱిగినవాఁడు, విద్వాంసుఁడు.	శాస్త్రం అరిందవన్, పులవన్.	శాస్త్ర, విద్వాంస.
అంతర్వాహిని. భూమిలోపల పారెడు నది.	బూమిక్కుళ్ ఓడుం నది.	భూమియొళగె హరియువ నది.
అంతర్వృద్ధి. శరీరము లోపల పైకి కనబడని పెరుగుదల.	ఉడలుక్కుళ్ వళర్చ్చి.	శరీరద ఒళగె వృద్ధి.
అంతర్హితము. కనబడకపోయినది. అంతర్ధానమైనది.	మఱైందుపోనదు.	అదృశ్యవాదదు.
అంతశయ్య. చావు, శ్మశానము, భూశయ్య.	సావు, శ్మశానం, భూశయ్యై, సుడుగాడు, మయానం, కల్లఱై.	సావు, శ్మశాన, భూశయ్య, సుడుగాడు.
అంతలంతలు. అంతలేని.	అవ్వవ్వళవు.	అష్టు అష్టువడిగె.
అంతశ్ఛిద్రము. లోపలికలత.	ఉళ్పత్తై.	ఒళగిన (కాణద) తప్పు.
అంతశ్శూన్యము. లోపలడొల్లగానుండునట్టిది.	ఉళ్కొట్టిడం.	ఒళగె డొల్లాగిరువదు.
అంతస్తు. మిద్దె, పెద్దకట్టడములలోని పైపై మేడలు, కక్ష్య, మఱుగుచోటు, పరువు, తారతమ్యము. పదవి.	అంతస్తు, మాడి, మేల్ మాడి, వేట్రుమై, మరియాదై, వ్యత్యాసం, పదవి.	మహిగె, అంతస్తుగళు, [illegible] హెచ్చు కడిమె, [illegible]
అంతా. అంతయు, అఖిలము, యావత్తు, బొత్తిగా.	ఎల్లాం, పూరా.	యావత్తూ, ఎల్లవు.
అంతిక. ప్రాయ్య.	ఆడుప్పు.	ఒలె, అందిక.

తెలుఁగు	తమిళము	కన్నడము
అంతికము. సమీపము, అంత్యంతికము, చాలదగ్గరిది.	అరుగామై, అణుగల్, మిగవుమ్ సమీపం, నెరింగియదు.	హత్తిరదదు, అవధి, కడి, బహళహత్తిరదదు, సమీపవాగు.
అంతికలు. అంతికెలు, కసవు తడికెలు దాపలు.	వైక్కోల్, దట్టి.	కస, తడికె, చాపె.
అంతిపురము. చూ. అంతఃపురము.	అరణ్మనై.	అరమనె.
అంతిమము. కడపటిది, చివరిది, సమీపించినది.	కడైసి, ముడివు నేరం.	కట్టకడెయల్లిరువుదు, అంత్యదదు, సమీపదల్లిరువుదు.
అంతియ. (అంతే). అంతె మాత్రము.	అవ్వళవే.	అష్టే.
అంతు. లెక్కలలోచివర, కూడిక మొత్తము, అంతకము, ప్రారంభము, రహస్యము. (చూ. అంతుచిక్కలేదు, అంతుతేలలేదు).	మొత్తం, మొదల్, ఆరంబం, రగసియం, మూలం.	ఒట్టు, అంతు, ఆరంభ, కొనెయ, బేరిజు, రహస్య.
అంతేవాసి. శిష్యుఁడు, సమీపస్థుఁడు, మాలవాడు.	సీడన్, అరుగిల్ ఇరుప్పవన్, పఱైయన్.	శిష్య, సమీపదవను, నామశూద్ర.
అంత్యజుఁడు. చండాలుఁడు కడపటి జాతివాఁడు.	కీళ్ జాదియినన్.	చండాలను, చండాల, కొనెయ కులస్తను.
అంత్యము. కడపటిది, అధమము.	కడైసియదు.	కట్టకడె ఇరువుదు, అంత్య, అధమ.
అంత్రము. (రూ. ఆంత్రము) ప్రేగు.	కుడర్, కుడల్ (అందిరికం.)	ఆంత్ర, కరుళు.
అంద. (అందే) అక్కడనే.	అంగేయే.	అల్లియే.
అందకత్తె. (అందకత్తియ) అందగత్తె. సౌందర్యవతి, రూపసి, చక్కనిది.	అళగి, నల్లఅళగియ ఉరువముళ్లవళ్. నల్లదు.	అందగార్తి, చెలువాదవళు.
అందంద. అక్కడక్కడ, మఱి.	అంగాంగే.	అల్లల్లి, కళిగెకళిగె.
అందగించు. రమ్యమగు. చక్కగానుండు.	అళగాగ ఇరుప్పదు.	రమ్యవాగు, సొగసాగు.
అందజేయు. చేరునట్లుచేయు.	శేరుబండి శెయ్యల్.	సేరిసు, అందిసు.
అందదుకు. మిక్కిలి అతుకులు కలది, చేరికలేనిది. పూర్తికానిది.	నిఱైయ ఒట్టుగళ్ ఉళ్లదు, కలప్పడమట్రదు, నిఱైవుకాణాదదు.	తుంబా అదుక ఇరువుదు, సేరద ఇరువుదు, అసంపూర్ణవాదదు.
అందనుక. అంత దనుక, అందాక, అంతవఱకు.	అదువరై.	అష్టుదనక.
అందపడు. రమ్యమగు.	అళగా ఇరుప్పదు,	అందవాగు.
అందచందములు, సౌందర్యము, ఉండు విధము.	సుందరమాగ ఇరుత్తల్, ఇరుక్కుం విదం, అళగు, అళగుం బావనయుం.	సుందరవాగి ఇరువదు, సౌందర్యవూ స్వభావవూ.

తెలుఁగు	తమిళము	కన్నడము
అందము. సౌందర్యము, సొగసు, విధము.	అళగు, వణ్ణం, ఎళిల్.	సొగసు, చెలువు, బగె, అంద.
అందఱు. అఁదొఱు, ఎల్లవారు.	ఎల్లోరుం.	ఎల్లరు.
అందలము. ఆందోళిక, పల్లకి.	పల్లక్కు.	అందళ, మేనా.
అందలి. అచ్చటనుండు నట్టి.	అంగేయిరుక్కుం, అంగుళ్ల. (అంగేఉళ్ల)	అల్లిరువ.
అందవికారము. అందహీనము, కురూపము.	విగారం, అళగిల్లామై.	దురుళతన, కురూప, అందగాడి.
అందాక. అంతవఱకు.	అదువఱైయిల్.	అష్టుదనక.
అందిక. సమీపము.	సమీపత్తిల్.	సమీప.
అందికొను. అందుకొనుట.	ఎట్టిక్కొళ్, పిడిత్తుక్కొళ్.	హిడిక్కొళ్, సేరు, అందు.
అందికోలు. చేరువ, అందుకొనుట.	కిట్టత్తిల్, అరుగిల్, పిడత్తుక్కొళ్.	సేరు - సమీప.
అందిపొందినవాఁడు. దూరపు చుట్టము.	దూరత్తు ఉఱవినన్.	దూరదబంధు.
అందియ. (అందె) ఆడువాండ్రు కాళ్లకు ధరించెడు నగ.	సిలంబు, కాలణి.	అందుగె, కాలుబళె, కాలుంగుర.
అందు. దానిలో, అచోట, గ్రహించు, పొందు.	అదనుళ్, అఱైందు ఎడుత్తుక్కొళ్.	ఆనెయకారిగె, బంధన, ఒందువృక్ష విశేష.
అందుకొను. కైకొను, చేయిచాచి పుచ్చుకొను.	వాంగిక్కొళ్, ఎడుత్తుక్కొళ్, కైనీట్టి వాంగుదల్.	కై చాచి స్వీకరిసు.
అందుకోలు. అందుకొనుట అతిసమీపము, అందుపాటు.	పిడిత్తుక్కొళ్లు, మిగఅరుగిల్, కైనీట్టి ఎడుక్కుం అదిల్.	సేరువుదు, అత్యంత సమీపవాద, సేర తక్కదు.
అందుగు. చిల్లచెట్టు (రూ. అందువు).	ఒరువిదమానమరం.	నిర్మలిగిడ.
అందుబడి. ప్రాప్తము, సమీపము.	సమీబమ్, ఏట్రబడి, ఒదవు.	ప్రాప్త, సమీప.
అందుబాటు. ఉపయోగపడు.	ఎట్టినమాదిరి, కిడైక్కుంబడి.	ప్రాప్త.
అందులకు. దానికి, ఆచోటికి, ఆపనికి.	అదర్కు.	అదక్కె, అదక్కోసర, ఆకెలసక్కె.
అందె. అందియ.	సిలంబు.	నూపుర, మంజీర.
అందెబందెలు. చిక్కులు.	తడైగళ్.	తడైగళు, తొందరె, కష్టగళు.
అంధకము. గ్రుడ్డి, ఆయుధము.	కురుడు, ఒరు ఆయుదం.	కురుడు, ఒందు ఆయుధ.
అంధకారము. చీకటి, ఇరులు.	ఇరుళ్, కరుప్పునిరమ్.	కత్తలె, ఇరుళు.
అంధకుడు. గ్రుడ్డివాడు, ఒక రాక్షసుడు.	కురుడన్, ఒరు అరక్కన్.	కురుడ, అంధకాసుర.
అంధకురాలు. గ్రుడ్డిది.	కురుడి.	కురుడి.
అంధకూపము. పాడునూయి.	పాళుంగిణర్.	హాళుభావి.

తెలుఁగు	తమిళము	కన్నడము
అంధతమసము. గాఢాంధకారము, కటికి చీకటి.	కారిరుళ్.	గాఢాంధకార.
అంధము. చీకటి, గ్రుడ్డిది, (అంధిక.)	ఇరుళ్, కురుడి.	కత్తలె, కురుడి.
అంధస్సు, అన్నము.	కాదం, వ్యంజనం.	అన్న, కూళు.
అంధిక. (చూ. పై.)	కురుడి.	కురుడి.
అంధుఁడు. (చూ. అంధకుఁడు.)	అంగదన్, కురుడన్.	అంధ.
అంధువు. నూయి.	కిణఱు.	భావి.
అంధ్రము. తెలుగు (ఆంధ్ర) దేశము.	తెలుంగు, తెలుంగు నాఁడు.	తెలుగునాడు.
అంధ్రుడు. కిరాతుడు.	కిరాతకన్.	కిరాత, బేటెగార.
అంప. బాణము.	అంబు.	బాణ, అంబు.
అంపకట్టె. బాణము.	అంబిఱ్ కోల్.	బాణ, అంబినకోలు.
అంపకము. / అంపకములు } అంపుట. బంధు మర్యాదలతో పంపుట. సెలవొసంగుట, ప్రేషణము.	ఎఱుచ్చి, ఉత్తరవు.	హీసు, రజెకొడు, ఒప్పిసు.
అంపకాడు. విలుకాడు, గుఱితప్పనివాడు.	విల్లుక్కారన్ - అంబు ఎయ్‌వదిల్ గుఱితవరాదవన్.	బిల్లుగార, గురితప్పదవను, ధనుర్భాణి.
అంపకోల. బాణము.	అంబు.	బాణ, అంబు,
అంపగరి(టి). బాణమునకు గట్టిన యీకలు.	బాణంగళుక్కు కట్టియ ఇరగుగళ్.	బాణదగరి, అంబుగరి.
అంపఱ. బాణసమూహము.	బాణంగళిన్ కొత్తం.	బాణ సమూహ.
అంపఱచిచ్చు. బాణాగ్ని.	బాణత్తిఱ్ నెరుప్పు.	బాణద ఉరి.
అంపాచారము. జలప్రవాహము.	తణ్ణీర్ వెళ్ళం	జలప్రవాహ, హొనలు.
అంపించు. పంపించు, అంపు.	అనుప్పు, పోగఉత్తరవుకొడు.	కళుహిసు, అంపక.
అంపియ. (అంపె) చింపిగుడ్డ.	కిళిందతుణి.	చింది (బట్టె.)
అంపు. రూ అనుపు, పంపు, పంపించు, ఆజ్ఞాపించు, జాతర.	అనుప్పు, అనుప్పుదల్, ఆజ్ఞెయిడల్ కట్టలై పిరప్పిత్తల్, తిరునాళ్ చెల్వదు.	కళుహిసు, ఆజ్ఞాపిసు, పరసె, జాత్రె.
అంపుదోడు. ప్రయాణికునితోడు.	తోళిపిరయాణిగఱ్, తుణైవరుబవఱ్.	ప్రయాణదగెళెయ, తొడెగె ఇరువను.
అంపె. (చూ. పైన)		
అంబ. అమ్మ, పార్వతి.	అమ్మా, ఉమై.	అవ్వ, అమ్మ, అంబికె.
అంబకము. కన్ను, బాణము, (త్ర్యంబకుడు. ముక్కంటి, శివుడు.)	కణ్, అంబు. ముక్కణ్ణఱ్ (పరమశివన్.)	కణ్ణు, అంబు. (ముక్కణ్ణప్ప.)

తెలుగు	తమిళము	కన్నడము
అంబకళము. (చూ. అంబలి)	కంజి.	అంబలి.
అంబరము. ఆకాశము, వస్త్రము, పరిమళద్రవ్యము.	ఆగాయమ్, తుణి, పరిమగళ దిరవియంగళ్.	ఆకాశ, వస్త్ర, పరిమళ ద్రవ్య.
అంబరు. ఒకవిధ పరిమళ ద్రవ్యము.	అంబర్, వాసనైయుళ్లదు.	ఒందు పరిమళద్రవ్య, అత్తరు.
అంబలము. కలకలధ్వని.	అంబలమ్, ఒన్రుమిల్లామై, శిట్రంబలమ్.	కలకలధ్వని.
అంబలి. ఒకవిధమైన త్రాగు జావ.	కంజి.	అంబలి, అంబకళ.
అంబష్ట. అడవిమొల్ల, పులిచింత.	ఒరువగై శెడి.	పుళ్ళంబలి, అంబటి.
అంబష్ఠుడు. మంగలి.	అంబట్టన్.	అంబట.
అంబస్తు. నిష్కపటి, అమాయికుడు.	కవుడట్రవన్, వెగుళి.	సరళస్వభావదవను, అమాయిక.
అంబారము. ధాన్యరాశి.	అంబారం, దానియంగళిన్ మొత్తం.	కాళిన పప్పె.
అంబారి. ఏనుగుమీది ఆసనము.	యానైమేల్ ఇరుక్కుం ఆసనం.	అంబారి, హౌదా.
అంబారుపిడుజా. పశువుల దేహమునంటుకొని యుండి రక్తము పీల్చెడి పురుగు.	మాట్టిన్ మేలుట్కారుందు రత్తత్తై ఉరియుం ఒరువగై ఈ, ఉణ్ణి.	ఆకళరక్త కుడియువసిహుళ, ఉణుగు.
అంబాళము. ఆమ్రాతకము, నల్లమామిడి.	తిత్తెమరం, (అంబల విరుక్కం,)	ఆమ్రాతక, కరిమావినగిడ.
అంబు. బాణము, అమ్ము.	అంబు, బాణం.	బాణ.
అంబుకణము. తుంపుర.	నీర్ తుళి.	సీకర, తుంతురహని.
అంబుజము. తామర, గన్నేరుచెట్టు.	తామరై.	తావరె, గన్నేరదగిడ.
అంబుదము. మేఘము,	మేగం.	మేఘ.
అంబుధి. సముద్రము.	కడల్.	సముద్ర, సంద్ర.
అంబుప్రసాదము. చిల్లగింజ.	తేత్తాంగొట్టై.	
అంబుప్రసాదనము. కంకుడుకాయ.	సోప్పుకాయ్.	అంబుప్రసాద.
అంబుభృత్తు, మేఘము.	మేగం.	మేఘ.
అంబుమర్కటము. ఒడక మొసలి.	ఒరువగై తణ్ణీర్ ముదలై.	నుగిన మొసళె.
అంబురాశి. సముద్రము.	కడల్.	సముద్ర.
అంబులపొది. తూణీరము.	తూణీరమ్.	తూణీరకె, బాణదబత్తళికె.
అంబువాహిని, నీళ్లు పోవుతూము, దోనె.	దోని, తణ్ణీర్ వడియుం కుళా.	జలదారి, తూము, దోనె,
అంబువు. ఉదకము.	తణ్ణీర్.	నీరు.
అంబుస్ఫోటము. నీటిబుగ్గ.	తణ్ణీర్ ఊత్తు.	నీరుబుగ్గె, బొబ్బళె.
అంబూకృతము. తుంపర గలది.	తణ్ణీర్ తొళైగళ్ ఉళ్లదు.	తుంతురెవుళ్ళ.
అంబే. (సం. అంభ) ఆవుల దూడల కూత.	మాట్టిన్ కూవల్.	అంబా ఎన్ను.

తెలుఁగు	తమిళము	కన్నడము
అంబేధ. దిట్టతనము లేని వాఁడు. మెత్తని వాఁడు, అప్రయోజకుఁడు.	కైయా లాగాదవన్, మగవుం నల్లవన్, ఉపయోగమట్రవన్.	అప్రయోజక, గట్టిగారనాగదే ఇరువను.
అంభస్సు. నీరు.	తణ్ణీర్.	నీరు.
అంభారావము. ఆబోతుయొక్క అఱుపు.	కడామాట్టిన్ కూవల్.	గూళియ కూగురంకె.
అంభోజము. కమలము.	తామరైమలర్.	కమలె.
అంభోజిని. తామరతీగ, తామరకొలను, పద్మసమూహము.	తామరైకొడి, తామరైక్కుళం.	తామరబళ్ళి, పద్మసరోవర.
అంభోదము. మేఘము.	మేగం.	మేఘ.
అంభోధి. (అంభోనిధి, అంభోరాశి) సముద్రము.	శముద్దిరం.	సముద్ర.
అంభోరుహము. పద్మము.	పద్మం.	తావరె.
అంశ. డిగ్రీ, కోణము యొక్క పరిమాణము, పాలు, వంతు, విషయము.	అశం (డిగ్రీ) కోణం, బాగం.	కోణ, డిగ్రీ, భాగ, విషయ, పాలు,
అంశభాగము. అదృష్టము.	అదృష్టం.	అదృష్ట, విధి.
అంశకుఁడు. పాలికాపు.	పంగుకొళ్లుం ఊళవన్.	పాలిగెమాడువ రైత, జీతద ఆళు,
అంశపురుషుడు. అదృష్టవంతుఁడు.	అదృష్టవాన్, భాగ్యవాన్.	అదృష్టవంత.
అంశము. చూ. అంశ.	అంశం, బాగం	అంశ, భాగ,
అంశయిత. భాగించువాఁడు.	పంగుపోడుపవన్.	భాగమాడువను, భాగఇట్టుకొడువను.
అంశుకము. ఉత్తరీయము, వస్త్రము, సన్నవస్త్రము.	మేల్ తుండు, మెల్లియతుణి.	ఉత్తరీయ, సణ్ణబట్టె.
అంశుమంతుఁడు. సూర్యుఁడు, ధనవంతుఁడు.	సూరియన్, పణక్కారన్.	సూర్య, శ్రీమంత.
అంశుమతి. ముయ్యాకుపొన్న.	మూన్రుఇలైయుడైయ పొన్నమరం.	మూరాకుపొన్న.
అంశుమత్ఫలము. అరటి చెట్టు.	వాళైమరం.	బాళెగిడ.
అంశుమాలి. సూర్యుఁడు.	సూరియన్.	సూర్య.
అంశువు. కాంతి, కిరణము.	కిరణంగళ్, ఒళి.	కాంతి, కిరణ.
అంసకూటము. ఎద్దుమూపురము.	ఎరుదిన్ మూపురం.	ఎత్తినడుబ్బ, మూపుర.
అంసము. మూపు, భుజశిరము.	ఎరుదిన్ కళుత్తిన్ మేల్ పురం,	ఎత్తదభుజ, భుజద శిఖర.
అంసలుఁడు. బలిసినవాఁడు. మంచిమూపుగలవాఁడు, బలవంతుఁడు.	కొళుత్తవన్, బలవాన్.	ఒళ్లెయ ఎత్తాదభుజగళుళ్లవను బలవంత.
అంహతి. ఈవి, తెగులు, విడుపురోగము.	దానమ్ తరుమ్గుణం, నోయ్.	దాన, త్యాగ, వ్యాధి,

తెలుఁగు	తమిళము	కన్నడము
అకుతోభయుఁడు. దేనికి భయపడని వాఁడు.	ఎదర్కుం భయప్పడాదవన్.	ఎల్లాదరూ బయబీళదవను, నిర్భీక.
అకుపారము. సముద్రము.	సముత్తిరమ్.	సముద్ర.
అకృతకము. స్వభావసిద్ధమైనది.	ఇయఱ్కై.	అకృతక.
అకృతజ్ఞత. మేలుమఱచుట.	శెయ్‌వన్రిమఱప్పదు.	కృతఘ్నతె.
అకృష్ణకర్ముఁడు. సత్ప్రవర్తనము గల వాఁడు.	నల్ల నడవడిక్కైయుళ్లవన్.	నిర్దోషి, సజ్జన.
అకో! సంశయార్థము.	సందేగత్తుక్కురియచ్చొల్.	సంశయార్థక.
అక్క. (చూ. అక) ఔర. (చూ. అమ్మక చెల్ల.)	ఆచ్చరియచ్చొల్.	భలా! హేదే, హహాదో.
అక్కజము. ఆశ్చర్యము.	ఆచ్చరియం.	ఆశ్చర్య.
అక్కజుఁడు. అధికుఁడు.	అదిక్క్యం ఉళ్లవన్.	దొడ్డవను, అధిక్యతె వుళ్లవను.
అక్కజురాలు. అధికురాలు.	అదిక్క్యం ఉళ్ల పెణ్‌మగళ్.	అధిక్యతె ఉళ్లవళు.
అక్కట. చూ. అకట.	అవచ్చొల్.	అయ్యో.
అక్కటిక. అక్కటికము, కనికరము.	దయవు, కనికరం, అన్బు.	కనికర, దయె.
అక్కడ. ఆ+కడ, ఆచోట.	కడై (=చోటు) ఇడమ్, అవ్విడమ్.	అల్లి.
అక్కరము, అక్షరము.	ఎళుత్తు, అళియాదదు.	అక్షర, శాశ్వత.
అక్కఱ. అపేక్ష, ప్రయోజనము, శ్రద్ధ, ఆవశ్యక కార్యము.	అక్కఱై, అవశియం, పిరయోజనం, శ్రద్దై.	అపేక్షే, ప్రయోజన, శ్రద్ధా.
అక్కఱకాఁడు. అక్కఱగలవాఁడు.	అక్కఱైయుండానవన్.	ఆవశ్యకకార్య, అక్కఱై ఉళ్లవను.
అక్కఱపడు. పనివడు.	వేలైకడైయు.	కెలసబిళు (ఇరు).
అక్కఱపాటు. ఆసక్తి.	పట్టు, ఆశై, సంబందం.	అపేక్షె, ఆశె,
అక్కలకర. జ్వరహారియైన మూలిక.	అక్కలకర – తెలుంగుపెయర్ – జ్వరత్తిర్కాగ తరుమ్ ఒరుమరుందు.	జ్వరక్కె ఒందు ఔషధి.
అక్కలవాడ. వంటలక్కలుండు వీథి.	శమయల్ శెయ్యుం పెండిర్‌గళ్ వసిక్కుం తెరువు.	అడిగెయవరు ఇరువబీది.
అక్కలి. అల.	అలై.	అలె.
అక్కలిపడు. దిగ్భ్రమపడు.	బ్రమై, కలక్కం, పైత్తియం.	బెప్పారు.
అక్కళించి. (అక్కళించు) కడుపు వెన్నునకు అంటుకొనునట్లు సగ్గించు.	ఒట్టికొళ్లుదల్.	హొట్టెయన్ను బెన్నిగె అంటిసి తగ్గిసు.
అక్కసము. దయ, సంతాపము.	దయవు, పరిదాపమ్.	కరుణె, సంతాప.
అక్కసి. ఆగ్రహపూరితుఁడు (అక్కసుకాఁడు, కోపి.)	కోబంకొండవన్.	ఆగ్రహ ఉళ్లవను, అక్కసువుళ్లవ.

తెలుఁగు	తమిళము	కన్నడము
అక్కసు. కోపము.	కోవం, ఆగ్రగం.	కోప, ఆగ్రహ.
అక్కి. బిడ్డలకువచ్చు ఒక రకపు గజ్జి.	అక్కికణ్ణు, అక్కిని కరప్పాన్, ఉష్ణం.	మక్కళిగె బరువ గజ్జి.
అక్కిబిక్కిదండ. పిల్లల ఆటలలో నొకటి.	కుళందైగళిన్ విళైయాట్టుగళిల్ ఒన్రు.	ఒందు తరహా ఆట.
అక్కలి. కలత.	కలక్కం.	వ్యాకులతె.
అక్కిలిపడు.	సంకటపడు, కష్టపడు.	సంకటబిళువ.
అక్కు. ఱొమ్ము.	మార్బు.	ఎదె.
అక్కుపక్షి. బుద్ధిహీనుఁడు.	కరుడన్, కురుడన్, ముట్టాళ్.	మూర్ఖ, బుద్ధిల్లదవను.
అక్కుళ్లు. ధాన్యభేదము అట్రగడలు.	అక్కుళ్, కక్కమ్.	అక్కియ దినుసు.
అక్తము. చేరినది, పోయినది స్పష్టమైనది.	అట్చదై, పంగుప్పడాదదు.	సేరిదదు, స్పష్టవాదుదు.
అక్రమము. క్రమముకానిది, నేరము, తప్పు, దుర్మార్గము, అన్యాయము.	అక్కిరమమ్, కొడుమై, తవరు, ఒళుంగిన్మై, అనియాయమ్.	క్రమవిల్లదద్దు, తప్పు, అన్యాయ.
అక్రోధనుఁడు. కోపము లేనివాఁడు.	అక్రోదనన్, కోవమట్రవన్.	కోపవిల్లాదవను.
అక్షతము. దెబ్బతగులనిది, విఱుగనిది, పూర్తివస్తువు.	అక్షతై, విరియాదదు, ముళువానదు.	గాయవిల్లద, మురియదె ఇరువ, పూర్తి వస్తువు.
అక్షతలు. పసుపుకుంకుమ పూసిన విఱుగని బియ్యము (మంగళకరమైన). ఆశీర్వదించుట కుపయోగించునది.	అక్షదై, మంగళకరమాన అరిశి.	మంగళాక్షతె, అక్షతె. ఆశీర్వాద మాడువవరు చల్లువ హారిషిణహచ్చిద అక్కికాళు.
అక్షతశరీరుఁడు. తానుదెబ్బతినక యుద్ధమొనర్చిన వీరుఁడు.	ఒడలిల్ గాయంపడామల్ పోరాడియ వీరన్.	గాయగళ్లు ఇల్లదె పోరిద యుద్ధవీర (బంటు.)
అక్షదర్శకుఁడు. న్యాయవిచారణకర్త.	నియాయ విచారణై శెయ్బవన్.	న్యాయ విచారణె మాడువవను.
అక్షదేవి. జూదమాడువాడు.	శూదాడుగిరవన్.	జూజాటవాడు కితవ.
అక్షద్యూతికము. జూదమునందలి కలహము.	శూదాట్టత్తిల్ శండై.	జూజాటదొళగిన జగళ.
అక్షధూర్తిలము. ఎద్దు.	ఎరుదు.	ఎత్తు.
అక్షధూర్తుఁడు. జూదరి.	శూదాట్టి.	రొక్కదాటగార.
అక్షమాల. జపమాల.	అక్షమాలై, ఉరుద్రాక్షై.	జపమాలె.
అక్షము. పాచిక, బండికన్ను ఇంద్రియము, కన్ను, గణించుటకు వీలైన ఒక పిరరేఖ.	ఉరుత్తిరాక్షై, కణ్, పగడకాయ్, ఒరురేగై.	దాళ, నెత్తపగడె, కణ్ణు, అక్షరేఖె అచ్చు.

అక్షయపాత్ర, భిక్షాపాత్ర, ముష్టి.	పిచ్చై ఎడుప్పదర్కు ఉడైయ ఏనం.	భిక్షాపాత్రె, తిరుపె.
అక్షయము. నాశము కానిది.	అళివు ఇల్లాదదు.	నాశవిల్లదదు.
అక్షరజ్ఞుడు. విద్వాంసుడు.	విద్వాన్.	విద్వాంస.
అక్షరము. అక్కరము, పరబ్రహ్మము. ముక్తి, నాశము లేనిది.	ఎళుత్తు, కడవుళ్, మోక్షం అళివు ఇల్లాదదు.	అక్షర, బరహ, పరమాత్మ, మోక్ష, నాశవిల్లదదు.
అక్షరాభ్యాసము. విద్యాభ్యాసము.	ఎళుత్తుక్కొల్లి తరువదు, విద్యాబియాసం.	విద్యాభ్యాస, అక్షరాభ్యాస.
అక్షరుఁడు. చెడనివాఁడు, విష్ణువు.	కెడాదవన్, పెరుమాళ్.	అక్షర, బ్రహ్మ, మహావిష్ణువు.
అక్షవతి. జూదము.	శూదాట్టం.	జూజాట.
అక్షవాటము. జెట్టీలు. సాధకము చేయుచోటు.	మల్లశాలై.	మల్లశాలె.
అక్షవిద్య. జూదము.	శూదాట్టం.	జూజాటద కలె.
అక్షశౌండుడు. జూదమునందు నేర్పరి.	శూదాట్టత్తిల్ వల్లన్.	జూజాటదల్లి చతుర.
అక్షసరము. జపమాలిక.	జపమాలై.	జపమాలె.
అక్షసూత్రము. జపమాలిక,	జపమాలై.	జపమాలె.
అక్షి. కన్ను.	(అక్కి) కణ్.	కణ్ణు.
అక్షింతలు. అక్షతలు.	అక్షదై, మంగళఅరిశి.	అక్షతె.
అక్షిగతుఁడు. పగఁగొనఁ దగినవాఁడు.	పగైక్కు తగుదియానవన్.	హాగెతీరిసికొళ్ళుదక్కె సరియాదవను.
అక్షిపత్మ. రెప్ప వెండ్రుకలు.	కణ్ ఇమై.	రెప్పెయ రోమగళు, హుబ్బినకూదలు.
అక్షిబము. మునగచెట్టు.	మురుంగై మరమ్.	అక్షీబ, నుగ్గెగిడ.
అక్షీణము. ఎడతెగనిది, తఱుఁగనిది.	కుఱైవిల్లాదదు, ఇళైపిరియాదదు.	క్షీణవాదదు అక్షయ.
అక్షీబము, మునగచెట్టు, పండింప గలుగు ఉప్పు.	మురుంగమరమ్. మరంగళుక్కు ఎరువాగ పోడుం (ఉరం) ఉప్పు.	నుగ్గెమర. సముద్ర ఉప్పు.
అక్షుద్రతరము. చాల పెద్దది.	మిగవుం పెరియదు.	బహళ దొడ్డదు.
అక్షోటము. కొండగోగు.	మలైగళిల్ పైరాగుం 'గోంగూరా'.	మలెయ పల్లె పుంటి గోగిసొప్పు.
అక్షోభము, కలతలేమి, ఏనుఁగునుకట్టు కంబము.	కలక్కం ఇల్లాదదు. యానైయైకట్టుం కంబమ్.	ఆనెయన్ను కట్టువకంభ.
అఖండము. సమస్తము, ఖండము కానిది, అఖండదీపము, నిరంతరము వెలుగుచుండెడి దీపము.	అగండం. అభిన్నం, ఎల్లాం, ఎప్పోళుదుం ఎరియుం దీపం, నందావిళక్కు మణివిళక్కు అణైయాద దీపం.	సంపూర్ణ, అభిన్న, అఖండదీప, నందాదీప, యావల్లూ ఆరద ఇట్టదీప.
అఖండిత. ఖండింపఁబడని, అనశ్వరమైన.	అఖండం, ముళుమై. అళివల్లదు.	వినాశవిల్లద, శాశ్వతవాద.
అఖండుకము. పొట్టిటెంకాయచెట్టు.	కట్టై తెన్నమరం, ఉయరం వళరాద తెన్నైమరం.	కుళ్ళ తెంగిన గిడ.

తెలుఁగు	తమిళము	కన్నడము
అఖర్వము. విస్తారము.	అధికమానదు.	విస్తారవాదదు.
అఖాతము. మనుష్యులచేత త్రవ్వఁబడని కోనేరు మొదలగు నీటిగుంటకి.	అగాధం, ఆళం, బొందు, సీందుం పుణల్, వంచకం.	దైవనిర్మిత, సరోవర, అఖాత.
అఖిలము. సమస్తము.	ముళు, ఎల్లాం, బూమి.	సమస్త.
అఖిలాండము. భూమి.	అగిలాండమ్, ఎల్లాం, బూమి ఆగాయం మట్రుం.	అఖిలాండ.
అగచరము. కోఁతి.	కురంగు.	కోఁతి, మంగ.
అగచాట్లపోఁతు. అనేక ఆపదలను పొందినవాఁడు,	అనేక కష్టంగళై అనుబవిత్తవన్.	బహుకష్టగళు పట్టవను.
అగచాట్లు. ఆపద, కడగండ్లు, తిప్పలు.	ఆబత్తు, కష్టం, తున్బం.	ఆపదె, కష్ట.
అగడిత. కోటచుట్టు త్రవ్వబడిన జలాధారము.	అగళి, కోట్టైయుట్రుం కూళుంద తణ్ణీర్.	అగళ్తె, పరిఖ.
అగడు. నింద, రవ్వ, అపకీర్తి, అల్లరి.	పొల్లాప్పు, నడు, వయిరు, నిందై, కెట్ట ప్పెయర్.	నిందె, రట్టు, అపనిందె.
అగడుపడు. దూఱుపడు.	నిందైపడు.	నిందెపాలాగు.
అగడుపఱచు, నిందించు.	నిందైపడుత్తు, పళిసుమత్తు.	నిందిసు.
అగడ్త. అగడిత, పరిఖ.	అగళి.	అగళ్తె, పరిఖ.
అగణ్యము. ఎంచఁదగనిది. ఎక్కువ.	ఎణ్ణిక్కైక్కు అప్పాల్ పట్టదు.	ఎణ్ణికెయోగ్యతె ఇల్లాదదు.
అగణితము. విస్తారమైనది.	అధికమానదు.	విస్తారవాదుదు
అగత్యము. అవశ్యము, అవశ్యకత.	అగత్యము, అవశియం,అవశరం, ముఖ్యం.	అగత్య.
అగదంకారుడు. వైద్యుఁడు,	వైత్తియన్.	వైద్య.
అగదము. మందు.	మరుందు.	మద్దు, ఔషధి.
అగప. కొంకాయచిప్ప, గరిటె, అబక.	అగప్పై, చట్టువం.	తెంగిన కవటె, కరట. సౌటు.
అగపడు. కనఁబడు, దొరకు, చిక్కు, అధీనమగు,	అహాప్పడు, వళప్పడు, చిక్కికొళ్ళు.	కాణిసు, సిగ్గు అధీనవాగు.
అగపఱచు. చూపించు.	కాన్బిత్తల్.	తోరిసు.
అగపాటు. అగపడుట.	కాణప్పట్టదు.	కాణిసు.
అగమము. కొండ చెట్టు, పాము.	మలై మరం, పాంబు. మలై, మరమ్.	బెట్టదగిడ, హావు.
అగము. కొండ, చెట్టు, పాము.	పాంబు, మలై, మరమ్.	బెట్ట, గిడ, హావు.
అగమ్యము, పోవ శక్యముకానిది.	పోగముడియాదదు, అటియక్కూడాదదు.	హోగలు సాధ్య విల్లదదు.
అగమ్యగమనము, చేరనివ్వనిది.	పుగ ముడియాదదు.	హోగ బారదదు. అరియలారదదు.

తెలుఁగు	తమిళము	కన్నడము
అగమ్యాగమనము. వ్యభిచారము.	వ్యభిచారము, కెట్టపోక్కు.	వ్యభిచార, హాదర.
అగరు. అగరుచెక్క.	అగిల్.	అగరు.
అగురు. ఆవురుగడ్డి.	వైక్కోల్.	ఒందుతరహా హుల్లు.
అగరువు. చందన విశేషము.	ఒరువగై చందనము.	ఒందుతరహా గంధద్రవ్య.
అగలించు. పగులగొట్టు.	ఉడైత్తల్.	ఒడెదుహాకు, ముందుహాకు.
అగలు. అగరువు, పెల్లగిల్లు, పగులు.	ఒరుమరం. తగళి, విరివు. పిళ్లైవు.	అగరు. మూలోత్పాటన మాడు.
అగలుచు. పెల్లగించు పగులఁగొట్టు.	ఉడైత్తల్, పెత్తు ఎడుత్తల్.	మురిదుహాకు,
అగవు. కార్యము, పని.	(=కూప్పిడు అళై) వేలై.	కెలస, కార్య.
అగువుతగవులు. పెండ్లిలో అల్లునికి కూతురికి ఇచ్చెడు వస్త్రభూషణాదులు.	కల్యాణత్తిల్ దంపతిగళుక్కు కొడుక్కుం తుణి మణిగళ్.	మదువెయ బళువళి. మగళు అళియరిగె కొడువవస్త్ర భూషణాదిగళు.
అగసాలి. అగసాలె, కమసాలివాడు.	అక్కశాలై, కంజట్టశాలైయిల్ వేలై శెయ్యుం కమ్మాళన్.	కర్మార, అక్కసాలిగ. అక్కసాలిగ.
అగస్తి. అగిసెచెట్టు.	అగత్తి, ఒరుమరమ్.	అగిసెగిడ.
అగస్త్యుఁడు. ఒక ఋషి.	అగస్తియర్, ఒరుమునివర్.	అగస్త్య ఋషి.
అగాధము. మిక్కిలి లోతుగలది. బొక్క	ఆళం: బొందు.	అగాధ, కడి.
అగారము. ఇల్లు.	వీడు, అగం.	మనె.
అగావు: కదువు, ముందు రూకలిచ్చుట.	కదువై, మున్పణమ్. (అడ్వాన్స్).	అడవు ఇడువుదు. ముంగడ కొడువుదు.
అగిని. అగ్ని.	తీ, నెరుప్పు.	అగ్ని, బెంకి.
అగిసియ. అగిసెచెట్టు.	అత్తిమరం.	అగిసెగిడ.
అగ్గించు. స్తోత్రము చేయు.	తోత్తిరం శెయ్దల్.	స్తోత్రమాడు.
అగ్గికంటి. శివుఁడు.	అగ్గినికణ్ణన్, శివన్.	ఈశ్వర, శివ.
అగ్గికణము. నిప్పుకణములు.	అగ్గినికణంగళ్, నెరుప్పు తుళిగళ్.	అగ్గికణ బెంకియకిడి.
అగ్గిచిత్తు. సోమయాజి.	సోమయాజి. వేళ్వి వళర్పవర్.	సోమయాజి.
అగ్నిజ్వాల. నిప్పుమంట.	నెరుప్పుజ్వాలై.	అగ్నిజ్వాలె.
అగ్నిభువు. కుమారస్వామి.	కుమారక్కడవుళ్, మురుగన్.	కుమారస్వామి.
అగ్నిమాంద్యము. అజీర్ణము.	అగ్గినిమందం, అజీరణం.	అజీర్ణ.
అగ్నిముఖము. జీడిచెట్టు.	ముందిరిచెడి, ఒరుమరమ్.	జీడిగిడ.
అగ్నిముఖుఁడు. బ్రాహ్మణుడు వేల్పు.	బిరామ్మణన్, కడవుళ్.	బ్రాహ్మణ, దేవరు.
అగ్నిశిఖము. కుంకుమపువ్వు.	కుంకుమపూ, ఒరువగైమరుందు.	కేసరి, అగ్నిశిఖ,
అగ్నిశిఖ. నిప్పుమంట, వెన్నువెదురు కూర.	అగ్గినిశిఖై, నెరుప్పుజ్వాలై అనల్. వెప్పం.	అగ్నిజ్వాలె, బెణ్ణె, బిదురసొప్పు.

అగ్నిష్టోమము. యాగవిశేషము.	అగ్గినిట్టోమం, సోమవేళ్వి.	అగ్నిష్ఠోమ ఎంబయజ్ఞ.
అగ్నిస్తంభము. నిప్పుమంట తాకకుండ చేయునొక విద్య.	అగ్గిత్తంబం, నెరుప్పిన్ తీపడామల్ శెయ్యుంవిద్దై.	అగ్నిస్తంభనవిద్యె.
అగ్నిప్రవేశము. నిప్పులో దిగుట.	అగ్గినియిల్ కుదిత్తల్, తీ కుళిత్తల్.	అగ్నిప్రవేశ.
అగ్నిహోత్రము. అగ్ని.	అగ్నిహోత్తిరం, నెరుప్పు, 21 యాగంగళిల్ ఒన్రు.	బెంకి, అగ్ని, ఒందుయాగ.
అగ్రగణ్యుఁడు. శ్రేష్ఠుఁడు.	అక్కిరగణియన్, అవైయిల్ మదిప్పుక్కురియవన్.	శ్రేష్ఠవాదదు, శ్రేష్ఠను.
అగ్రగణ్యము. శ్రేష్ఠమైన.	శిరంద.	శ్రేష్ఠవాదదు.
అగ్రజన్ముఁడు. బ్రాహ్మణుఁడు. బ్రహ్మ, అన్న.	పార్పనన్, అందణన్, అణ్ణన్, తమైయన్.	బ్రాహ్మణ, బ్రహ్మ, అణ్ణ.
అగ్రబీజము. ముంతమామిడిచెట్టు.	ముందిరిమరమ్.	గోడంబి గిడ.
అగ్రము. చివర, ముఖ్యము, ఎదురు, సమీపము, మొదటి, ముందు ముందరి భాగము.	నుణి, కోడి, కడైశి, ముదల్, ముదలిలిరుక్కుమ్.	కొనె, కడె, అంచు, ఎదిరిన, ముందు, ముందినభాగ.
అగ్రహారము. బ్రాహ్మణుల ఇండ్లవరుస, వీథి.	అగ్గిరహారం, అందణర్గళిన్ వీడుగళ్ అమైంద తెరువు.	అగ్రహార, బ్రాహ్మణమనెగళశ్రేణి.
ద్వైతము. జీవాత్మ పరమాత్మలకు భేదము చెప్పెడి ఒక మతము, ఓకానొక వనము.	జీవాత్మావుక్కుం పరమాత్మావుక్కుం వేట్రుమై కూఱుం ఒరు సమయం, ఒరు వనత్తిన్ పెయర్.	మధ్వమత.

ద్వా

ద్వాష్టము. తామ్రము, రాగి.	సెంబు, సెప్పు.	తామ్ర, కెంచు.

ధ

ధట్టము. సమూహము.	గుంబల్.	గుంపు.
ధత్తూరం. ఉమ్మెత్త.	ఉమత్తం. (ఉన్మత్తం)	ఉమ్మత్త.
ధనంజయము. ఒక ఉపవాయువు, సర్వవిశేషము, మద్దిచెట్టు.	దనంజయన్, అర్చునన్, తీ, ఒరు మరత్తిన్ పెయర్.	ఒందు ఉపవాయు, సర్పవిశేష, మద్దిగడ.
ధనంజయపురము. అగ్నిపర్వతము.	దనంజయపురమ్, నెరుప్పుమలై.	అగ్నిపర్వత, జ్వాలాముఖి.
ధనము. ఆవులమంద, విత్తము, ఆస్తి, భాగ్యము.	సొత్తు, ఆస్తి, సంపత్తు, సెల్వమ్, పాక్కియం.	ఆకళమందె, విత్త, హణ, (స్థిర, చరాస్థిగళు) భాగ్య, జమీను.
ధనుర్వాయువు. ఈడ్పులుగల వాతరోగము.	ఒరు నోయ్.	కైకాల్ ఎళెయువ వాతవ్యాధి.
ధని. ధనికుఁడు.	పణక్కారన్.	హణగార.
ధరణి. భూమి.	బూమి.	భూమి.
ధరణీధరుఁడు. విష్ణువు, శేషుఁడు, రాజు.	పెరుమాళ్, ఆదిశేషన్, అరశన్.	విష్ణు, రాజను, శేషను.
ధరిత్రి. భూమి.	బూమి.	భూమి.
ధర్మము. పుణ్యము, న్యాయము, స్వభావము, ఆచారము, వేదోక్తవిధి, ఉపనిషత్తు, యజ్ఞము, విల్లు.	దరుమమ్, పుణ్ణియమ్, నియాయమ్, తణ్మై, ఆచారము, వేదత్తిల్ కూరియబడి, వేళ్వి, అంబు.	పుణ్య, యజ్ఞ, న్యాయ, బిల్లు, స్వభావ, ఆచార, వేదోక్తపద్ధతి.
ధర్మకర్త. దేవళమందలి కార్యనిర్వాహకుఁడు, న్యాయమున తీర్పరి.	దరుమకర్త, కోవిల్గళిల్ కారియస్తర్, నియాయం కూరుబవమ్.	ధర్మకర్త, దేవాలయద కార్యనిర్వాహక, న్యాయదక్ష.

తెలుగు	తమిళము	కన్నడము
ధర్మసంహిత. మన్వాది ధర్మశాస్త్రము, స్మృతి.	మను ముదలియ అఱనూల్ గళ్.	మను ఇత్యాది ధర్మశాస్త్ర, స్మృతి.
ధర్మసత్రము. అన్నదానము చేయు సత్రము.	దరుమసత్తిరమ్, అన్నదానం శెయ్యుం సత్తిరమ్.	ధర్మసత్ర, అన్నదాన, శాలె.
ధవళము. తెలుపు, తెల్లనిది, ఆఁబోతు.	వెణ్ మై.	బిళిబణ్ణ, ఎత్తుహోరి.
ధా		
ధాత. బ్రహ్మ, ఒక సంవత్సరము, ధరించువాఁడు, రక్షించువాఁడు.	పిరమ్మన్, ఒరు వరుడత్తిన్ పెయర్, కాప్పాట్రుబవన్.	బ్రహ్మ, ధాతు సంవత్సర, ధరిసువవను రక్షిసువను.
ధాతువు. వాతము లోనగునది, గైరిక ధాతువు, పృథివిలోనగునవి, త్వక్కు లోనగునవి, భూధాతువులోనగునది, నాడి.	దాతు, నరంబు, ఇరసమాన ఏళు, మణ్ణాది ఐన్దు దాతు, మాతళమరమ్, కావిక్కల్ పొన్నాది ఏళు, చుక్కిలమ్, ఒరు వరుడత్తిన్ పెయర్.	వాత పిత్త, శ్లేష్మ రేస్సు, లోహగళు, భూగర్భదల్లిరువుదు, చర్మ ఇత్యాది భాగగళు, నాడి.
ధాన్యము. కొలుచు, గోధుములు మొదలగునవి.	నెల్ గోదుమై ముదలియవై.	ధాన్య, కాళు, బత్త, గోధుమె ఇత్యాది కాళు.
ధారణి. భూమి.	బూమి.	భూమి.
ధారాళము. అడ్డుపాటు లేనిది.	దారాళమ్, ఉర్చాగమ్, పొలివు, దైరియమ్, ఉదారమ్.	అడ్డి ఇల్లదె ఇరువుదు.
ధార్మికుఁడు. పుణ్యాత్ముఁడు.	పుణ్ణియవాన్, దర్మం శెయ్బవన్.	పుణ్యాత్మ, ధార్మిక.
ధి		
ధిక్కారము. తిరస్కారము.	అఴట్చియమాగ పేశుదల్.	తిరస్కార.
ధీ		
ధీమంతుఁడు. విద్వాంసుఁడు, బృహస్పతి, బుద్ధిగలవాఁడు.	పులవన్, దేవర్ గళిన్ ఆశాన్, బుద్దిశాలి.	విద్వాంసను, బృహస్పతి, బుద్ధివంత.
ధీరము. ధైర్యముగల, తెలివిగల.	దైరియముళ్ళ.	ధైర్యవుళ్ళ, జ్ఞానవుళ్ళ.

ధు

ధుతము. కదలింపఁబడినది, విడువఁబడినది.	అశైక్కప్పట్టదు, విట్టువిట్టదు.	కదలిసల్పట్టదు, అల్లాడువుదు, బిడల్పట్టదు.

ధూ

ధూపము. వాసనగల పొగ.	దూబమ్, మణంనిఱైంద పుగై.	వాసనెయుక్త హొగె, ధూప.
ధూమకేతువు. ఉత్పాతము, అగ్ని, తోకచుక్క.	దూమకేతు, అగ్గిని, వాల్ వెళ్లి, తీమైక్కురి.	ఉత్పాత, అగ్ని, తోకెచుక్కె.
ధూర్తుఁడు. జూదరి, మోసకాఁడు.	సూదాడుబవన్, మోశక్కారన్.	జూజాడువను, మోసగార.
ధూళి. దుమ్ము.	పుళుది, మాశి, దుంబు.	ధూళి.

ధే

ధేనువు. లేఁటియావు.	పశు.	సణ్ణగోవు.

ధై

ధైవతము. సప్తస్వరములలో నొకటి.	దైవదమ్, ఏళు సురంగళిల్ ఒన్ఱు.	సప్తస్వరగళల్లి ఒందు స్వర.

ధో

ధోరణి. పద్ధతి.	దోరణి, ముఱై.	పద్ధతి, రీతి.

ధౌ

ధౌతము. కడుగఁబడినది, తెల్లనిది.	వెణ్ మైయానదు.	తొళెదద్దు కళుపిరువుదు, బెళగిరువుదు.

ధ్యా

ధ్యానము. దేవుని ధ్యానించుట, అష్టాంగయోగములలో నొకటి.	దియానమ్, కడవుళ్ చిందనై, అట్టాంగ యోగత్తిల్ ఒన్ఱు, కడవుళై మనదిల్ నినైత్తల్.	ధ్యాన, భగవద్ధ్యాన, అష్టాంగయోగద ఒందుభాగ.

ధ్యే

ధ్యేయము. ధ్యానింపఁదగినది.	నినైక్కత్తక్క.	ధ్యానక్కె అర్హ.

ధ్వ

ధ్వంసము. నాశము.	నాశం, అళివు.	నాశవు.
ధ్వజుఁడు. కల్లమ్మెడువాఁడు.	కళ్ విర్పవన్.	ఈడిగెరవను, మద్యమారువను.
ధ్వని. శబ్దము, చప్పుడు.	శత్తమ్, ఒలి.	శబ్ద, సప్పళు.

ధ్వా

ధ్వాంతము. చీఁకటి.	ఇరుళ్.	కత్తలు, ఇరుళు, రాత్రి.

న

నంజు. నంజుకొనువస్తువు, విషము, నెత్తురుచచ్చి తెల్లవాఱుట, చప్పరించు.	నంజు, విడమ్, తీమై, నంజుక్కొడి, ఇరత్తం ఇల్లాదదాల్ ఉడల్ వెళుత్తుపోవదు.	మద్యమాంసద జతెగె, సప్పరిసువుదక్కె చట్ని అథవా పల్లె, మద్య, విష, రక్తక్షీణవాగి వర్ణహీనవాగువుదు, సప్పరసు.
నంజుడు. మాంసము.	మామిసమ్. ఇఱైచ్చి.	మాంస.
నందన. కూతురు, ఒక సంవత్సరము.	మగళ్, ఒరు వరుడత్తిన్ పెయర్.	మగళు, ఒందువర్ష.
నందనము. ఇంద్రుని యుద్యానవనము.	నందనమ్, పూంతోట్టమ్.	ఇంద్రన తోట.

తెలుగు	తమిళము	కన్నడము
నందనుడు. కొడుకు, సంతోషించువాడు.	నందనన్, పుదల్వన్, కణ్ణన్, సంతోషిప్పవన్.	మగ, సంతోషిసువను.
నంది. శివుని వృషభము, ఎద్దు, మఱ్ఱిచెట్టు.	నంది, ఎరుదు, ఒరు ఆఱు, ఒరు మలై, ఒరు అరశన్.	బసవ, ఎత్తు, ఆలదమర.
నందివర్ధనము. ఒకానొక పూఁజెట్టు.	నందియావర్దనమ్, ఒరు పూచ్చెడి.	నందివర్ధన గిడ.
నంబి. విష్ణుపూజకుఁడు.	నంబి, పెరుమాళిన్ గురుక్కళ్, ఒరు వేడువ ఆఱిశన్.	విష్ణుభక్త, పూజారి.
నకలు. మాతృకను చూచి వ్రాసిన పత్రిక.	నకల్.	నకలు, నోడి బరెయువుదు.
నకిషీ. నగిషీ, చెక్కడపు పని.	నకిషీ, వేలైప్పాడు.	నగిషీ, కెత్తలు.
నక్షత్రము. అశ్విని మొదలగు రిక్క.	నట్చిత్తిరమ్, అశ్విని ముదలియవై, నాన్మీన్ తారగై పొందు.	అశ్వినీ ఆది నక్షత్రగళు.
నఖము. గోరు.	నగమ్, విరల్ నగమ్.	(?)గురు.
నగ. భూషణము, లోహపాత్రము.	నగై.	నగె, బడవె, లోహద పాత్రె.
నగదు. రొక్కము.	రొక్కమ్.	కైగెకొడు రొక్క.
నగధరుఁడు. విష్ణువు.	పెరుమాళ్.	విష్ణువు.
నగము. కొండ, చెట్టు, పాము.	మలై, చెడి, పాంబు.	పర్వత, గిడ, హావు.
నగరా. నగారావాద్యము.	నగారా, ఒరు పఱై.	పరె, నగారా.
నగరము. పట్టణము.	నగరమ్, పట్టినమ్, ఇరాశమనై.	పట్టణ, నగర, అరమనె.
నగరి. పట్టణము.	నగరి, పట్టినం.	పట్టణ.
నగ్న. దిగంబర.	నిరువాణమ్.	దిగంబర.
నగ్నుఁడు. బుద్ధదేవుఁడు.	బుద్దపిరాన్.	బుద్ధదేవ.
నజరు. ప్రభువునకిచ్చెడు కానుక.	అరశనుక్కు అళిక్కుం కాణిక్కై.	కాణికె.
నటనము. నాట్యము, నటన, కపట ప్రవర్తన.	నడనమ్, నాట్టియమ్, కూత్తు, నేర్మై యిల్లాద నడత్తై.	నాట్య, నటనె, కపట వర్తనె.
నటి. వేశ్య, నట్టువుని పెండ్లాము, జాకి, నాట్యముచేసెడి స్త్రీ.	నడిగై, పెరుమై, నాట్యం సెయ్యుం పెణ్.	జాగ, వేశ్యె, నటనెమాడువవన హెండతి, నాట్యగిత్తి.
నడ. నడక, గమనము, నడిచెడి త్రోవ, ప్రయాణము.	నడక్కై, చెల్ల, సంబవిక్క, వళంగివర, నిగళ్దుకొం డిరుక్క.	గమన, నడెయువ, దారి, ప్రయాణ.
నడత. నడవడి, ప్రవర్తనము.	నడత్తై, నడక్కచ్చెయ్య.	నడతె, ప్రవర్తనె.
నడిమి. మధ్యము.	నడువిల్.	మధ్యదల్లిరువుదు.

తెలుఁగు	తమిళము	కన్నడము
నడిమిదిన్నె. ద్వీపము.	తీవు.	ద్వీప.
నడురేయి. అర్ధరాత్రము.	నళ్లిరవు.	అర్ధరాత్రి.
నడువీథి. రాజవీథి.	నడువీది, నడుత్తెరువు.	రాజవీథి.
నత్త. గుల్లయందుండు పురుగు.	నత్తై, చిప్పిక్కుళ్ ఇరుక్కుం నత్తై.	బసవనహుళ.
నత్తి. తడఁబడుచు మాటాడెడు వ్యాధి.	నత్తి, తెత్తువాయి.	తొదలు.
నత్తు. ముక్కుపోగు.	నత్తు, ముక్కుణి.	మూగిన ఉంగర, మూగిన కడ్డి.
నదము. పడమరగా పాఱెడు నది, స్రోత.	నదం, తెర్కునోక్కి పాయుం ఆఱు.	పశ్చిమదిశెగె హరెయువనది.
నది. పడమరనుండి తూర్పునకు పాఱెడి ఏఱు.	నది, కిళక్కునోక్కి పాయుం ఆఱు.	పశ్చిమదిశె బిట్టు హరెయువ నది.
నదీకాంతుఁడు. సముద్రుఁడు, శివుఁడు.	సముత్తిరన్, పరమశివన్.	సముద్ర, శివను.
నమస్కారము. చేమోడ్పు.	వణక్కం, కైకువిత్తల్.	నమస్కార, కైముగియువదు.
నమూనా. మాదిరి, ప్లాను, ఉదాహరణ.	నమూనా, మాదిరి, పిళాను.	మాదిరి, ఉదాహరణ.
నమ్మకము. నమ్మిక, విశ్వాసము.	నంబిక్కై, విసువాసమ్, ఉఱుదిప్పాడు.	నంబికె, విశ్వాస.
నయనము. కన్ను, పొందించుట.	కణ్, శేర్క్కై.	కణ్ణు, హొందికె.
నయము. నీతి, పొందించుట, లాభము, మృదుత్వము, చౌక, అందమైనది.	నయమ్, మలివు, నన్మై, ఇన్బమ్, పయన్, మున్నై, ఉబచరిప్పు, నీది, అళగానదు.	నయ, నీతి, హొందికె, లాభ, మృదుస్వభావ, అగ్గవాదుదు, చెలువాదుదు.
నర. ముదిమిచే వెండ్రుకలయందు గలుగు తెలుపు, పలితము.	నరై, మూప్పినాల్ మయిర్ వెళుప్పదు, వెణ్మై.	ముదితనదింద, కూదలు బెళ్లగాగువుదు, నరెత.
నరకము. దుర్గతి, పాపాత్ములను బాధపఱచు నొకానొక లోకము.	నరకమ్, పావలోగమ్, పావిగళై దండిక్కుం పొరుట్టు, కడవుళాల్ అమైక్కప్పట్ట చిఱైకళమ్.	దుర్గతి, పాపాత్మరన్ను దొబ్బువ లోక, నరక.
నరపాలుఁడు. రాజు.	అరశన్.	రాజ.
నరము. నాడి.	నాడి.	నాడి, నర.
నరేంద్రుఁడు. రాజు, పాములవాఁడు.	అరశన్, పాంబాట్టి.	నరేంద్ర, రాజా, గారడియవను.
నర్తకి. ఆటకత్తె, ఆడేనుఁగు.	నర్తకి, ఆట్టక్కారి.	నర్తకి, కుణియువళు.
నర్తకుఁడు. నట్టువుఁడు, పాములవాఁడు, ఆడెడివాఁడు.	నట్టువన్, నడనమాడువోన్.	నటక, నర్తకి, కుణిదాడువను.
నర్తనము. నటనము, ఆట.	నడనమ్, నాట్టియమ్, ఆట్టం.	నటనె, నృత్య, ఆట.
నలువ. బ్రహ్మ.	బిరమ్మన్, నాన్గుముగంగళుడైయవన్.	బ్రహ్మ.

తెలుగు	తమిళము	కన్నడము
నల్లజీలకఱ్ఱ. ఒక మందుదినుసు.	కరుంజీరగమ్, మరందు దినుసు.	కప్పుజీరిగె.
నల్లత్రాచు. కృష్ణసర్పము.	నల్లప్పాంబు.	కృష్ణసర్ప.
నల్లపూస. చిన్న నల్లగాజుపూస.	నల్ మణి, కరుప్పుమణి.	కప్పుమణి.
నల్లమందు. అభిని.	అభిని.	అపిని. (అభిని)
నల్లతీగ. కమ్మెరాపతీగ.	కరుప్పువెట్రిలై, కమ్మెరువెట్రిలై.	కప్పువీళెదెలె.
నల్లనేల. కృష్ణభూమి.	కరునిలమ్.	రేగడె, కప్పునెల.
నవరంధ్రములు. దేహమందలి తొమ్మిది రంధ్రములు.	నవరందిరంగళ్, ఉడలిల్ ఉళ్ల ఒన్బదు తుళైగళ్.	కణ్ణు, మూగు, కివి, బాయి, గుద, ఉపస్థగళ రంధ్రగళు.
నవీనము. నూతనము, క్రొత్త.	నవీనమ్, పుదుమై.	నూతనవాదుదు, హొస.
నవ్వు. పరిహాసము.	ఇగళ్చ్చి, పరిగాసం, శిరిప్పు.	పరిహాస, నగు.
నశించు. నాశమగు.	నాశమాగుదల్, అళిత్తల్.	నాశవాగు.
నష్టి. నాశము, ద్రవ్యనాశము.	నష్టమావదు.	నాశ, ద్రవ్యనాశ.
నస్యము. ముక్కుపొడి.	మూక్కుప్పొడి.	మూగినపొడి, నాశిపుడి, నస్య.

నా

తెలుగు	తమిళము	కన్నడము
నాంది. పూజ, బ్రాహ్మణులు చేయునట్టి ఆశీర్వాదము, నాటకారంభమునందు జరిపెడు మంగళము, భేరీ, మొదలుపెట్టుట.	నాంది, పూజై, ఒరువగై పుగళ్ందు పాడియ ఆశీర్వాదం, పదునాఱు కరుమంగళిలొన్రు, తర్చి అప్పప్పాయిరమ్, తొడక్కం, భేరి.	బ్రాహ్మణర మంత్రోక్త ఆశీర్వాద, నాటక ప్రారంభదల్లి మాడు మంగళ వచన, భేరి, మొదలిడువుదు.
నాకేశుడు. ఇంద్రుడు.	ఇందిరన్.	ఇంద్రను.
నాగడు. శేషుడు.	ఆదిశేడన్.	శేషను.
నాగకేసరము. ఒకానొక చెట్టు.	ఒరువగై పూణ్డు.	ఒందు హూవిన బళ్లిగిడ.
నాగదాళి. ఒకవిధమగు ముండ్లచెట్టు.	నాగదాళిక్కళ్ళి, ఒరువగై ముళ్ చెడి.	పాపాసుగళ్ళి, జాతియ కడ్డిగళ కళ్లిగిడ.
నాగపాశము. వరుణుని యాయుధము.	నాగపాశమ్, వరుణనిన్ ఆయుదం, పాంబు ఉరువానవొర్ పడైక్కలం, ఒరు ఆయుదం.	వరుణన ఆయుధ.
నాగబంధము. సర్పాకార రచన.	నాగబందమ్, పాంబు వడివత్తిల్ పున్నైయుం ఒరు సెయ్యుళ్.	సర్పాకార రచనె.
నాగమల్లె. ఒకదినుసుమల్లె.	నాగమల్లిగై, ఒరుమల్లిగై.	ఒందు బగెయ మల్లిగె.

తెలుఁగు	తమిళము	కన్నడము
నాగము. తగరము, పాము, ఏనుఁగు, కొండ, గ్రహము, గొండ్లెము తగిలించెడు నాగవాసము, ముసెనాగకేసరము, పొన్నచెట్టు, సీసము.	నల్లప్పాంబు, ఈయమ్, కరుంగురంగ్, యానై, పున్నైమరమ్, ఒరు మరమ్, ఒరు కరణమ్, ఆగాయమ్, శునగమ్, నాగలోకమ్.	తగర, హావు, ఆనె, గుడ్డ, గ్రహ, చిలుక తగిలిసిద కబ్బిణద ఉంగర (నాగవాస) నాగకేసర, బకుళ వృక్ష, సీసలోహ.
నాగరము. స్త్రీలు తలయందుం దురుముసు సర్పాకృతియగు భూషణ విశేషము.	పెణ్గళ్ తలైయిల్ వైత్తుక్కొళ్లుమ్ నాగవడివిల్ ఒరు అణిగలమ్.	నాగఫణ, (బంగారద) రత్నగళ ఒడవె, సర్పరూప శిరోభూషణ.
నాగరికము. నాణెమైనది.	నాగరిగమ్.	నాణ్యవాదదు.
నాగలోకము. పాతాళము.	పాతాళమ్, పాంబు ఉలగం.	నాగలోక, పాతాళ.
నాగవాసము. నాగలోకము, రాణివాసము, వేశ్యాసమూహము.	నాగలోగమ్, అంతఃపురం, వేసిగళిన్ కూట్టం.	రాణివాస, వేశ్యాలయ, నాగసంభవ.
నాగసంభవము. సిందూరము.	సిందూరమ్.	సిందూర, సీసదభస్మ.
నాగసరమ్. పాములవాఁడు ఊదెడు బుఱ్ఱ.	పాంబాట్టి ఊదుం కుళల్.	హావు ఆడిసువలక్కి, ఊదువ బారిసువ సోరె బురుడె (నాగసర).
నాగాంతకుఁడు. గరుత్మంతుఁడు.	గరుడన్.	గరుడను.
నాగువు. నాగుఁబాము.	నాగప్పాంబు.	నాగరహావు.
నాటకము. గ్రంథవిశేషము, పూర్వచరిత్రములను వేషములతో గనుబఱచి యాడునటువంటిది.	నాడగమ్, కళైజ్ఞానం అఱుబత్తినాన్గిలొన్ఱు, కూత్తు.	నాటక, పూర్వకథెగళన్ను వేషగళ బాయిలింద తోరిసువుదు, నడెసువుదు.
నాట్యము. నృత్యము, నృత్తగీత వాద్యముల కూడిక.	నాట్టియమ్, కూత్తు, (నాట్టియం, పాట్టు, ఇశై ఇవైగళిన్ కూట్టు.)	నృత్యగీత వాద్యగళ సమ్మేళన.
నాడి. నరము, గడియారములు, నారికురుపు, ఈనె, కాడ, గొట్టము.	నాడి, నాళిగై, నరంబు, ఉట్టులై యోళ్ నరంబు, మూక్కు, తమురైత్తాళ్.	నర, గళిగె, కాల, నరహుణ్ణు.
నాడివ్రణము. నారికురుపు.	నాడిరణమ్, నారుపుణ్.	నాడియమేలెహుణ్ణు, నారలపురు.
నాడు. నాటు, దేశము, జనపదము.	నాడు, ఇరాజ్జియమ్, మరుదనిలమ్, పరప్పు, ఉలగమ్, పక్కమ్.	నాడు, దేశ, జనపద.
నాణెము. ముద్రింపఁబడిన రాగి, వెండి, బంగారముల బిళ్ళ, ఇచ్చిపుచ్చుకొనుట యందలి యోగ్యత, నాగరికత.	నాణెమ్, నాణయమ్, అచ్చుపోట్ట సెంబు, వెళ్ళి తంగబిళ్ళై, కొడుక్కల్ వాంగల్గళిల్ నాణయం, నాగరిగమ్, ఒళుక్కం.	నాణ్య, తామ్రబెళ్ళి బంగార, ఇవుగళ బిల్లెగళు మారాటదల్లి యోగ్యతె, నాగరికతె.
నాదము. ధ్వని, మ్రోఁత.	నాదం, శత్తమ్, శోణవమ్, మందరలిపి నరైవట్టమ్.	నాద, శబ్ద.

తెలుఁగు	తమిళము	కన్నడము
నాథుఁడు. పెనిమిటి, రేఁడు, యజమానుఁడు.	నాదన్, కడవుళ్, శివన్, అయగన్, గురు, అరశన్, కణవన్, మూర్త్తవన్, మునివన్.	నాథ, గండ, రాజ, యజమాన.
నానఁబెట్టు. నానఁబోయు, నానవేయు.	ఊరవైప్పదు.	నెనెహాకు, నెనెయిడు.
నామకరణము. బిడ్డలకు పేరుపెట్టుట.	నామకరణమ్, పిళ్ళైగళుక్కు పెయర్ కూట్టువదు.	నామకరణ, కూసిగె హెసరన్నిడువదు.
నామధేయము. పేరు.	పెయర్.	హెసరు.
నామము. నొసట బెట్టుకొనెడు బొట్టు, నుద్ద.	నామమ్, తిరునామమ్.	ముఖదల్లిగుర్తు, మూరునామగళు.
నాయకుఁడు. అధిపతి, పన్నిద్దరు భటులకు అధిపతి, శ్రేష్ఠుఁడు.	నాయగన్, అరశన్, శివన్, కణవన్, పాళయక్కారన్.	నాయకను, ఒడెయ హన్నెరడు సిపాయిగళముఖండ, శ్రేష్ఠను.
నాయన. తండ్రి.	నాయనార్, అప్పా, (నాయినా) తందై.	తందె.
నాయము. నీతి.	నియాయం, నీది.	న్యాయ, నీతి.
నాయిక. శృంగార రసాలంబన.	నాయగి, ఎళమాట్టి, పెరుమైయిల్ నిరందవళ్, మనైవి.	శృంగారరసద ఆలంబనదల్లి.
నార. చీల్చిన తాటిమట్ట మొదలగునది, కూరమీది పీచు, తాదులోనగువాని పీచు.	నారి, పన్నాడై, నాణి, అస్బు, కలీనార్.	సిప్పె, తాళదమట్టె, తెంగిన మరద నారు, పట్టె, నారు.
నారి. వింటియల్లెత్రాడు, ఆడుది.	నారి, పెణ్, పన్నాడై, నాణి, పార్వతి, ఇడై, వాసనై.	ధనుర్గుణ, హెణ్ణు, నారి.
నారికడము. నారికేళ వృక్షము.	నారికేళమ్, తెన్నైమరమ్, తేంగాయ్.	నారికేళవృక్ష, తెంగినమర.
నారికురుపు. నాడీవ్రణము.	నార్ పుణ్.	నారుహురు.
నారికేళము. టెంకాయచెట్టు.	తెన్నమరమ్.	తెంగినమర.
నాలుక. జిహ్వ.	నాక్కు, నావు.	నాలిగె.
నాలుగు. మూఁడునొక్కటి.	నాన్గు.	నాలక్కు.
నాలుగుకన్నుల వేల్పు. అగ్ని.	నాన్గు కణ్ గళుడైయవన్, అగ్గిని.	నాల్గు కణ్ణుగళ దేవరు, అగ్ని.
నావ. ఓడ.	నావమ్, ఓడమ్, మరక్కలమ్.	నావె, హడగు.
నావికుఁడు. ఓడనడుపువాఁడు.	నావిగన్, ఓడం నడత్తుబవన్.	హడగు నడెసువవను, కర్ణధార.
నాసి. పిల్లి.	పూనై.	బెక్కు.
నాసిక. ముక్కు.	నాసిగై, మూక్కు,	మూగు.
నాసీరుఁడు. సేనాధిపతి,	నాసీరన్, పడైత్తలైవన్.	సేనానాయక.

తెలుగు	తమిళము	కన్నడము
నాస్తికుఁడు. పరలోకము లేదనెడువాఁడు.	నాస్తికన్, శూనియవాది.	పరలోకవిల్ల ఎందు వాదిసువను.

ని

తెలుగు	తమిళము	కన్నడము
నింద. దూఱు, అపదూఱు.	నిందనై, అవదూరు.	నిందె, దూరు, అపవాదు.
నింపు. నించు.	నిఱప్పు, రొప్పు.	తుంబు.
నింబము. వేపచెట్టు.	వేప్పమరమ్.	బేవు, బేవినమర.
నికరము. సమూహము, నిధి, శ్రేష్ఠము, త్రోపుడుపోగా మిగిలినది.	నిగరమ్, సమూగమ్, నిది, సిఱన్దదు, కూట్టం.	సమూహ, నిధి, శ్రేష్ఠ, తరుగు హోగదద మేలె ఉళిదిద్దు నికరవాదుదు.
నికేతనము. ఇల్లు.	వీడు.	మనె.
నిఖిలము. సర్వము, ఎల్ల.	ఎల్లాం.	ఎల్ల, సర్వ.
నిగ్రహము. త్రోపాటు, బెదరుమాట, మేర, అపకారము, చంపుట, చెఱ.	కట్టుప్పాడు, దండనై, తోల్వి.	తడెయుడు, హెదరిమాతనాడు, మేరె, అపకార, కొల్లువుదు, సెరె.
నిఘంటువు. పదపదార్థములను తెలియఁజేసెడు గ్రంథము.	అకరాది, నిగంటు, సొర్కళిన్ పొరుళ్ గళై విళక్కుం నూల్.	కోశ, పద మత్తు అర్థగళన్ను బరెద గ్రంథ.
నిచ్చెన. పైకెక్కుటకుఁదగిన సాధనము.	ఏణి.	ఏణి, ఉత్కర్ష సాధన.
నిచ్చలము. నిశ్చయము, నిర్దోషము. నిరంతరము.	నిచ్చయమ్, ఉఱుది, తీర్పు, నియమమ్.	నిశ్చయ, నిర్దోష, నిరంతర.
నిజము. స్వభావము.	ఉణ్మై, నాణయమ్.	స్వాభావిక, స్వభావ.
నిత్యమల్లె. మల్లికావిశేషము.	నిత్తియమల్లి, మల్లిగై.	యావాగలు హూవు కొడువ మల్లిగె.
నిదానము. ఆత్రపడక విచారించుట, ఆదికారణము.	నిదానమ్, నిచ్చయమ్, సోర్వై, తీర్మానమ్, సమమ్, పిరమాణమ్, నోక్కమ్.	బగెబగెయ బణ్ణగళ హూవినగిడ. సావకాశదింద విచారిసు, ఆదికారణ.
నిదుర. నిద్ర.	నిత్తిరై, ఉఱక్కమ్.	నిద్రె, నిద్దె.
నిదేశము. ఆజ్ఞ, పనుపు, చెప్పుట.	ఆణై, కట్టళై.	ఆజ్ఞ, కళుహిసు, హేళు.
నిధి. పాతఱ, నిక్షేపము, స్థానము, సముద్రము.	నిది, బొక్కిశమ్, నిరైవు, పొన్, కడల్.	బచ్చిట్ట ధనధాన్యగళు, స్థాన, సముద్ర.
నినాదము. ధ్వని, మ్రోత.	ఒలి, శత్తం.	ధ్వని, సప్పళ.
నిన్న. కడచిన దినము.	నేట్రు, కడందనాళ్.	నిన్నె.
నిపుణుఁడు. నేర్పరి.	నిపుణన్, కెట్టిక్కారన్.	దక్ష, నిపుణను.

తెలుఁగు	అరవము	కన్నడము
నిపానము. పశువులు నీళ్లు త్రాగుటకై ఏర్పఱచిన తొట్టి.	నిపానమ్, మాడుగళ్ తణ్ణీర్ కుడిప్ప దర్కాగ ఏర్పడుత్తప్పట్ట తొట్టి.	హాసు, దనకరుగళు నీరు కుడియువ తొట్టలు.
నిప్పు. అగ్ని.	అగ్గిని.	అగ్ని.
నిప్పుపెట్టె. నిప్పు కలుగఁజేయు పుల్లలు గల చిన్నపెట్టె.	నెరుప్పుప్పెట్టి.	బెంకియకడ్డి, పెట్టిగె, బెంకిపెట్టు.
నిమిత్తము. కారణము, శకునము, గుఱుతు.	నిమిత్తమ్, కారణమ్, శకునమ్.	నిమిత్త, కారణ, శకున, గుర్తు.
నిమిషము. ఱెప్పవేయుట.	నిమిడమ్, కాలనుట్పం.	రెప్పెహాకువుదు.
నియమనము. నియమించుట, ఏర్పాటు.	నియమనం, కట్టళై.	ఆడలిత, ఏర్పాటు.
నిరంకుశము. అడ్డములేనిది.	నిరంకుశమ్, కట్టుప్పడామై.	అడ్డిల్లదదు.
నిరంజన. పున్నమ.	వెన్నిలా.	హుణ్ణిమె.
నిరంతరము. దట్టము, ఎడతెగనిది.	ఎప్పొళుదుమ్.	దట్టవాదదు, ఎడెయిల్లదు.
నిరపరాధి.	నిరపరాది.	అపరాధవిల్లను.
నిరర్థకము. ప్రయోజనములేనిది.	పయనిల్లాదదు.	నిరర్థక, నిష్ప్రయోజకవాదుదు.
నిరవద్యము. ఆక్షేపణలేనిది.	మరుప్పుఇల్లామై.	ఆక్షేపణ ఇల్లదుదు.
నిరవధికము. మేరలేనిది.	వరంబుఇల్లాదదు.	ఎల్లె ఇల్లదయ.
నిరశనము. ఆహారము తినకయుండుట.	ఆగారం ఉట్కొళ్లామై.	అన్న, నీరు బిట్టుబిట్టు ఇరువుదు, నిరాహార.
నిరసనము. తిరస్కారము, ఆక్షేపము, ఉమియుట, కాదనుట.	ఉదాసీనం, ఇల్లై ఎన్రు సొల్లుదల్.	తిరస్కార, ఆక్షేపణె, ఉగుళువదు, బేడ బేడ ఎన్నువుదు.
నిరాకరించు. తిరస్కరించు.	మరుత్తల్.	తిరస్కరిసు.
నిరాకారుఁడు. ఆకారము లేనివాఁడు, పరమాత్ముఁడు, విష్ణువు, శివుఁడు.	ఉరువమిల్లాదవన్, పరమన్, పరమశివన్, పెరుమాళ్.	ఆకారవిల్లదవను, పరమశివను.
నిరాదరణ. నిర్లక్ష్యము.	ఆదరణైయిల్లామై.	నిర్లక్ష్య.
నిరాయుధము. ఆయుధములేనిది.	ఆయుదమిన్మై.	ఆయుధవిల్లను.
నిరాశ. నిస్పృహ.	నిరాశై.	నిరాశె, నిస్పృహె.
నిరాశ్రయుఁడు. ఆశ్రయము లేనివాఁడు.	ఆదారమట్రవన్, ఆదరవట్రవన్.	ఆశ్రయవిల్లదవను.
నిరాహారము. ఆహారములేనిది.	నిరాహారమ్, ఉణవిల్లామై.	ఊట, ఆహార ఇల్లదుదు.
నిరుద్యోగము. ఉద్యోగములేమి.	వేలైయిల్లామై.	ఉద్యోగవిల్లదవను, ఉద్యోగవిల్లదె ఇరువుదు.
నిరోధము. అడ్డు, చేటు.	తడై.	అడ్డి, కేడు.

తెలుంగు	తమిళము	కన్నడము
నిర్జలము. జలములేనిది.	తణ్ణీరట్రదు.	నీరిల్లదె ఇరువుదు.
నిర్జించు. జయించు.	వెట్రికొళ్లు.	జయిసుగెల్లు.
నిర్జీవుఁడు. జీవములేనివాఁడు.	ఉయిరిల్లాదవన్.	జీవవిల్లదవను.
నిర్ణయము. ఏర్పాటు, నిశ్చయము.	నిచ్చయమ్, ఆరాయ్‌వు, తీర్పు,	ఏర్పాటు, నిర్ణయ, నిశ్చయ.
నిర్దయత. క్రూరభావము.	కొడూరత్తిసై్త.	నిర్దయతె.
నిర్దేశము. ఆజ్ఞ, చెప్పుట.	నిర్గేశమ్, ఉద్దేశిత్తు కూఱువల్.	నిర్దేశ, ఆజ్ఞె.
నిర్భయము. భయములేనిది.	బయమిల్లామై.	నిర్భయ, భయఇల్లదుదు.
నిర్భాగ్యుఁడు. భాగ్యములేనివాఁడు.	సెల్వమిల్లాదవన్.	భాగ్యహీన.
నిర్విఘ్నము. విఘ్నములేనిది.	తడంగల్ యిల్లామై.	విఘ్నవిల్లదు.
నిలయము. ఇల్లు.	నిలైయమ్, వీడు.	మనె.
నివాపము. పితృదేవతలకొఱకై తిలోదకములిచ్చుట మొదలగు కర్మము.	నివాపమ్, తిలోదకమ్, పితరర్‌గళుక్కు తరుం తర్పణ జలం.	నివాప, పితృదేవతగళిగె తిలోదకకొడువుదు.
నివాసము. ఇల్లు.	నివాసం, వీడు.	నివాసం, గృహ.
నివేశనము. ఇల్లు, ఇంటిస్థలము, చొరవ, ఎత్తిన దండు విడిసిన పాళెము, పెండ్లి.	నివేశనమ్, మనై, పడైవీడు.	మనె, నెలవు, దండుబిడిసద పాళ్య, మదువె.
నిశ్చితము. నిశ్చయింపఁబడినది.	నిశ్చయిక్కప్పట్టదు.	నిశ్చిత, నిశ్చయిసల్పట్టదు.
నిశ్రేణి. నిచ్చెన, ఈఁతచెట్టు.	ఏణి.	ఏణి, ఈచలుమర.

నీ

తెలుంగు	తమిళము	కన్నడము
నీఁచు. కంపు, మాంసము.	నాట్రమ్, మామిసమ్.	గబ్బు, మాంస.
నీతి. న్యాయము, పొందించుట, మర్యాద.	నియాయం, నీతి, మరియాదై.	నీతి, మర్యాద.
నీరు. అల్పము, ఉదకము, కన్నీరు, మూత్రము, సారాయి.	అల్పమ్, తణ్ణీర్, కణ్ణీర్, మూత్తిరమ్, సారాయమ్.	అల్ప, మద్య, సారా, నీరు, కణ్ణీరు, మూత్ర.
నీలకంఠము. ముల్లంగి, నెమలి, బంగారు పిచ్చుక, కాలుకపిట్ట, పాము.	ముళ్ళంగి, మయిల్, పాంబు.	ముల్లంగి, నవిలు, బంగారదహక్కి, కప్పుహక్కి, హావు.
నీలకంఠుఁడు. శివుఁడు.	పరమశివన్.	శివను.
నీలము. నల్లఛాయి, నీలిచెట్టు, నలుపు.	కరుంగల్, కరుప్పు.	నీలదహరళు, నీలిగిడ, కప్పు.
నీళ్ళు. జలములు.	నీర్, జలమ్.	జలగళు.

ను

తెలుగు	తమిళము	కన్నడము
నుంగు. ముంజె.	నుంగు.	తాళదహణ్ణిన నుంగు.
నుతి. స్తుతి, స్తోత్రము.	నుది, తోత్తిరమ్.	స్తోత్ర.

నూ

తెలుగు	తమిళము	కన్నడము
నూక. తండులకణము.	నొయ్.	నుచ్చు.
నూతనము. క్రొత్త.	పుదుమై.	హొసదు.
నూలు. ప్రత్తివడికిన నూలు.	నూల్.	హత్తివడకిద నూలు.
నూవులు, తిలలు.	ఎళ్లు.	ఎళ్లు.

నృ

తెలుగు	తమిళము	కన్నడము
నృత్యము. నాట్యము.	నాట్టియమ్.	నాట్య.
నృపతి. రాజు.	అరశన్.	రాజ.
నృపాలుఁడు. రాజు.	అరశన్.	అరసను.
నృసింహుఁడు. విష్ణువు, నరశ్రేష్ఠుఁడు.	నరసిమ్మన్, పెరుమాళ్.	నరసింహదేవరు.

నె

తెలుగు	తమిళము	కన్నడము
నెగడి. అడవిలో క్రూరమృగములు బెదరుటకు చలికాచుకొనుటకును వేసెడి మంట.	నెగిడి, నెరుప్పుకువై.	అడవిమృగగళన్ను ఓడిసువుదక్కె హాకిద ఒలె.
నెంజలి. మనోవ్యథ.	నెంజు.	మనోవ్యథె.
నెగడు. సంభవించు.	నిగళ్, శేరిడు.	సంభవిసు.
నెత్తురు. రక్తము.	ఇరత్తమ్, ఉదిరమ్.	రక్త.
నెమరు. పశువులు కొంచెము నేమలి తిన్నదానిని నోటికి తెచ్చికొని	అశైపోడుదల్, మాడుగళ్ కొంజం తిన్నదుం అవశ్రై వాయినుళ్ కొండు	మేవు మెలుకాడువుదు.

తెలుగు	తమిళము	కన్నడము
మరల చక్కఁగా నమలుట.	వందు పిన్నర్ నన్రాగ మెన్రు సాప్పిడువదు.	
నెమలి. నెమిలి, మయూరము.	మయిల్.	నవిలు, మయూర.
నెమిలికన్ను. చంద్రికము.	మయిల్ కణ్.	నవిలిన కణ్ణు, మయూర పింఛ.
నెయ్యి. నేయి.	నెయ్.	తుప్ప.
నెఱవు. పూర్తి, వ్యాపనము, అధికము, యుక్తము, విశాలము.	నిఱైవు, ముళువుప్పెర, పెరుగ, తిరుప్తియాగ, పరిపూరణమాగ.	పూర్తి, వ్యాపిసు, వైశాల్య, అధిక, యుక్త.
నెఱవేఱు. ముగియు, సిద్ధించు.	నిఱైవేఱు.	ముగిదిరె, సిద్ధిసు.
నెఱి. అందము, ఆచారము, వస్త్రపు వచ్చె, క్రమము.	ఒళుక్కు, వళి, నీది, నెరి, గుణమ్.	చెలువు, సొగసు, ఆచార, వస్త్రగళ వచ్చు, పద్ధతి.
నెల. మాసము, చంద్రుఁడు.	నెలా, మాదమ్, చందిరన్.	మాస, చంద్రను.
	నే	
నేత్రము. కన్ను, తరిత్రాడు.	కణ్, పట్టుతుణి.	దరి, కణ్ణు, దడ, హగ్గ.
నేపాళము. దేశవిశేషము, ఒక రాగము.	నేపాళమ్, ఒరు నాడు, ఒరు రాగమ్.	దేశవిశేష, ఒందు రాగ.
నేమము. నియమము.	నియమమ్.	నియమ.
నేరము. తప్పు, అపరాధము.	నేరమ్, తవఱు, అవరాదమ్.	తప్పు, అపరాధ.
నేల. భూమి, ప్రదేశము, దూరము.	నిలమ్, బూమి, దూరమ్, ఇడమ్.	నెల, భూమి, ప్రదేశ, దూర.
	నై	
నైవేద్యము. నివేదింపఁదగిన వస్తువు.	నివేదనమ్, నైవేత్తియమ్, దేవరుక్కు సమర్పిప్పదు.	ఈఁడు, ఎడె.
నైష్ఠుర్యము. నిష్ఠురత.	నిష్ఠూరం, నిట్టూరం, మనం నోహ పేచ్చుదల్.	నిష్ఠూర.
	నొ	
నొప్పి. బాధ, ఒప్పమి, ఆపద.	ఉబాదై, నోయ్.	నోవు, ఆపత్తు, ఒప్పదె ఇరువదు.

నో

నోఁత. నోము, నోఁచుట.	నోంబు నోర్పదు.	హారైకె.
నోటగాడు. షరాబు.	నోట్టం పార్పవన్, షరాబు.	నాణ్యనోడువను, షరాబు.
నోటము. నాణెములను సరిచూచుట.	నోట్టమ్, నాణియంగళై సరిపార్తల్.	నాణ్యగళన్ను పరీక్షిసువుదు.
నోటిబీగము. దేవతాప్రార్థనకై కట్టుకొనెడు లోహపుతీగ.	వాయ్‌పూట్టు, వేణ్డుదలై శెలుత్త వాయిక్కు పోట్టుకొళ్ళుం కంబి.	బాయిబీగ.
నోరు. ముఖద్వారము.	వాయ్.	తలెబాగిలు.
నోరుమూయు. మాటలాడకయుండు.	పేశామల్ యిరుత్తల్.	బాయిముచ్చు.

నౌ

నౌక. నావ, ఓడ.	ఓడమ్.	దోణి, హడగు.
నౌకరీ. ఉద్యోగము, సేవ.	వేలై, పణి.	నౌకరి, సేవె, ఉద్యోగ.
నౌకరు. సేవకుఁడు.	సేవగన్, పణియాళ్.	పరిచారక.
నౌబత్తు. చర్మవాద్య విశేషము.	నౌబత్తు ఎన్గిర వాత్తియమ్, తోల్ వాత్తియం.	నౌబత్తు, నగారా.

న్యా

న్యాయము. తగవు.	నియాయమ్.	న్యాయ, కలహ.

ప

పంకజము. తామర.	తామరై.	తావరె.
పంచ. ఐదు.	ఐన్దు.	ఐదు.
పంచకము. యుద్ధభూమి, ఐదు.	పోర్క్కళమ్, ఐన్దు.	ఐదినగుంపు, యుద్ధపంచక, యుద్ధభూమి.
పంచగవ్యము, గోసంబంధి వస్తువులగు ఆవుపేఁడ, పంచితము, పాలు,	పశుసంబంధప్పట్టవై, శాణి, పంచిదమ్, పాల్, తయిర్, నెయ్యి ముదలియ	ఆకళసగణి, మూత్ర, హాలు, మొసరు తుప్ప స్వల్ప సేరిసిద పవి[త్ర]

తెలుఁగు	తమిళము	కన్నడము
పెరుగు, నెయ్యి ఈ అయిదును చేరినదాని పేరు.	ఐందుం చేర్న్దదు.	ఔషధి, మైలిగె హోదమేలె దోష బిడువదక్కె పంచగవ్య సేవిస బేకు.
పంచలక్షణము. పురాణము.	పురాణమ్.	పురాణ.
పంచవర్ణములు. ఐదు వర్ణములు.	ఐందు నిరంగళ్.	ఐదు బణ్ణగళు.
పంచాంగము. తిథి. వార, నక్షత్ర, యోగ, కరణముల తెలియఁజేసెడు సాంవత్సరిక గ్రంథము.	పంచాంగమ్, తిది, వారం, నచ్చత్తిరం ముదలానవైగళై కాట్టుం పుత్తకం.	తిథి వార నక్షత్ర, యోగ కరణగళ గుంపు పుస్తక.
పంచామృతము. పాలు, పెరుగు, తేనె జలమును గలసిన దైవాభిషేక ద్రవ్యము.	పంచామిరుదమ్, పాల్, తయిర్, తేన్, తణ్ణీర్ కలన్ద అభిషేకప్పొరుళ్.	హాలు, జేను, మొసరు, నీరుబెరసి భగవదభిషేకమాడువ ద్రవ్య.
పంచాయతి. న్యాయముతీర్చుటకై మధ్యస్థముగా నేర్పడిన ఐదుగురి కూటమి.	పంచాయతి, నియాయం చొల్వదర్కాగ ఏర్పడుత్తప్పట్ట ఐన్దుపేరుడైయ కూట్టమ్.	న్యాయ హేళువుదక్కె ఐదుమంది కూడిరువ సభె.
పంచిపెట్టు. పంచు, భాగించు.	పగిర్న్దు విడువదు.	విభాగిసు, హంచు.
పంచివేఁత. పంచుకొనుట, భాగములు వేసికొనుట, చందా.	పంగీడు, చందా.	వింగడిసు, భాగిసు, చందాహాకు.
పంచె. అంగవస్త్రము.	అంగవత్తిరమ్.	అంగవస్త్ర.
పంచదార. శర్కర.	శర్కరై, శీని.	సక్కరె.
పంజరము. శరీరము యొక్క యెముకల గూఁడు.	పంజరమ్, ఉడల్ ఎలుంబుకూండు, పక్షిగళై వైత్తిరుక్కుం గూండు.	బోను, పింజర.
పండితుఁడు. చదువరి, విద్వాంసుఁడు.	పులవన్.	ఓదువను, విద్వాంస.
పండు. ఫలించు, పండబారు, శయనించు, ఫలము.	వళైచ్చల్, పళమాగుం, ఉఱంగు, పళం.	ఫలిసు, హణ్ణాగు, శయనిసు, ఫల.
పండుగ. ఉత్సవము.	పండిగై.	హబ్బ, ఉత్సవ.
పండ్లు. ఫలములు, దంతములు.	పళంగళ్, పర్గళ్.	ఫలగళు, దంతగళు.
పంత. సందిగ్ధ.	సందేగం.	సందిగ్ధతె.
పంతము. పోటి, ప్రతిజ్ఞ, విధము, పౌరుషము.	పోట్టి, శపదం, ఆణ్మై.	పంద్య, పోటీ, పద్ధతి, ప్రతిజ్ఞె, పౌరుషవంత.
పంతులమ్మ. ఉపాధ్యాయిని.	వాద్యారమ్మా, టీచరమ్మ.	ఉపాధ్యాయిని.
పంతులు. కొందఱు బ్రాహ్మణులలో గొప్ప యుద్యోగస్థులకు పూజ్యవాచకము, ఉపాధ్యాయుఁడు.	వాద్దియార్, బిరామణర్గళిల్ సిలరై కూప్పిడుం గౌరవచ్చొల్.	బ్రాహ్మణర బిరుదు వాచకశబ్ద, పూజ్యవాచక, ఉపాధ్యాయ.

పంద, పిఱికి, పంది, సూకరము.	పన్ఱి.	హంది.
పందికొక్కు. మూషికము.	పెరుచ్చాళి.	మూషిక, హెగ్గణ.
పందిరి, కాయమానము.	పందల్.	చప్పర.
పందెము. స్పర్ధ, పోటి.	పందియం, పోట్టి.	పంద్య, స్పర్ధె.
పంపు, ఆజ్ఞాపించు.	అనుప్పు, ఆగ్ఞైసెయిదు.	కళుహిసు, రవానిసు.
పక్వము. పరిపాకము పొందినది, వండినది, పండినది.	పక్కువమ్, న్నాగ శమైత్తదు, పక్వమాక్కప్పట్టదు.	పరిపక్వ, హణ్ణాగిద, మాగిద, మాడిద,
పక్షము. నెలలయందు పదియేను దినములు, ఱెక్క.	పక్షమ్, ఒరుమాద త్తిల్ పదునైందు నాట్ కళ్, పఱవైయిన్ ఇఱగు.	మాసదల్లి, ఎరడుభాగగళల్లి ఒందు, రెక్కె.
పగ. విరోధము.	పగై.	హాగె, విరోధ.
పగడము. ప్రవాళము, మణివిశేషము.	పళవమ్, పిరవాళమ్.	హావళ, మణి.
పచ్చ. పసరువన్నె, మరకతమణి.	పచ్చై, మరకత మెన్నుం మణి.	హాచ్చ నెయదు, మరకత.
పచ్చడి, ఉప్పు కారము వేసి నూరిన పప్పుదినుసులు చేర్చి కలియనూరిన వ్యంజన విశేషము.	పచ్చెడి. చట్నీ.	పచడి, చట్నీ, ఖారఉప్పు, కారహాకిద బేళె హాకిరుబ్బి (దిండురిళిసి) అథవా చటిచటిమాడిద ఊరిహిట్టు.
పచ్చెము. ప్రత్యక్షము.	నేరిల్, ఎదిరిల్.	ప్రత్యక్ష.
పటచ్చరము. పాదుగుడ్డ,	పళైయ తుణి.	హాళెబట్టె.
పటము. వస్త్రము, కాగితముమీఁద వ్రాయఁబడిన దేశాదికము.	తుణి, కాగిత త్తిన్ మేల్ వరైయప్పట్టదు.	వస్త్ర, అథవా కాగదమేలె గీచిద చిత్ర.
పటాలము. దండు.	పటాలమ్, పడై.	దండు.
పట్ట. చెట్టుమీదితోలు, గోనెపట్ట మొదలగునవి.	పట్టై, మర త్తిన్ తోల్.	పట్టె, గోణిపట్టె.
పట్టణము. పెద్దపట్టణము, ప్రధాన నగరము.	పట్టినం, తలైనగరం.	దొడ్డపట్టణ.
పట్టపుదేవి. రాజమహిషి.	పట్టత్తురాణి.	రాజమహిషి.
పట్టము. రాజ్యము, రాజ్యాభిషేకకాలమున నొసటఁగట్టెడు పట్టె. రాజు రయితుల కిచ్చెడు కౌలు, రెండువైపుల పదనుగల పెద్ద కత్తి, ప్లీడరునకు ఇచ్చు సన్నదు.	రాజ్జియం. పట్టం, పట్టాభిషేక సమయత్తిల్ బాసికంపోల్ కట్టుం పట్టం, నిలత్తుపట్టా; పట్టాకత్తి, వకీల్గళుక్కు తరుం కోర్టు సన్నత్.	రాజ్యాభిషేక, బాసింగ, అధికార, భూమికొడువ సమయద ఆధార పత్ర, మూలదస్తైవజు, ఎరడు మొనెగళకత్తి, లాయరిగెకొట్ట యోగ్యతా పత్ర.
పట్టు. చెట్టు, అంటు, అక్కఱ, ఒక జాతి పురుగువల్ల కలిగెడు ఒక	పట్టునూల్.	మరవబంకె, అక్కరె, రేష్మె.

తెలుఁగు	తమిళము	కన్నడము
దినుసు మేలైన నూలు.		
పట్టుబడి. ఏదైన ఒకదానిక్రింద వ్యయమైన ధనము.	ఏదేనుం ఒరు వేలైక్కాగ సెలవాన ముదల్ పణం.	ఒందు బాబత్తిగె ఎష్టుహణ ఖర్చాగువదో అదు.
పడమటికొండ. అస్తపర్వతము.	మేర్కుమలై.	అస్తపర్వత.
పడమర. పశ్చిమదిక్కు.	మేర్కుదిశై.	పశ్చిమదిక్కు.
పడవ. చిన్నదోనె.	సిరియపడగు.	సణ్ణదోణి.
పడయు. పొందు.	పెరు, పెట్రుకొళ్.	పడె, హడె.
పడసిన వెనుక.	పెట్రపిన్.	హడెదమేలె.
పడసాల. కూటము.	కూడం, పడశాలై.	కూట, మొగశాలె.
పడుక. పరుండు చాప మొదలైనవి.	పడుక్కై, పాయి.	పడసాలె, చావడి, హాసగె, శయ్యె.
పతనము. పడుట.	విళుదల్.	బిళువుదు.
పతి. మగఁడు, ఏలిక.	కణవన్, అరశన్.	గండ, రాజ.
పతివ్రత, పతిభక్తిగల యిల్లాలు,	పత్తిని, కణవన్ పేరిల్ అన్బుళ్ళమనైవి.	పతివ్రతె, పతిభక్తివుళ్ళ గృహిణి.
పత్రము. ఆకు, వ్యవహారముయొక్క చెల్లుబడికై యొకరొకరు వ్రాసి కొనెడు ఆకు లేక కాగితము.	పత్తిరమ్, చీట్టు, ఇలై, పుత్తగత్తిన్ ఏడు, పూవిదళ్, శిరగు, అంబు, మెల్లియ తగుడు, ఉడైవాళ్.	పత్ర, ఎలె, వ్యవహారతీరి ఇరువుదక్కె ఉభయపక్షదవరు ఒబ్బరికొబ్బరు బరెదు కొడువపత్ర, దస్తైవేజు.
పత్రిక, కాగితము, పత్రము, జాబు, వృత్తాంత పత్రిక లోనగునది.	కాగితమ్, పత్తిరమ్, సెయ్దిత్తాళ్, కడదాసి.	పత్రికె, కాగద, పత్ర, వార్తాపత్రికె.
పదకము. క్రమము.	కిరిమమ్, పత్తు శెయ్యుళిన్ ముట్రు, పదక్కమ్.	పథక, క్రమ.
పదటము. ఆత్రము, దుడుకు.	ఆత్తిరం, అవశరం, కోపవిరైవు.	తొందరె, దుడుకు.
పదను. సమయము, తడి, వాఁడి, పరిపాకము.	పక్కువమ్, కూరు, సరియానసమయం.	సరియాద సమయ, తీక్ష్ణ, తేవె, పరిపాక, చూపు.
పదరు. త్వరపడు, కోపించు, చలించు, ఆక్షేపించు, మాటలాడు.	అవసరప్పడు, కోపంకొళ్ళుదల్, ఇగళ్చ్చిపేసుదల్.	త్వరెమాడు, తొందరగొళిసు, కంపిసు, ఆక్షేపిసు.
పదవి. ఉన్నతస్థితి, సంపద.	పదవి, వళి, నిలై, సెల్వమ్, ముక్తి, కడవుళ్, పదవి.	ఉన్నతస్థితి, భాగ్య.
పదార్థము. వస్తువు, పదములయొక్క యర్థము.	కటిగళ్, పొరుళ్, సొల్లిన్ పొరుళ్.	పదార్థ, వస్తు, శబ్దగళ అర్థ.
పది. తొమ్మిదియునొకటి, దశకము.	పత్తు (10), ఒరుఎణ్.	హత్తు.
పయనము. ప్రయాణము.	పయణమ్, పిరయాణమ్.	ప్రయాణ.

తెలుఁగు	తమిళము	కన్నడము
పరదేశి. అన్యదేశమునుండి వచ్చినవాఁడు.	పరదేశి, పిఱనాట్టిలిరుందు వందవన్.	పరదేశదింద బందవను.
పరపు. విరివి, నించు వైశాల్యము.	పరప్పు, నిలప్పరప్పు.	విస్తార, వైశాల్య.
పరపురుషుఁడు. తనభర్తగాక యన్యుఁడు.	అన్నియపురుడన్, తన్ కణవన్ అగాదవన్.	పతిఅల్లదె బేరెయవను.
పరమపదము. వైకుంఠము.	పరమపదమ్, వైకుండం.	వైకుంఠ.
పరవానా. రాజాజ్ఞ.	పరవానా, అరశనిన్ కట్టళై.	రాజాజ్ఞె, అప్పణె.
పరమహంస. ఉత్తమపదము నొందిన సన్న్యాసి.	పరమహంసన్, ఉయర్న్ద పదమడైంద తుఱవి.	దొడ్డసిద్ధిపడెద సన్న్యాసి.
పరమాణువు. సూక్ష్మమునకంటె సూక్ష్మమైన అణువు.	పరమాణువు, సూక్ష్మత్తిల్ మిగవుం సూక్ష్మమానదు.	అణువుగింతలు సణ్ణదు, పరమాణువు.
పరమేశ్వరుఁడు. శివుఁడు, విష్ణువు.	పరమశివన్, పెరుమాళ్.	పరమేశ్వర, శివ, విష్ణువు.
పరలోకము.	పరలోకమ్, మేలులగమ్.	పరలోక.
పరవశము. పరాధీనము, ఆనంద పారవశ్యము.	పరాదీనమ్, సంతోషపరవశమ్.	పరాధీన, ఆనందతన్మయ.
పరస్థానము. ఇతరదేశము.	వేఱుఇడం, పిఱనాడు.	ఇతరదేశ.
పరస్పరము. ఒకొరికొకరు, అన్యోన్యము.	పరస్పరమ్, ఒరువరుక్కొరువర్, అన్యోన్యమ్.	పరస్పర, ఒబ్బరియొబ్బరిగె, అన్యోన్య.
పరాకు. ప్రమాదము.	విపత్తు.	ప్రమాద, సంకట, అశ్రద్ధె.
పరాక్రమము. వీర్యము, సామర్థ్యము.	వీరమ్, వలిమై, శౌరియమ్.	వీర్య, శౌర్య, సామర్థ్య, ఇతరరన్ను ఆవరిసువుదు.
పరాభవము. అవమానము, నాశము.	పరాబవమ్, అవమదిప్పు, తోల్వి.	అవమాన, నాశ.
పరామర్శము. చక్కఁగా విచారించుట.	పరామరిశమ్, నన్గు ఆరాయ్న్దు అఱిదల్.	సరియాగి విచారిసు, పరామరికె.
పరాసులు. ఫ్రెంచివారు.	పరాసుగళ్, పిరాన్సు నాట్టినర్.	ఫ్రెంచియవరు.
పరి. సేన, సమూహము, గుఱ్ఱము, పఙ్క్తి. వేష్టనము, ఆవృతి.	పరి, సుమై కుదిరై, పాదుకాప్పు, అళువిని, పరుత్తి, ఉఱురమ్.	సేనె, గుంపు, సుత్తలిరవు, ఆవృత్తి.
పరికరము. ఉపకరణము, పరివారము, సామగ్రి.	కరువి, సామాన్.	పరివార, సామగ్రి, సలకరణ.
పరిచయము. ఎఱుక, స్నేహము.	పళక్కమ్, నట్పు.	పరిచయ, స్నేహ, తిళిదిరువుదు.
పరిచరుఁడు. భటుఁడు.	వేలైక్కారన్.	భటను.
పరిచారకుఁడు. ఊడిగపువాఁడు.	ఊళియం సెయ్బవన్.	చాకిరిమాడువను.
పరిజనము. పరివారము, బలగము.	ఏవల్ సెయ్వోర్, శూళ్ వోర్, ఉరవు.	పరివార, బంధుబలగ.

తెలుగు	తమిళము	కన్నడము
పరిణామశూల. కడుపునొప్పి.	వయత్రువలి.	హొట్టెనోవు, అజీర్ణరోగ.
పరిమాణము. కొలత.	పరిమాణమ్, అళవు.	అళతె.
పరితాపము. సంతాపము, భయము.	బయమ్, అనుతాపమ్.	సంతాప, భయ.
పరిదానము. వస్తువులమార్పు, లంచము.	పరిదానమ్, కైకూలి, పొరుళ్ కొడుత్తు పొరుళ్ వాంగుదల్.	వస్తుగళ బదలావణెమాడు, లంచ.
పరిదేవనము. దుఃఖము, తోడిమాట, విలాపము.	అనుతాపత్తుడన్ పేసుదల్.	దుఃఖ, విలాప, రోదన, అళు, అతిదుఃఖ.
పరిపాకము. పక్వమునందుట.	పరువమ్.	పరిపూర్ణతె.
పరిపాటి. క్రమము.	వరిశై, కిరమమ్, ముఱై.	క్రమ, పద్ధతి.
పరిపాలనము. చక్కగా కాపాడుట.	ఆళుగై, కావల్.	చెన్నాగి ఆళువుదు.
పరిపూర్ణము. చక్కగా నిండినది.	పరిపూరణం, ఎంగుం నిఱైదల్, తిరుప్తి.	చెన్నాగి తుంబిరువు.
పరిభ్రమించు. అంతట తిరుగు.	ఎంగు తిరిదల్.	ఎల్లకడెసుత్తు.
పరిమండలము. అంతట గుండ్రమైనది.	ముళుదుం గుండానదు, ఉరండై పోన్రదు, వళైయమానదు.	సుత్తలు గుండాగిరువ, వృత్తాకార, ఆవర్ణ.
పరిమళము. సువాసన, తావి.	నఱుమణమ్.	ఒళ్ళెయ సుగంధ.
పరిమార్చు.	ముళుదుం శెయ్వదు, కొల్లువదు.	నిశ్శేషవాగిమాడు, కొల్లువుదు.
పరియాచకము. పరిహాసము.	పరిగాసమ్.	పరిహాస.
పరియు. తప్పు, చెడు.	తవఱు, కెట్టు.	భ్రష్టాగు, తప్పు, కెడు.
పరిరంభణము. ఆలింగనము.	ఆలింగనమ్, అణైత్తుకొళ్లు.	ఆలింగన.
పరివట్టము. విష్ణుప్రసాదముగా గ్రహించి తలఁ జుట్టుకొను పట్టు.	పరివట్టమ్, శీలై, పెరుమాళిన్ ప్రసాదమాగ నినైత్తు తలైక్కు సుట్రి కొళ్ళుం పట్టుతుణి.	తలెగెరుమాలు, ఒందు రేష్మెబట్టెయన్ను విష్ణుమందిరదల్లి భగవత్ప్రసాదరూపదల్లి తలెగె సుత్తువదు, క్రమ.
పరివారము. పరిజనము, సేవ.	పరిచారర్గళ్, శూల్వోర్, పడై.	బలగ, సేవె.
పరిశుద్ధము. మిక్కిలి శుద్ధి పొందినది.	పరిశుత్తమ్, మిగవుం శుత్తమడైందదు.	బహుళ శుద్ధవాదదు.
పరిశ్రమ. అభ్యాసము, చేతిపనులు, కార్మికవృత్తి.	పయిర్చ్చి, విడాముయర్చ్చి, కైత్తొళిల్.	అభ్యాస, కైగారికె.
పరీక్ష. పరిశీలనము.	పరీక్షై, శోదనై, ఆరాయ్వు.	పరిశీలనె, పరీక్షె.
పరువము. ప్రాయము.	పరువమ్.	యౌవన, హాఢె.
పరువు. పరిపాకము, గౌరవము.	గౌరవమ్, మానమ్.	గౌరవ, ప్రతిష్ఠె.
పరుషము. నిష్ఠురము.	పరుషమ్, కడినమాగ ప్పేశుదల్.	నిష్ఠూరదమాతు.
పర్ణశాల. ఆకుటిల్లు, మునియిల్లు.	మునివర్ కుడిశై.	ఎలెమనె, మునిగళ గుడిసలు.

తెలుగు	తమిళము	కన్నడము
పర్యంతము. దనుక, వఱకు.	పరియందరమ్, వరైక్కుమ్.	తనుక, వరిగె.
పర్యటనము. భిక్షు లోనగువానికొఱకు తిరుగుట.	పర్యటనమ్, భిక్షైక్కాగ సన్యాసిగళ్ సంజరిత్తల్.	సన్యాసిగళు, భిక్షగాగి తిరుగువుదు.
పర్యాయము. అవసరము, క్రమము, తడవ.	తడవై, కిరుమమ్.	ఆవశ్యకతె, క్రమ, అనుక్రమ, ప్రకార, అవసర, వరుసె.
పర్వతము. కొండ.	మలై.	మలె.
పర్వము. గనుపు, పండుగ, సమూహము, ప్రస్తావము, మహాభారతములోని యొక భాగము.	కణువు, కాలమ్, ఇరుదు, పౌర్ణమి, ఇళమై, అమావాశై, తక్క కాలమ్, వయదు, పక్కువమ్, నిలైమై, అళవు, తగున్ద వయదు, ఒరు నూట్ కూఱు పాడు, మగాబారతత్తిల్ ఒరుపిరివు.	గిణ్ణు, హబ్బ, ప్రస్తావనె, మహాభారతద పర్వగళు.
పర్వు. వ్యాపించు.	పఱవుదల్, వ్యాబిత్తల్.	వ్యాపిసు.
పలక. వ్రాయుటకగిన సాధనము, పదునైన తాయి.	పలకై, ఎళుదుగిర కరువి, తేయ్న్ద కల్.	హలిగె, చూపాదకల్లు.
పలుగాకి. దుర్మార్గుడు.	కెట్టవన్.	దుర్మార్గ.
పలుచ. పలుచన, లావులేనిది.	తట్టైయాన.	సణ్ణదు.
పలు. పెక్కు.	పల, అదిగమాన.	హలవు.
పలుదినములు.	పలనాట్గళ్.	హలవుదినగళు.
పల్లె. చిన్నవూరు.	పల్లి, చిట్టూర్.	సణ్ణఊరు, హళ్లి.
పవడము. పగడము.	పవళమ్.	హవళ.
పవమానము. గాలి.	కాట్రు.	గాళి.
పవిత్రము. జందెము, దర్భ, జలము, గోమయము, పరిశుద్ధము.	పూనూల్, దర్భై, జలమ్, పశువిన్ శాణి, పరిశుత్తమ్.	జనివార, దర్భ, నీరు, సగణ, పవిత్రవాదదు.
పశ్చాత్తాపము. అనుతాపము, వగపు.	పచ్చాత్తాబమ్, అనుదాబమ్.	పశ్చాత్తాప, అనుతాప, దుఃఖ.
పసాదము. అన్నము.	సోఱు, సాదమ్.	అన్న.
పసి. లేత, వాసన, ఆకలి.	ఇళ, మణమ్, పశి.	ఎళె, వాసనె, హసివు.
పసితనము. బాల్యము.	ఇళమ్ వయదు.	ఎళెతన, బాల్య.
పసుపు.	మంజళ్.	అరిషిణ.

పా

పాంచజన్యము. విష్ణువు యొక్క శంఖము.	పాంచజనియమ్, పెరుమాళ్ కైయిల్ శంగు.	విష్ణుదేవర శంఖ.
పాంచజన్యము. అగ్ని.	పాంచజన్యం, అగ్గిని.	అగ్ని.
పాంచాలి. ద్రౌపది, బొమ్మ.	పాంజాలి, దిరౌపది, బొమ్మై.	ద్రౌపది, గొంబె.
పాక. గుడిసె, శాల.	గుడిసై, శాలై, కుడిల్.	గుడిసలు, శాలె.
పాకము. పంట, వంట, పరిపాకములు.	పాక్కమ్, శమైయల్, పక్కువ మాక్కప్పట్టవై.	బెళె, అడిగె, మాగిరువుదు.
పాట. సంగీతము, విధము, పదము.	పాట్టు, ఇశై, గ్రామఫోను ప్లేట్లను తమిళులు 'ఇశైతట్టు' = పాటతట్టలు, అనుచున్నారు.	సంగీతద ఒందు భాగ, గీత, హాడు.
పాటుపడు. శ్రమపడు.	కష్టపడు.	శ్రమిసు, దుడియు.
పాఠము. పఠనము, వేదపఠనము, బ్రహ్మయజ్ఞము.	పాడమ్, వేదపాడమ్, పడిప్పు, నియమిత్తపాడమ్, పడిత్తపాడమ్, విరివు, ఇడైయర్ తెరువు.	పఠన, ఓదువుదు, వేదసంథె, బ్రహ్మయజ్ఞ.
పాఠశాల. బాలురు చదువుచోటు, బడి.	శిరువర్గళ్ పడిక్కుం ఇడమ్, పళ్లిక్కూడమ్, పళ్లి.	పాఠశాలె మక్కళు ఓదువస్థల.
పాడ్యమి. పక్షమందు మొదటి తిథి.	పాడ్డియమి, పట్చత్తిల్ ముదల్ తిది.	పాడ్యమి, మొదలనెయ దివస.
పాణిగ్రహణము. వివాహము.	కలియాణమ్, తిరుమణమ్.	వివాహ, కైహిడియువుదు.
పాతకము. మహాపాపము.	మహాపావమ్.	మహాపాప.
పాతది. పాత.	పళైయదు, పళమై.	హళెయదు, ముదితన.
పాతాళభేది. పాత్రలను తీయుటకు, నూతిలో వేయు గాలము.	పాదాళగొలుసు, కిణట్రిల్ విళుందదై ఎడుక్కుమ్ ఒరు కరువి.	బావియల్లి హగ్గక్కె కట్టిద కబ్బిణ కొండిగళ గాలవన్ను హాకి వస్తుగళన్ను బిద్ద తెగెయు సలకరణ.
పాతాళము. క్రిందిలోకము.	పాదాళమ్, బిలమ్, కీళులగమ్.	బిల, కెళగినలోక.
పాత్ర. కంచము, పాత్రసామాన్యము, తగినది, నాటకమున ఒక వేషము.	పాత్తిరమ్, తట్టు, తగుదియానదు, నాడకత్తిల్ ఒరు వేడమ్.	హరివాణ, పాత్ర, యోగ్య, నాటకదల్లియ వేష.
పాత్రత. యోగ్యత, అర్హత.	తగుదియాన, తగంద.	యోగ్యతాగుణ, తక్కతన.
పాదము. అడుగు, వేరు, పద్యమునందలి ఒక చరణము, పాతిక.	అడి, కాల్, పాట్టిన్ అడి, వట్టత్తిన్ కాల్పంగు, మరత్తడి, అడివారమ్.	అడి, బేరు, కాలు, పద్యదల్లి చరణ, కాలు భాగ.
పాదరసము. రసము.	పాదరసమ్.	పాదరస, పారజ.

పాదరక్షలు. చెప్పులు.	చెరుప్పు, మిదిఅడి.	చెప్పలి.
పాదుషా. ప్రభువు, రాజు.	పాదుషా, పిరబు, తురుక్కియ అరశన్.	ప్రభు, రాజను.
పానకము. ఫలరసము, బెల్లము లోనగు వానిఁ గలిపి చేసెడు పానీయము.	పళరసమ్, వెల్లత్తిల్ కలన్ద పానమ్.	పానక, ఫలరస, బెల్ల నీరు సేరిసిద పానీయ.
పానము. త్రాగుడు, లింగపీఠము.	పానమ్, కుడిక్కై, కళ్, నీర్ ఉణవు.	కుడియువుదు, లింగదపీఠ, పానవట్ట.
పానీయము. జలము, త్రాఁగఁదగినది.	నీర్, కుడినీర్.	నీరు, కుడియు తగ్గదు, పానకవు.
పాప. శిశువు, కంటి నల్లగ్రుడ్డులోని ప్రతిఫలము, నీడ.	పాప్పా, కుళందై, కణ్ణిల్ మణి, నిళల్.	కూసు, కట్టినకరె, గ్రుడ్డు భాగదల్లి ప్రతిఫలిసిద బింబ.
పామరులు. సామాన్యులు.	పామరర్గళ్.	పామరరు.
పాము. రుద్దు, సర్పము.	పామ్బు, నాగమ్.	హావు, సర్ప, నాగ.
పాయసము. పరమాన్నము, దేవదారు బంకతోఁ జేసిన ధూపము.	పాయసమ్, దేవదారుమరత్తిన్ పిశినియాల్ ఆక్కప్పట్ట దూబమ్.	పాయస, పరమాన్న, హుగ్గి, దేవదారు బంకెయింద మాడిద ధూప.
పారంపర్యము. కులక్రమము, పరంపర యను భావము.	పారంపరియమ్.	కులక్రమ, పరంపరెయ భావ.
పారడ. పాలడ, బిడ్డలకు పాలుపోసెడు చిన్న శంఖము.	పాలాడై, కుళందైగళుక్కు పాల్ పుగట్టుం చిన్న శంగు.	హాలు హిడియువ శంకు.
పారణ. ఉపవాసముండి మఱునాడు చేయు భోజనము.	పారణై, విరదమిరున్దు మరునాట్ కాలై ఉట్కొళ్లుం ఉణవు.	ఉపవాసమాడిద మారనె దిన దేవర పూజమాడి ఊట మాడువుదు.
పారవశ్యము. పరవశత్వము.	పారవశ్యమ్, పరవశమాగుదల్.	పరవశత్వ, మైమరెత.
పారా. పహారా, కావలి.	పారా, కావల్.	కావలి.
పారాయణము. అంతయు చదువుట, పారమును బొందుట.	పారాయణము, నియమమాగ ఓదుగై.	ఒట్టాగి యాగలి, ఒందొందు భాగవాగలి నియమదింద ఓదువదు, ఆకడె ఒద్దన్ను సేరువుదు.
పారితోషికము. పసదనము, బహుమానము.	వెగుమానమ్, వెగుమతి.	ఉడుగోరె.
పారివాఁడు. బంటు.	పారాక్కారన్, కావల్కారన్, వేలైక్కారన్.	కావలికాయువను.
పాఱ. త్రవ్వునట్టి యొకానొక సాధనము.	గడ్డపారై.	పారె, గడపారె.
పాలకుఁడు. రక్షకుఁడు.	కాప్పాట్రుబవన్, అరశన్.	రక్షక.
పావనము. పవిత్రమైనది, పవిత్రము చేయునది, ఒక వ్రతము, జలము, రుద్రాక్షము, స్వచ్ఛమైనది.	పావనమ్, తూయ్మై, శుత్తం శెయ్గై, ఒరు నోంబు.	పవిత్రమాడువదు, ఒందువ్రత, జలవు రుద్రాక్షి, స్వచ్ఛవాదదు.

తెలుఁగు	తమిళము	కన్నడము
పాపి. పాతకుఁడు.	పావి, పావం సెయ్దవన్.	పాపి. పాతక.
పాశురము.	పాశురమ్.	తమిళ ప్రబంధగళ గీతగళు.

పి

తెలుఁగు	తమిళము	కన్నడము
పింగళము. గోరోజనమువంటి వర్ణము, కోఁతి, పాము.	పింగళమ్, గోరోజన నిఱమ్, కుఱంగు, పాంబు.	గోరోజనదబణ్ణ, కోతి, హావు.
పింగాణి. ఒకదినుసు తెల్లమట్టి పాత్రము.	పింగాణి, ఒరుదినుసు వెళ్లైమణ్ణినాల్ ఆక్కప్పట్ట పాత్తిరమ్.	ఒందు బగెయ బిళిమట్టిన పాత్ర.
పింజ. దూది, పనుపు.	పంజి, పరుత్తి.	హత్తి, (అరళి) అరిసన.
పిండి. బియ్యము లోనగువాని పొడి.	మావు, అరిశిమావు.	హిట్టు, ధాన్యగళ పుడి.
పిండు. పాలుపితుకు, సమూహము, గుంపు, చెండు.	పాల్ కరక్క, సమూహమ్, గుంబల్, చెండు.	హాలుకరెయు గుంపు, హిండు, తండు, చెండు.
పిచ్చివాఁడు. పిచ్చిపట్టినవాఁడు.	పైత్తియక్కారన్.	హుచ్చ.
పిట్ట. పక్షి.	పఱవై.	పక్షి, హక్కి.
పితలాటకము. ఇత్తడికి బంగారపు రంగు వేసి చేయు మోసము.	పిత్తలాట్టమ్, మోసమ్.	మోస, వంచన.
పితామహి. తండ్రితల్లి.	తగప్పనిన్ తాయ్.	తందెగె తాయి.
పితురార్జితము. పిత్రార్జితము, తండ్రిచేగాని తాతచేగాని సంపాదింపఁబడిన ధనాధికము.	తగప్పన్ మూలమాగవో పాట్టనార్ మూలమాగవో వరుం సెల్వమ్.	దొడ్డవరు గళిసిద ఒడవెవస్తు, జమీను ముంతాదుదు.
పిత్తళి. ఇత్తడి.	పిత్తళై.	హిత్తళి.
పినాకి. శివుఁడు.	పరమశివన్.	ఈశ్వర.
పిష్టము. పిండి.	మావు.	హిట్టు.
పిసినారి. పిసినిగొట్టు.	కరుమి.	లోభి.
పిళ్ళ. యువకుఁడు, దక్షిణదేశమందు నామముతుదను చేర్చు ఒక జాతి వారిపేరు.	పిళ్ళై, ఒరు ఇనత్తినరిన్ పట్టప్పెయర్.	దక్షిణదవరల్లి కెలవు కులస్తరు హెసరిగె జోడిసువ శబ్ద.
పిళ్ళారి. విఘ్నేశ్వరుఁడు.	పిళ్ళైయార్, తమిళములో యువరాజు.	వినాయక.

పీ

తెలుఁగు	తమిళము	కన్నడము
పీట. పీఠము, కూర్చుండెడు పలక, ఆసనము.	మణై, పీడం.	మణె, కూడువ ఆసన, పీఠ.
పీతాంబరుఁడు. విష్ణువు, పీతవస్త్రము గలవాఁడు.	పెరుమాళ్.	విష్ణు, అరిషణబణ్ణ బట్టెయుటువను.

పు

తెలుఁగు	తమిళము	కన్నడము
పుంజు. మగకోడి.	ఆణ్ కోళి [చేవల్].	హుంజ, గండుకోళి.
పుండరీకము. తెల్లదామర, పెద్దపులి, తియ్యమామిడి.	వెళ్ళైత్తామరై, పెరియపులి.	బిళితావరె, దొడ్డహులి, సిహి మావిన మర.
పుండు. వ్రణము, గాయము.	పుణ్, గాయమ్.	హుణ్ణు, వ్రణ, గాయ.
పుట్ట. వల్మీకము, చిన్నపొద, జన్మస్థానము, రాశి.	పుత్రు, పిఱక్కుమిడం.	వల్మీక, ఇరువెహుత్తు, సణ్ణహొదరు, జన్మస్థాన, రాశి.
పుట్టతేనె. పుట్టలోఁ బెట్టిన పెరతేనె.	పుత్రిల్ వైక్కప్పట్ట త్తేన్.	హుత్తునలిట్ట జేను, హుట్టిన జేను.
పుడమి. నేల, భూమి.	నిలం, బూమి.	నెల, భూమి.
పుణ్యము. ధర్మము, సుకృతము, పవిత్రము.	పుణ్ణియమ్, అఱమ్, తూయ్మైయానదు.	ధర్మ, సుకృత, పవిత్రవు.
పుత్రి. కూతురు.	మగళ్.	మగళు.
పుదీనా. ఒకదినుసు మొక్క.	పుదీనా, ఒరువగై క్కీరై.	పుదీనా.
పునాది. మూలబంధము, బలమునకై గోడ కడుగున భూమిలోఁ లోఁతుగా త్రవ్విపెట్టెడు గోడ.	పునాది, అస్తివారమ్, బలమాగ ఇరుప్పదర్కాగ సువరుక్కు అడియిల్ ఆళమాగ కట్టుమ్ శువర్.	తళ, ఆధార, మూలబంధ, అస్తిభార, పాయ, భూమియల్లి కాలువగళ మాడి గట్టియాద గోడ కట్టిరువదు.
పునీతము. పవిత్రము, పునీతమైనది.	పునిదమ్, పునిదమానదు, దెయ్వికమానదు.	పవిత్రవాదదు.
పునుగు. పునుగుపిల్లివలన కలుగు గంధద్రవ్యము.	పునుగు, పునుగు ఎన్నుం కాట్టుప్పూనై యినాల్ ఉండాన ఒరువగై మణక్కుం పొరుళ్.	పునగు.
పుప్పొడి. పుష్పములయందలి ధూళి.	పుప్పొడి, మకరందత్తూళ్.	హువ్వినయొళగిన ధూళి, హూదొళి, కేసరదపుడి, పరాగ.

తెలుఁగు	తమిళము	కన్నడము
పుబ్బ. నక్షత్రము.	పుబ్బ, పూరమ్, ఒరు నట్చ్చత్తిరమ్.	పుబ్బనక్షత్ర.
పురము. పట్టణము, శరీరము, ఇల్లు.	పురమ్, పట్టిణమ్, ఉడల్, వీడు.	పట్టణ, శరీర, మనె.
పురాణము. బ్రాహ్మము మొదలగు గ్రంథము, పదునెనిమిది, పురాతనము.	పురాణమ్, మిగవుం పళమైయాన పదునెట్టు పురాణంగళ్, పళైయదు.	బ్రాహ్మ ముంతాద హదునెంటు పురాణగళల్లి ఒందు, హళెయదు.
పురోహితుఁడు. మంచి చెడ్డలను తెలుపుచు వైదిక కర్మములను చేయించు నాచార్యుఁడు.	పురోగిదన్, నల్లదుం కెట్టదుం చొల్లిం వైదిక పడంగుగళై శెయ్‌విక్కుం ఆశాన్.	చెన్నాగి పరామర్శిసి వైదిక కర్మగళన్ను మాడిసువ ఆచార్యను, వంశహితవన్ను హారైసువవను.
పువ్వు. పుష్పము.	పూ, మలర్.	హువ్వు.
పుష్కరము. ఆకాశము, ఉదకము, తామర, తొండము, చివర, బాణము.	పుష్కరమ్, ఆగాయమ్, తణ్ణీర్, తామరై, బాణం.	ఆకాశ, నీరు, తావరె, సొండికొనె, బాణ.
పుష్కరి. మగఏనుఁగు.	ఆణ్‌యానై.	గండు ఆనె.
పుష్కరిణి. ఆఁడేనుఁగు, కోనేరు, తామరకొలను.	పుష్కరిణి, పెణ్‌యానై, కుళమ్.	హెణ్ణు ఆనె, హొండ తావరెకొళ, సరోవర.
పుష్కలము. శ్రేష్ఠము, అధికము.	మేన్మై, అదిగమ్.	శ్రేష్ఠవాదుదు, అధిక, ధారాళవాగి.
పుష్పఫలము, వెలఁగ చెట్టు.	విళాంమరమ్.	బెళ(గ)దణ్ణు.
పుష్పమంజరి. పూగుత్తి.	పూక్కొత్తు.	హూగొంచలు.
పుష్పమంజరులు. ధాన్యవిశేషము.	ధానియ వగైగళ్.	ధాన్యవిశేష.
పుష్పము. పూవు, స్త్రీరజస్సు, మాచిపత్రి.	పూ, పెణ్ ఆళాగుదల్, పెణ్ణుక్కు వయదు వరుదల్, ఋతుమతి ఆగుదల్, మాచిపత్తిరి.	హెణ్ణినరజస్సు, మాసిపత్రి.
పుష్పరథము. క్రీడాయోగ్యమగు రథము.	ఒరు అరదమ్.	క్రీడాయోగ్య రథ, ఆట రథ.
పుష్యరాగము. శ్వేతమణి విశేషము.	పుష్యరాగమ్, వెళ్లైక్కల్, కాదణి.	పుష్యరాగ బెళ్లెరత్న.
పుస్తకము. కోశము, లిఖిత పత్ర సంపుటము.	పుత్తగమ్, బొక్కిషమ్.	పుస్తక, కోశ, లిఖితపత్ర సంపుట.
పుళిందుఁడు. ఒకజాతి బోయవాఁడు.	వేట్టైక్కారన్, కాట్టిల్ వశిక్కుం జాదిక్కారన్.	ఒందు తరహ బేటెగార.

పూ

తెలుఁగు	తమిళము	కన్నడము
పూ. పువ్వు.	పూ, మలర్.	హువ్వు.

పూఁత. చర్చ, చందనము, సున్నపు గచ్చు,నాలుకమీద లేచుపొక్కులు,	పూశుదల్, చందనమ్, సుణ్ణాంబు, వాయిల్ వరుం పుణ్.	చందన, సుణ్ణ, గచ్చుహాకువదు, నాలిగె హుణ్ణు, బాయిహొప్పళె.
పూను. కడగు, ఉద్యమించు, ధరించు. వహించు, పొందు.	ఒప్పుక్కొళ్, ముయర్చిత్తల్, పెఱు.	ఉద్యమిసు, ధరిసు, భారవహిసు, హొందు.
పూరిల్లు. గడ్డిల్లు.	వైక్కోల్ వీడు.	హుల్లిన గుడిసలు.
పూరీ. భక్ష్యవిశేషము.	పూరీ, భక్షణమ్.	పూరీ.
పూరేకు. పుష్పదళము.	పూవిన్ ఇదళ్.	పుష్పదళ.
పూర్వజ. అక్క, మొదటఁ బుట్టినది.	ఉడన్ పిఱన్ద అక్కాళ్.	అక్క, అణ్ణ.
పూర్వికము.	పూర్వికమ్, పరంబరైయాగ వందదు.	పూర్విక.
పూలము. గడ్డికట్టు.	వైక్కోల్ కట్టు.	హుల్లిన పిండు.

పృ

పృథివీ. భూమి.	ప్రిదువి, బూమి, నిలం.	భూమి.
పృథివీపతి. రాజు, యముఁడు.	అరశన్, యమన్.	అరసు, రాజ, యమ.

పె

పెంకు. ఇంటికి కప్పెడు ఓడు బిళ్ళ, కుండ లోనగువాని పెంచిక.	పీట్టిక్ ఓడు, పానై ముదలియవట్రిన్ ఓడు.	హెంచు, మణ్ణినల్లి మాడిద హెంచిన బిల్లెగళు.
పెండ్లి. వివాహము.	తిరుమణమ్, కలియాణమ్, వివాగం.	వివాహ, మదువె.
పెట్టుబడి. వ్యాపారమునకై మొదట పెట్టిన ధనము.	ముదలీడు.	అసలు, మూలధన, బండవాళ.
పెట్టె. సొమ్ములు మొదలగునవి ఉంచెడు పేటిక.	పెట్టి, నగైగళ్ ముదలియవట్రై వైక్కుం పెట్టి.	పెట్టిగె, సందూక.
పెనము. అట్లు మొదలగు వానిని కాల్చెడు పెద్ద రేకు.	తట్టైయాన బాణలి, దోశైకుడుం ఓడు.	దోసెమాడువ ఓడు.
పెనవేయు. మెలిపెట్టు.	ఒన్రోడొన్రు శుట్రిక్కొళ్.	సుత్తికొ, సురుళి సుత్తు.

పే

తెలుగు	తమిళము	కన్నడము
పేట. నగరము, శాఖానగరము, బజారు.	పేట్టై, కడై త్తెరువు.	పేటె, నగరదల్లి ఒందు కడె, బజారి.
పేడ. గోమయము.	శాణి, కోమయం.	గోమయ, సగణి.
పేడు. దారమును పురియొక్కించి పేను.	పిన్నుదల్.	హెణెయు.
పేడి. [చూ. కొజ్జా.]	పేడి.	హేడి.
పేరు. నామము, పెద్ద హారము.	పేర్, పెయర్, పెరియకోర్వై, శెంగిలి.	నామ, హెసరు, దొడ్డహార, క్రమవారి ఇట్టదు.
పేరుంగరము. పేరుచెక్కిన ఉంగరము, పేరుటుంగరము, ముద్రిక.	పెయర్ పొట్ట మోదిరమ్.	నామ ముద్రాంకిత ఉంగర.
పేరురము. పెద్దఱొమ్ము.	అగలమాన మాఱ్బు.	విశాలవక్షస్థల.
పేష్కారు. ఒక అధికారి.	పేష్కార్, ఒరు అదికారి.	తాసిల్దార్ అథవా జడ్జిగె అర్జిగళన్ను నివేదిసువను.

పై

తెలుగు	తమిళము	కన్నడము
పైగా. ఇంకను.	మేలుమ్, ఇన్నుమ్.	ఇన్ను, తరువాయి, మత్తెయు.
పైత్యము. పిత్తము, పిచ్చి.	పైత్తియమ్.	పైత్య, హుచ్చు.
పైనము. పయనము.	పయణమ్.	ప్రయాణ.
పైఁబడిన. హెచ్చైన.	మేర్పట్టు (మేల్ పట్ట).	మేలాద, అధికవాద, హెచ్చాద.
పైరు. పయిరు, సస్యము.	పయిర్, నిలత్తిల్ ఉళుదు పయిరిట్టను.	సస్య, బెళె.
పైవిలాసము. జాబులమీద వ్రాయు పైపేరు.	మేల్ విలాసమ్.	కాగద పత్రగళన్ను బరెయువదక్కె విలాస, పత్రి.

పొ

తెలుగు	తమిళము	కన్నడము
పొంగరము. ఒకదినుసు పిండివంట.	ఒరువగై సిట్రుండి.	ఒందుబగెయ దోసె, అడె.
పొంగలి. పాలుచేర్చి పొంగించునట్టి యన్నము.	పొంగల్.	హాలు, హెసరుబేళె, హొసక్కి కుదిసి మాడిద అన్న, ఒందురసదన్న.

తెలుఁగు	తమిళము	కన్నడము
పొంగు సంతోషించు, ఉబుకు.	పొంగుకదు, సందోషం, వెప్పత్తినాల్ ఉబ్బు.	ఉబ్బు, ఆనందభరితనాగు.
పొంతనము. గ్రహమైత్రి.	పొంతనమ్, పొరుత్తమ్, ఆణ్ పెణ్ గళుడైయ గిరగంగళిన్ ఒట్రుమై.	గ్రహమైత్రి, హెణ్ణుగండుగళ నామనక్షత్రదింద ఎణిసి లెక్కాచార మాడువదు.
పొంతము. పొందు, స్నేహము.	ఒట్రుమై, పొరుందు ఇరుత్తల్, శేర్కై.	హొందికె, స్నేహమైత్రి.
పొగ. ధూమము.	పుగై.	హొగె, ధూమ.
పొగగూడు. వంటయింటి కప్పునందు పొగ పోవుట కేర్పఱచిన సందు.	పుగైకూణ్డు.	హొగెనళిగె హొగె హోగువదక్కె మిద్దిగోడెగె మాడిద సందు, గూడు.
పొగడ. వకుళవృక్షము.	పారిజాతమ్.	వకుళవృక్ష.
పొగడిక. స్తోత్రము.	పుగళ్.	హొగళికె, స్తోత్ర.
పొగడు. పొగడ్త.	పుగళ్, తుది, తోత్తిరం.	హొగళు, స్తోత్రమాడు.
పొగరు. గర్వము, దర్పము.	కొళుప్పు, అహంగారం, గర్వం.	కొబ్బు, గర్వ, సొక్కు.
పొగాకు. ధూమ్రపత్రము.	పుగైయిలై.	ధూమ్రపత్ర, హొగెసొప్పు.
పొడవడు. కనఁబడు.	అగప్పడుకదు.	కాణిసు, తోరు.
పొడవు. రూపు.	ఉరువం.	స్వరూప.
పొఁటి. చూర్ణము, ఎండినది.	పొడి, తూళ్.	పుడి, చూర్ణ, ఒణగిరువుదు.
పొత్తము. పుస్తకము, కావ్యము, గ్రంథము.	పుత్తగం, నూల్.	పుస్తక, కావ్య, గ్రంథ.
పొత్తరము. రుబ్బుగుండు.	మావురుబ్బుం ఉరలిన్ కల్.	హిట్టురుబ్బువ, గుండుకల్లు.
పొదరు. పొద.	పుదర్.	హొదరు.
పొదీనా. పుదీనా, ఒకానొక మొక్క.	పుదీనాక్కీరై.	పురీనా.
పొదుగు. రత్నములను చెక్కు, పొత్తి గుడ్డలు, కౌఁగలించుకొను.	ఇరత్తినంగళై అమైప్పదు, కళందైత్తుణి, అణైత్తుక్కొళ్.	రత్నఖచితమాడు, కెత్తు, సణ్ణ కూసిన హాళె బట్టెగళు, అబ్బికొళ్ళు, హాలిన కెచ్చలు.
పొదుపు. వృద్ధి, మితవ్యయము.	శేమిప్పు.	మితవ్యయమాడి ఉళిసిద హణ, వస్తుద్రవ్యగళు.
పొన్న. పొన్నచెట్టు.	పొన్నమరం.	వకుళవృక్ష.
పొన్నగంటి. ఒకదినుసు కూరాకు.	పొన్నాంగణ్ణి (ఒరు యిలై).	హొన్నగిణ్ణిన సొప్పు.
పొన్ను. బంగారు.	పొన్.	హొన్ను, బంగార.
పొప్పాయి. ఒకదినుసు పండు.	పొప్పాయిపళమ్, పప్పి.	పరంగిహణ్ణు.

తెలుఁగు	తమిళము	కన్నడము
పొయ్యి. ప్రొయ్యి.	అడుప్పు.	ఒలె, హొలె.
పొర. మడత, కపటము, నేత్ర రోగ విశేషము, ప్రమాదము.	పొరై, మడి, తవరు, ఒరుకణ్ నోయ్, అపాయమ్.	పొరె, కపట, పదర, కణ్ణినపరె, ప్రమాద.
పొరంబోకు. సాగుబడికిపనికిరానిభూమి.	పొరంబోక్కు నిలమ్.	సాగువళి ఆగదెఇరువ భూమి, బంజరు భూమి.
పొరపాటు. పొరబడుట, ప్రమాదము.	తవఱు.	అపార్థమాడికొళ్ళువదు, ప్రమాద.
పొరలాట. రలాపొడుట.	పెరళువదు.	హొరళాడువుదు.
పొలము. పైరుపెట్టునేల, వరిపైరుపెట్టు నేల, పశువులు మేయు బీడు ప్రదేశము.	వశిపయిరిడుం నిలమ్, ఆడుమాడుగళ్ మేయుం నిలమ్.	బెళెగె బేళాదభూమి, హొలదనగళు మేయు ప్రదేశ.
పొసగు. అనుకూలించు, ఒప్పు, చక్కపడు, పొందుపడు.	అనుగూలమ్, నన్ఱాగ అమైప్పదు, సరిపడుత్తు.	అనుకూలిసు, ఒప్పు, తిద్దు, సరియాగు హొందికె యాగు.

పో

తెలుఁగు	తమిళము	కన్నడము
పోఁచీలు. స్త్రీహస్తాభరణ విశేషము.	పెణ్ గళ్ కైయిల్ అణియుం ఒరు ఆబరణమ్, వగై.	స్త్రీగళహస్తాభరణ.
పోఁచ. గడ్డి లోనగువాని పరక.	వైక్కోల్ పోన్రదు.	హుల్లినకడ్డి, పొరకె.
పోకిరి. దుర్మార్గ ప్రవర్తనము కలవాఁడు.	పోక్కిరి, కెట్టవన్.	దుష్టతన ఇద్దవను, పోకిరి.
పోరాటము. కలహము, యుద్ధము.	పోరాట్టమ్, కలగమ్, పోర్.	యుద్ధ, హోరాట, జగళ, పోరు.
పోరు. కలహించు.	పోర్, కలగం సెయ్వదు.	కలహిసు, పోరు.
పోషకులు.	పోషకర్ గళ్, ఉదవి శెయ్బవర్.	పోషకరు.
పోషణము. పోషించుట.	పోషణై, పోషిప్పదు, ఆదరవుతరువదు.	పోషిసు.
పోళీలు. ఒబ్బట్లు.	ఒరువగై అప్పమ్.	ఒబ్బట్టుగళు, హోళిగెగళు.

పౌ

తెలుఁగు	తమిళము	కన్నడము
పౌత్రి. మనుమరాలు.	పేత్తి (పుదల్వనిన్ మకళ్ దై).	మొమ్మొగళు.
పౌరాణికుఁడు. పురాణము తెలిసిన వాఁడు, చెప్పువాడు.	పౌరాణిగన్, పిరసంగం సెయ్బవన్.	పురాణ తిళిదవను, పురాణ హేళువను.
పౌరులు, పురజనులు.	పాదుమక్కళ్.	పురజనరు.

తెలుఁగు	తమిళము	కన్నడము
పౌరుషము. పురుషభావము, పురుష ప్రయత్నము, ప్రతిజ్ఞ.	పౌరుడమ్, ఆణ్మై, పురుషపిరయిత్తినమ్ (ముయర్చి).	పౌరుష, పురుషప్రయత్న, ప్రతిజ్ఞె.
పౌర్ణిమ. పూర్ణిమ, పున్నమ.	పరువమ్, చందిరనిన్ ముళునిలవు.	హుణ్ణిమె, పూర్ణచంద్రకాణువ రాత్రి.

ప్ర

తెలుఁగు	తమిళము	కన్నడము
ప్రకటన. ప్రకటించుట.	విళంబరమ్ సెయ్దల్.	ప్రకటనె, ఘోషణె.
ప్రకటింపఁబడు.	వెళివరుం విళంబరమ్.	ప్రకటనెమాడు.
ప్రకరణము. ప్రస్తావము, గ్రంథభాగము, నాటక భేదము.	పుత్తగత్తిన్ ఒరు పిఱివు.	ప్రస్తావ, గ్రంథభాగ, నాటకదల్లి భేద.
ప్రకారము. పోలిక, భేదము.	పడి, పోల.	హోలికె, భేద, మాదిరి.
ప్రకాశము. ఎండ, వెలుగు.	వెయిల్, ఒళి.	ప్రకాశ, బెళకు, బిసులు.
ప్రక్కబలము.	పక్కబలమ్.	పక్కబల, ఎడబల.
ప్రఖ్యాతి. మిక్కిలి ప్రసిద్ధి.	పెరుంపుగళ్.	అత్యంతప్రసిద్ధ.
ప్రజలు. పురజనులు.	మక్కళ్.	ప్రజె, మక్కళు.
ప్రజ్ఞ. బుద్ధి, సామర్థ్యము.	అఱివు, సామర్త్తియమ్.	ప్రజ్ఞె, బుద్ధి, సామర్థ్య.
ప్రణయము. ప్రేమము, ప్రార్థన, వినయము.	కాదల్, పణివు.	ప్రేమకలాప, ప్రణయ, వినయ, వినంతి.
ప్రణవము. ఓంకారము.	పిరణవమ్, ఓంగారమ్.	ఓంకార.
ప్రణామము. నమస్కారము,	వణక్కమ్.	నమస్కార.
ప్రతాపము. పరాక్రమమువలన గలిగిన ప్రతిష్ఠ.	వీరత్తినాల్ వరుం పుగళ్.	పరాక్రమదింద బంద ప్రతిష్ఠె.
ప్రతి. సమానము, నకలు, భాగము, విరోధి.	ప్రది, సమానమ్, నకల్, మాదిరి, పోలి, పిఱివు, పగై.	నకలు, ప్రతి, భాగవు, విరోధి.
ప్రతీకారము. మాఱుచేత.	బదిల్, కైమాఱు.	ప్రతిహింసె, సేడు సాధిసికో, హగె తీరిసుకో.
ప్రతికూలము. అనుకూలము కానిది.	అనుకూలమిల్లాదదు, విరోదమాన.	విరుద్ధవాదదు, ప్రతికూలవాదదు.
ప్రతిదినము. దినదినము.	ఒవ్వొరునాళుమ్.	దినదిన.
ప్రతినిధి. మాఱు, ఒకరికి బదులుగా నుండువాఁడు.	పిరతినిది, బదిల్, ఇరుప్పవన్.	ఒబ్బర స్థానదల్లి, ఒబ్బరిగాగి మరొబ్బను కార్యభార వహిసువను.
ప్రతినెల.	పిరతిమాదమ్, ఒవ్వొరుమాదం.	ప్రతితింగళు.

తెలుఁగు	తమిళము	కన్నడము
ప్రతిబింబము. ప్రతిమ, నీడ.	పిరతినిళల్, నిళల్, తన్నుడైయ ఉరువమ్.	ప్రతిబింబ, ప్రతిమె.
ప్రతిభ. బుద్ధి, కాంతి.	అఱివు, మేధై, ఒళి.	బుద్ధి, కాంతి.
ప్రతిమ. బొమ్మ.	ప్రతిమై, బొమ్మై.	గొంబె.
ప్రతీరము. తీరము, గట్టు.	కరై.	తీర, దడ.
ప్రతీహారి. ద్వారపాలకుఁడు.	దువారపాలగన్.	ద్వారపాలకను.
ప్రత్తి. విత్తులతోనుండు దూది.	పంజి.	హత్తి, బీజ, అరళె.
ప్రత్యక్షవాది. జైనుఁడు, బౌద్ధుఁడు.	శమణన్.	జైనరు, బౌద్ధరు.
ప్రత్యుత్తరము. మాఱుత్తరము.	మఱువిడై, బదిల్.	ఎదిరిమాతు.
ప్రత్యేకము.	పిరత్తియేకమానదు, తనియానదు.	ప్రత్యేక.
ప్రథమము. మొదటిది, ముఖ్యము.	ముదలానదు, ముక్కియమ్.	మొదలినదు, ముఖ్యవాదుదు.
ప్రథమమంత్రి.	ప్రదమ మందిరి, పిరదమర్, ముదల్ అమైచ్చర్.	ప్రథమమంత్రి.
ప్రదక్షిణము. ప్రదక్షించుట, చుట్టును సవ్యముగా తిరుగుట.	పిరదక్షిణమ్, వలం వరుదల్.	ప్రదక్షిణ, దేవరసుత్తలు ఆకళ అశ్వత్థద సుత్తలు మూరుసల తిరుగువదు.
ప్రదర్శనము. విశదపఱచి చూపుట.	విళక్కప్పడుత్తల్, వివరిత్తుక్కాట్టుదల్.	వింగడిసి విశదవాగి తోరిసువుదు.
ప్రదానము. గొప్పయీవి.	వళ్లళ్.	దొడ్డతరహదాన.
ప్రదీపము. దీపము, దివ్వె.	దీపమ్, విళక్కు.	దీప, ప్రమదె.
ప్రదేశము. స్థలము, దేశము.	పిరదేశమ్, ఇడమ్, నాడు.	స్థళ, దేశ.
ప్రధానకార్యస్థానము.	తలమై అలువలగమ్.	ప్రధానకార్యాలయ.
ప్రధానము. పరమాత్మ, ప్రకృతి, బుద్ధి, ముఖ్యము, నిశ్చితార్థము.	ముక్కియమ్, నిచ్చయమ్.	పరమాత్మ, ప్రకృతి, బుద్ధి, ముఖ్యవాదుదు, వివాహ నిశ్చితార్థ.
ప్రధానుఁడు. కార్యసహాయుఁడు.	ముక్కియమానవన్.	కార్యసహాయకను.
ప్రధాని. మధ్యమాధికారి ముఖ్యుఁడు, మంత్రి.	అమైచ్చర్, మన్దిరి.	మధ్యమాధికారి.
ప్రబలము. మిక్కిలి బలముగలది.	మిగవుం వలివుళ్లదు.	బహళ బలవిద్దదు.
ప్రబలుఁడు. ప్రసిద్ధుఁడు.	పుగళ్ వాయ్న్దవన్, పిరబలమానవన్.	బలవుళ్ళవను.
ప్రబలపండితుఁడు.	పిరబల పండితర్.	ప్రబలపండిత.
ప్రబోధము. అత్తరు.	అత్తర్.	అత్తరు.
ప్రభ. వెలుగు, కుబేరుని పట్టణము, సూర్యుని భార్య, దుర్గ, ప్రభావము.	ఒళి, కుబేరనిన్ పట్టినమ్, కదిరవనిన్ మనైవి.	బెళకు, కుబేరన పట్టణ, సూర్యన హెండతి, దుర్గె, ప్రభావ.

తెలుఁగు	తమిళము	కన్నడము
ప్రభాకరుఁడు, సూర్యుఁడు, అగ్ని.	సూరియన్, కదిరవన్, తీ.	సూర్యను, అగ్ని.
ప్రభాతము. వేకువ.	విడియర్ కాలై.	బెళగిన ఝావు, ఉదయ.
ప్రభావము. శక్తి, మాహాత్మ్యము, తేజస్సు.	శక్తి, ఒళి, మగత్తువమ్, మాన్మియం.	శక్తి, మహిమె, తేజస్సు.
ప్రభాసితము. వెలుగుచున్నది.	ఒళితరువదు.	ప్రకాశిసుత్తిరువుదు.
ప్రభుత్వము. రాచతికము, అధికారము.	అరసు, అదికారమ్.	ఆదళిత, కార్యభార, అధికార.
ప్రభువు. విష్ణువు, అధిపుఁడు.	తలైవన్, పెరుమాళ్, అదిపన్.	విష్ణు, అధిప, ఒడెయ.
ప్రమదము. సంతోషము.	మగిళ్చ్చి.	సంతోష.
ప్రమదావనము. ఉద్యానవనము.	ఉత్తియానం, పూందోట్టం, నందవనం.	ఉద్యాన, హూంగసరతోట.
ప్రమాణము. సత్యము, మేర, శాస్త్రము, కొలత, కొలమానిక మొదలయినది, ఎఱుఁగునది.	పిరమాణమ్, సత్తియమ్, వరంబు, శాత్తిరమ్, అళవు.	సత్య, ఆణె, మేరె, శాస్త్ర, అళతె, ప్రమాణ.
ప్రమాదము. ఏమఱుపాటు.	ఆపత్తు.	తప్పు, ఆపత్తు.
ప్రయత్నము. మిక్కిలి యత్నము.	ముయర్చి.	బహళ కష్టపట్టు యత్నమాడువదు.
ప్రయాణము. విదేశము బయలుదేరుట.	పిరయాణమ్, పయనమ్, వెళియూరు సెల్లుదల్.	హొరడువుదు, పయన.
ప్రయాస. శ్రమము.	శిరమమ్, కష్టమ్.	త్రాస, ప్రయాసె.
ప్రయోగము. నడపుట, మంత్ర మంత్రాదులను నడుపుట, యత్నము, తంత్రము, ఔషధము నుపయోగించుట.	పిరయోగం సెయ్దల్, మందిరంపోట్టు పిశాశియై ఏవుదల్, తందిరమ్, మరుందు సెయ్దల్, కూనియం శెయ్దల్.	నడెసువుదు, బాణావతి, మోడీ, జతన, తంత్ర, ఔషధద సేవె.
ప్రవాహము. వెల్లువ, పరంపర, ప్రవృత్తి (ప్రవహించు, కరఁగు).	వెళ్లమ్, పరంపరై (చొట్టుచొట్టు).	నీరిన ప్రవాహ, హొయలు, పరంపరె, ప్రవృత్తి, (హరిదాడు).
ప్రవాళము. పగడము, చిగురు, వీణా దండము.	పవళమ్, తళిర్, వీణెయిన్ కొంబు.	హవళ, తళిర్. వీణెయదండ (కోలు).
ప్రశ్నము. అడుగుట, ప్రశ్న చూచుట, సమస్య.	కేళ్వి, పిరచ్చినై.	ప్రశ్నె, చర్చావిషయ, ప్రశ్నెనోడు.
ప్రసంగము. విషయవిస్తరము, ప్రస్తావము, వాదము, సంబంధము, సంభాషణ.	పిరసంగమ్, చొఱ్పొళివు, పేచ్చు, వాదమ్, తర్కమ్, సంబందం.	ప్రసంగ, విషయద విస్తార. ప్రస్తావనె, సంబంధ, సంవాద, సంభాషణె.
ప్రసాదము. తేర్చుట, అనుగ్రహము, దేవునికి నైవేద్యము పెట్టినట్టి అన్నము మొదలగునవి.	పిరసాదమ్, తణిత్తల్, అరుళ్, నైవేద్దియం సెయ్ద సాదం ముదలియవై.	తేరె, బగ్గిను, నిచ్చళప్రసాద, ఎడె, బాన.
ప్రసారము. వ్యాపనము.	పరవుదల్, అంజల్.	వ్యాపిసువుదు.

తెలుఁగు	తమిళము	కన్నడము
